

ANDHRA PATRIKA
Regd. H/VJ NO. 45
ఉదయం
+++

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ గురువారం 1-10-87 సంపుటం : 74 సంచిక : 181 పుటలు : 8 వెల : 90 పైసలు

15 నుంచి మళ్ళీ విద్యుత్ కోత?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : అక్టోబర్ 15వ తేదీ నుంచి రాష్ట్రంలో తిరిగి విద్యుత్‌కోత విధించే అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి.

వందకి 3. వి. అంతకుమైబడిన వరి ప్రశంసలకు అక్టోబర్ 15 నుండి 20 శాతం విద్యుత్ సరఫరాలో కోత విధించ వచ్చునని విశ్వసనీయంగా తెలిసింది.

నదీపరీవాహక ప్రాంతాలలో తగినంత వర్షాబులేక జలాశయాలకు తగినంతనీరు రానందున తిరిగి రాష్ట్రంలో విద్యుత్‌కోత విధింపబడగలదని భావిస్తున్నారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలలో ప్రస్తుతంగల నీటిని విద్యుత్ ఉత్పత్తికి వాడుకుంటే ఇకముందు వర్షాలు పడకపోతే రబీపంటకు నీటిసరైన మాట అటుంచి, ప్రస్తుతం నాగార్జునసాగర్, కృష్ణాడెల్టాలలో ఖరీఫ్‌పైర్లు వెన్నితినే అవకాశముంది.

ఉన్న పైర్లకు నీరు ఇవ్వడం రబీ పంటకు నీరు, విద్యుత్ ఉత్పత్తులగూర్చి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఇటీవల చేసిన స్థాయి సమావేశం జరిపారు.

జలాశయాలలో ప్రస్తుతం ఉన్ననీటిని వాడుకోవడం, రబీపంటకు నీరు, విద్యుత్ ఉత్పత్తుల గూర్చి పరిశీలనకు ఈ సమావేశంలో ముగ్గురు మంత్రులతో ఒక ఉపసంఘం కూడా ఏర్పాటు చేశారు.

జలాశయాలలో నీటి మట్టం అందోళనకరంగా వుండడంవల్ల జల విద్యుత్ కేంద్రాల కంటే థర్మల్ విద్యుత్ కేంద్రాలపైనే ప్రభుత్వం ఆధారపడుతోంది.

ముఖ్యమంత్రితో రదువరి ఉన్నత స్థాయి సమావేశం అక్టోబర్ 1వ జరగబోతోంది. ఆ సమావేశంలో విద్యుత్ పరిస్థితి సమీక్షించి కోత విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవచ్చునని అనుకొంటున్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు 2200 మెగావాట్ల విద్యుత్ అవసరం, అవసరం మేరకు విద్యుత్‌ను ఉత్పత్తిచేయగలుగుతున్నామని, రాష్ట్ర విద్యుత్ బోర్డు అధికారులు పైకి చెబుతున్నప్పటికి, రాష్ట్రంలోని వివిధపట్టణాలు, నగరాలలో ప్రతిరోజూ ఏదోఒక ప్రాంతంలోకొంతసేపు విద్యుత్ సరఫరాకు అభ్యంతరం కలగుతూనే వుంది. ఆ సమయంలో మరో ప్రాంతానికి విద్యుత్‌ను సరఫరాచేస్తున్నారు.

రూప్ కన్వర్ కేసులో అరెస్టయిన వారిసంఖ్య 58కి పెరుగుదల

జైపూర్, సెప్టెంబరు 30 : రాజస్థాన్‌లోని సీకార్‌జిల్లాలోవున్న దియోరాలా గ్రామంలో యిటీవల జరిగిన సతీసహగమనానికి సంబంధించిన కేసులో మరో యిద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు.

ఈ 4న రూప్‌కన్వర్ అనే 18ఏళ్ళ యువతి సతీసహగమనానికి పాల్పడిన విషయం పాఠకులకు విదితమే. పై ఇద్దరి అరెస్టుతో యింతవరకు ఈ కేసుకు సంబంధించి అరెస్టయిన వారిసంఖ్య 58కి పెరిగింది. ఈ గ్రామంలో ఎటువంటి ఉత్సవాలు జరగకుండా నిరోధించేందుకు భారీ యెత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

మాస్కోలో 2వ మహాత్మా గాంధి విగ్రహావిష్కరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: తొమ్మిది అడుగుల ఎత్తుగల మహాత్మాగాంధి విగ్రహం గాంధిజయంతి రోజున మాస్కోలో ఆవిష్కరించబడుతుంది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖశిల్పి గౌతమ్‌పాల్ ఈ విగ్రహాన్ని తయారు చేశారు.

సోవియట్ యూనియన్‌లో ఏడాది పాటు జరుగుతున్న భారత్ ఉత్సవాల సందర్భంగా మాస్కో నగరంలో హామర్మా గాంధి, జవహర్‌లాల్ నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధి, రవీంద్రనాథ్ టాగోర్‌ల విగ్రహాలు ఆవిష్కరించాలని తలపెట్టారు.

భారత్ ఉత్సవంప్రారంభించిన సందర్భంలో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి మాస్కో వెళ్ళినప్పుడు అక్కడ శ్రీమతి ఇందిరాగాంధి విగ్రహం ఆవిష్కరణ జరిగింది.

గాంధి జయంతి సందర్భంగా మాస్కోలో అనేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

పంథిక్ కమిటీ 'రక్తదాహం' : దర్శన్‌సింగ్

జలంధర్, సెప్టెంబరు 30 : బదుగుడు సభ్యులుగల పంథిక్ కమిటీ 'రక్తదాహం'తో తాపిస్తోందని అకాల్ తక్త్ తాత్కాలిక ప్రధానాచార్యుడు ప్రొఫెసర్ దర్శన్‌సింగ్ ఆవిర్భవించాడు. సాయుధత్వ సృష్టికి తన ప్రాణాలతోపాటు డితే ప్రాణత్యాగానికి సిద్ధంగా వున్నానని ఆయన అన్నారు.

అకాల్‌తక్త్ తాత్కాలిక ప్రధానాచార్యునిగా దర్శన్‌సింగ్‌ను గుర్తించడం లేదని పంథిక్‌కమిటీ మంగళవారంనాడు ప్రకటించింది. ఈ ప్రకటనతోపాటుదర్శన్ సింగ్‌కు ఒక చార్జి షీటుకూడా పంపింది.

పంథిక్ కమిటీ ఆరోపణలపై ప్రొఫెసర్ దర్శన్‌సింగ్ బుధవారం నాడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, అకాల్ తక్త్ సర్వోత్తమ మైందనీ, అకాల్‌తక్త్‌ను ప్రశ్నించే అధికారం పంథిక్ కమిటీకి లేదని అన్నాడు. వారన్నమాటలకు ప్రతిస్పందించడం ద్వారా వారికి ప్రాముఖ్యం కట్టబెట్టడం తన కిష్టంలేదన్నాడు.

అయితే ఒకవిషయం చెప్పాలి బాబు నాపైచేసిన ఆరోపణలో వారి నిజరూపాలే వ్యక్తమవుతున్నాయి. వారికి కొంతవ్యవధి యిస్తూవచ్చాను. కోన్నప్పుగా మౌనంవహించాను. తమ దర్శకుల ద్వారా సిక్కుపంథ్ వినాశనానికి ఎవడు కారణభూతులవుతున్నారో, మన పిలుపై ఎవడుదాడిచేసి అవమానిస్తున్నారో సిక్కు ప్రజలు తెలుసుకుంటారనే ఉద్దేశంతోనే ఇలాచేశాను అని ఆయన పేర్కొన్నాడు.

సిక్కుపంథ్ ప్రయోజనాలకు, అకాల్ తక్త్ సార్వభౌమాధికారానికి ద్రోహం చేసినట్లు పంథిక్ కమిటీ చేసిన ఆరోపణ గురించి ప్రశ్నించగా, పంథాబు సంక్షోభంపై ఎవరితోనూ రహస్య చర్చలు జరపలేదన్న విషయం సిక్కు ప్రజలందరికీ తెలుసునని ప్రొఫెసర్ దర్శన్‌సింగ్ అన్నాడు.

దండమీ తక్సల్ అధిపతి దాదా తక్కర్‌సింగ్, బదుగుడు ప్రధానపూజారులు అకాలి నాయకుల సమక్షంలోనే మనిషి కీలజైన్‌తోను, కాంగ్రెసు(ఐ) పార్లమెంటు సభ్యుడు శ్రీ సునీల్‌దత్‌తోను చర్చలు జరిగాయనీ, తరువాత విడుదలయిన అకాలీదళ్ కొత్త కార్యక్రమంపై బదుగుడు ప్రధాన పూజారులు సంతకాలు చేశారని ఆయన తెలిపాడు.

సిక్కుపంథ్ సర్వభౌమాధికారానికి, అకాల్ తక్త్ సార్వభౌమాధికారానికి ద్రోహం చేసినట్లు పంథిక్ కమిటీ చేసిన ఆరోపణ గురించి ప్రశ్నించగా, పంథాబు సంక్షోభంపై ఎవరితోనూ రహస్య చర్చలు జరపలేదన్న విషయం సిక్కు ప్రజలందరికీ తెలుసునని ప్రొఫెసర్ దర్శన్‌సింగ్ అన్నాడు.

దండమీ తక్సల్ అధిపతి దాదా తక్కర్‌సింగ్, బదుగుడు ప్రధానపూజారులు అకాలి నాయకుల సమక్షంలోనే మనిషి కీలజైన్‌తోను, కాంగ్రెసు(ఐ) పార్లమెంటు సభ్యుడు శ్రీ సునీల్‌దత్‌తోను చర్చలు జరిగాయనీ, తరువాత విడుదల

రిలయన్స్ టోర్నమెంట్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : "నేను రిలయన్స్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్నాను" అని మాటలంటూ రిలయన్స్ కప్ కోసం 4వ్ పవంట పరిమిత ఓవర్ల క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలను ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ బుధవారంమధ్యాహ్నం లాంఛనప్రాయంగా ప్రారంభించారు.

ప్రారంభ సూచకంగా ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని క్రికెట్‌కిచ్చిన క్రీడాభిమానుల సమక్షంలో వందలాది బెలూన్లు ఆకాశానికెగిశాయి.

ఈ పోటీలో పాల్గొనే 8 దేశాల క్రీడాదళాలను శ్రీ గాంధీకి పరిచయం చేశాడు.

ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి శ్రీమతి సోనియాగాంధీ, భారత క్రికెట్ కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎన్. శ్రీనివాసన్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ సర్దార్ఎజ్. భారత్-పాక్ సంయుక్త పోటీల నిర్వాహక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. కె. పి. సాల్వే హాజరయ్యారు.

బదుగుడేశాల సహకార సంస్థ విదులు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : బదుగు దేశాల సహకారసంస్థ పని చేయడం ప్రారంభించింది. దీనికి టాంజానియా మాజీఅధ్యక్షుడు డాక్టర్ జూలియస్‌నైరేరె అధ్యక్షుడుగాను, భారత ప్రణాళికా సంఘ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మన్‌మోహన్ సింగ్ ప్రధాన కార్యదర్శిగానువున్నారు.

వీడియో లైబ్రరీలపై దాడి: 7 గురి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30 : కాపిరైట్ చట్టాన్ని ఉల్లంఘించి ఇటీవల విడుదల అయిన హిందీ-తెలుగు చిత్రాలను వీడియోతయారుచేసిన ఏడుగురు వ్యక్తులను అరెస్టుచేసి 170 క్యాసెట్లనుసగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

టాస్క్‌ఫోర్స్ అదనపు డి. సి. పి. శ్రీ మైనేని పున్నారావు పై విషయాన్ని తెలిపారు. ఇసామియాబజార్, బంజారాహిల్స్, ఆదిక్స్, షయినాథ్ గంజ్, సైఫాబాద్, ముషీరాబాద్, ప్రాంతాల్లోని వీడియో రైబ్రరీలపై దాడిచేసి వాటి నిర్వాహకులైన పద్మయ్ తురాబలీ, శ్రీనివాస్, గోవింద్, నసీం, ముబవర్లను అరెస్టు చేశామని ఆయనచెప్పారు.

ప్రజల నుండి ఫిక్స్‌డ్ డిపాజిట్లు సేకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30 : పెరుగుతున్న అదనపు నిర్వహణ అవసరాల దృష్ట్యా ఆర్థిక వనరులను సేకరించడానికి ప్రజలనుండి ఫిక్స్‌డ్ డిపాజిట్లను సేకరించాలని కంపెనీ డైరక్టర్ల బోర్డు నిర్వహించిందని హెడ్ ఆఫీస్ మీటింగ్ లిమిటెడ్‌సంస్థ వైస్‌ఛైర్మన్ శ్రీ హెచ్.ఎస్. రాంకా ఒక ప్రకటనలో తెలిపారు.

సమాన్యతాపరిశీలనకు విరుద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాకరంగా భావిస్తున్న సబ్సిడీవిద్యుత్ పథకానికి అవసరమైన నేరగణ ప్రతియేటా పారసరఫరాల శాఖకు సమస్యగా పరిణమిస్తోంది.

గతమూడేళ్ళుగా రాష్ట్రాన్ని కడుపు, వరదలు బాధిస్తున్నాయి. ఈ ఏడాది కూడా కడుపు వెంటాడటంవల్ల విద్యుత్ నేకరణ లక్ష్యాలను సాధించడం తలనొప్పి వ్యవహారంగా మారిందని పారసరఫరాల శాఖ ఉన్నతాధికారి ఒకడు ఆందోళన వ్యక్తంచేశారు.

కిలో రెండు రూపాయల విద్యుత్ పథకం అమలుతోపాటు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళకు, దైర్యకు సబ్సిడీ విద్యుత్‌ను సరఫరా చేసేందుకు పారసరఫరాల శాఖకు ప్రతియేటా 22.15 లక్షల టన్నులవిద్యుత్ అవసరమవుతుంది. గత ఏడాది ఉధృతంగా వచ్చిన గోదావరి వరదల్లో సుమారు 15 లక్షల ఎకరాల్లోని ఖరీఫ్ పంట పూర్తిగా దెబ్బతింది. ఈ కారణంగా విద్యుత్ నేకరణకు గండిపడింది.

అయితే రబీలో పంట పరిస్థితి సంతృప్తికరంగా వుండటంలో అతికష్టం మీద భారత ఆహారసంస్థ, రాష్ట్ర పౌర సరఫరాలశాఖసంయుక్తంగా86-87పంట కాలానికి సుమారు 22.87 లక్షల టన్నుల విద్యుత్‌ను నేకరించగలిగాయి. భారత ఆహార సంస్థ, పౌరసరఫరాలశాఖ 84-85లో 27.39 లక్షల టన్నుల విద్యుత్‌ను నేకరించగలిగాయి. విద్యుత్ నేకరణ ఈ ఏడాది 13జిల్లాలలో నెలకొని వున్న తీవ్రదుర్భిక్ష పరిస్థితుల కారణంగా మరింతగా తగ్గిపోయే ప్రమాదముందని అధికారులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

86-87 పంట కాలములో ప్రభుత్వం నేకరించిన విద్యుత్ మిల్లులకు సంబంధించినంతవరకు మిల్లు వద్ద 50 శాతం మాత్రమే తరిగా ఒక యూనిట్‌ను భారత ఆహార సంస్థకు సగం యూనిట్‌ను రాష్ట్రపౌర సరఫరాల శాఖకు సంప్రదింపు దరలకు మిల్లర్లు ఇవ్వాల్సి వుంది.

గతంలోని పంటకాలంలో ఖరీఫ్ రబీలకు కలిపి భారత ఆహార సంస్థ14.46 లక్షల టన్నులు, పౌరసరఫరాలశాఖ8.25 లక్షల టన్నుల విద్యుత్‌ను కొనుగోలు చేశాయి. 87-88 పంట కాలానికి, భారత ఆహార సంస్థ 15 లక్షల టన్నుల విద్యుత్‌ను నేకరించవలసివుంది. ఈ 15 లక్షల టన్నుల్లో 10 లక్షల టన్నుల విద్యుత్‌ను రాష్ట్రంలో పౌర సరఫరా వ్యవస్థకు సంస్థ విడుదలచేస్తుంది.

మరో 12 లక్షల టన్నుల విద్యుత్‌ను పౌరసరఫరాల శాఖ మిల్లర్ల నుంచి నేకరించాల్సి వుంది. 13 జిల్లాలను తుడిపి వేస్తున్న కడుపువల్ల ఖరీఫ్ పంట కాలంలో 22.79 లక్షల టన్నుల విద్యుత్ దిగుబడి కాగలదని వ్యవసాయ శాఖ వేస్తున్నఅంచనా కారణంగా పరిస్థితి అగమ్యగోచరంగావున్నదని అధికారులు వాపోతున్నారు.

ఖరీఫ్‌కాలంలోనే పరిస్థితి యింత విషమంగా వుంటే రబీపై ఆశలు పెట్టుకోవ

(మిగతా 6 వ పేజీలో)

రబుకా ప్రాబల్యం

సువా, సెప్టెంబరు 30: ఫిజి తిరుగుబాటు దళం నాయకుడు కర్నల్ సితివేణి రబుకా తన అధికారాన్ని పటిష్టం చేసుకున్నట్లు కనబడుతోంది.

బ్రిటన్ నుంచి సైన్యం దేశాలు విమర్శించినప్పటికీ రబుకా తన కార్యక్రమముతో ముందుకు సాగుతున్నాడు.

"ఫిజి రిపబ్లిక్" ను అధికార పూర్వకంగా ప్రకటించాలని ఆయన సంకల్పించాడు.

సైన్యాధికారులతోను, పౌరనాయకులతోను పరిపాలనా మండలిని ఏర్పాటు చేయదలచానని, ఈవిషయమై గవర్నర్ జనరల్ గనిలవుతో చర్చించనున్నానని రబుకా తెలిపాడు.

"ఏదో మర్యాద కోసమని పరిపాలనా మండలి సభ్యుల పేర్లు అనిశాను, గవర్నర్ జనరల్‌కు చూపుతాను", అని ఆయన పత్రికల వారితో అన్నాడు.

రబుకా గత శుక్రవారంనాడు జరిపిన తిరుగుబాటును, తద్వారా దక్కుకున్న అధికారాన్ని తాను గుర్తించడం లేదని గవర్నర్ జనరల్ గనిలవు ప్రకటించాడు.

ఇదిలా వుండగా రబుకా, మాజీ ప్రధాని రయసర్ కమినెసే మారాను కలుసుకున్నాడు. శ్రీమారా 17సంవత్సరాల పాటు ప్రధానిగా పనిచేశాడు.

ఫిజిలో తిరుగుబాటు నాయకుడైన రబుకా చర్యలను నిరోధించడానికి, ఆస్ట్రేలియా సైనిక దళ్ళ తీసుకొనే అవకాశం లేదని, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి బిల్ హైడన్ సిడ్నీలో నేడు ఒక ప్రకటనలో స్పష్టం చేశాడు.

ఇలా తోక్యం చేసుకుంటే, ఫిజియన్లలో ఆస్ట్రేలియా పట్ల వ్యతిరేక భావం రాగలదని ఆయన పెరిబిజన్ ఇంటర్వ్యూలో చెప్పాడు.

ప్రధాని దసరా శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : దేశంలోని వివిధ ప్రాంతాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న దసరాపండుగ సందర్భంగా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ గాంధీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ ఏడాది గాంధీ జయంతి రోజునే వచ్చిన విజయదశమి న్యాయానికి, నైతిక విలువలకు పాటుపడవలసిన అవసరాన్ని మనకు గుర్తుచేస్తుందని శ్రీగాంధీ తన సందేశంలో పేర్కొన్నాడు.

కులమతాల ప్రసక్తి లేకుండా ఈ ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో లక్షలాదిమంది పాల్గొనాలని ప్రధాని తన సందేశంలో తెలిపాడు.

పిడుగుపాటుకు అయిదుగురు మృతి

ధార్వార్, సెప్టెంబరు 30 : కర్నాటకలోని ధార్వార్‌జిల్లాలో గత ఆదివారం రెండుచోట్ల సంభవించిన పిడుగుపాట్లు వలితమగా ఇద్దరు స్త్రీలు సహా అయిదుగురు వ్యక్తులు మరణించారు.

కార్వార్ తాలూకా షిరోల్ ప్రాంతంలో ముగ్గురు గదక్ తాలూకా హోంబల్ గ్రామంలో ఇద్దరు మరణించినట్లు సమాచారం చేరింది.

క్రాంతిపథంపై అఖిలపక్ష కమిటీ వేయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30 : తెలుగు గ్రామీణ క్రాంతి పథంలో పెద్దఎత్తున జరిగిన నిధుల దుర్వినియోగంపై అఖిలపక్ష కమిటీతో దర్యాప్తు జరిపించాలని వి.సి.సి.సి.(బ) సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు బుధవారంనాడు డిమాండ్ చేశారు.

ఈ పథకం కింద 180కోట్ల రూపాయలు వివిధ పనులకు కేటాయించగా కేవలం 40కోట్ల రూపాయలకే బిల్లులు అందాయని ఆయన విలేకరులతో చెప్పారు. మిగతా 140కోట్ల రూపాయలేమయ్యాయని ప్రశ్నిస్తూ, తప్పుడు వినియోగంలో మంత్రులు కాసన సభ్యులకు ప్రమేయం వుందని, స్పష్టమైన ఆధారాలు దొరికినందువల్ల అఖిలపక్షకమిటీతో దర్యాప్తు జరిపించడం అవసరమని అన్నాడు.

మంత్రులు శ్రీ శ్రీనివాసులురెడ్డి, రామచంద్రయ్యలపై ఈ విషయంలో ఆరోపణలు వచ్చాయని. కోదాడలో ఒకే కుటుంబానికి 4లక్షల రూపాయలు విలువైన లిఫ్ట్ ఇరిగేషన్ పని కాంట్రాక్టు ఇచ్చారని ఆయన చెప్పాడు.

భోధ్ పథకంపై ముఖ్యమంత్రి గోరంతలు కొండంతలు చేస్తున్నారని. అందులోరన్నా ఎక్కువగా భ్రాంతి పథంలో దుర్వినియోగం జరిగినదని శ్రీ హనుమంతరావు అన్నాడు.

సభా సదస్సులవల్ల ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదని కరవు నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి ప్రచారం ఎత్తుగడగా ముఖ్యమంత్రి ఈసదస్సులు జరుపుతున్నారని విమర్శించాడు. ఒక్కో సదస్సుకు50లక్షల నుంచి కోటి రూపాయలు వరకు బడ్జెట్ చేస్తున్నారని తెలిపాడు.

కేంద్రప్రభుత్వంఇచ్చే కడపునహాయ నిధులలో పెండింగ్‌వున్న పాత బిల్లులను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని. ఈ నిధులకు ప్రస్తుతం జరుగుతున్న పనులకే వాడక పోతే సహించేది లేదని అన్నాడు. కాంగ్రెస్‌వాదు దొంగలు వారిని నడిరోడ్డుమీద ఉరి తీయాలని 1983లో శ్రీ రామారావు అన్నారని., అదే విధంగా శ్రీ రామారావు చేస్తున్న నిర్వాకం గురించి ఆయన్ను నడిరోడ్డు మీద నిలదీయాలని యువకులకు విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పాడు.

తిరుపతి బస్సుడిపోకు 12 ఎకరాల భూమి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30 : తిరుపతిలో బస్సు డిపోకు, బస్‌స్టేషన్ నిర్మాణానికి 12ఎకరాల 5సెంట్లభూమిని నేకరించడం జరిగిందని రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ చైర్మన్ శ్రీ ఆకేటి కోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

1965 సంవత్సరంలో 62 సెంట్ల విస్తీర్ణంగల భూమిలో ఒక డిపోను నిర్మించడం జరిగిందని. ఆ తర్వాత హైవేరోడ్ ప్రక్కనే 1977-80లో 14లక్షల రూపాయల వ్యయంతో బస్సు స్టేషన్ సదుపాయాన్ని నిర్మించడం జరిగిందని, 6.28 లక్షల వ్యయంతో మరో అరు ప్లాట్‌ఫారంలు నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు.

ప్రతిరోజు 700 బస్సులు ఈ బస్సు స్టేషన్‌కు రావటం, పోవడం జరుగుతున్నాయని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు కూడా ఈ బస్సు స్టేషన్‌లో పార్కు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. సగటున 35 వేల మంది ప్రయాణీకులు ఈ బస్సుస్టేషన్‌లో బస్సులకోసం వేచి వుంటారని ఆయన తెలిపారు.

ప్రయాణీకుల అవసరాలు, దృష్ట్యా అదనంగా మరో 10 ప్లాట్‌ఫారంలు 22.26లక్షం రూపాయలతో నిర్మించాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు.

లాల్‌బహదూర్‌శాస్త్రి కుమారుని మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : మాజీ ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చిన్న కుమారుడు శ్రీ అశోక్‌శాస్త్రి దక్షిణ ఢిల్లీలో ఆస్పత్రిలో బుధవారం ఉదయం మృతిచెందారు.

మారణహోమం తప్పింది

అలవాల్‌పూర్ (జలంధర్), సెప్టెంబరు 30 : రామదీం ఉరేగింపు రావడం కొంత ఆలస్యం అయింది. ఆ ఆలస్యం జరగకపోతే మహా ఘోరం జరిగివుండేది. అప్పటికి అలవాల్‌పూర్ పట్టణంలో సోమవారం రాత్రి ఉగ్రవాదులు తూటాలకు 6గురు బలిఅయ్యారు. బదుగురు గాయపడ్డారు. ఒక వ్యక్తి దావుప్రతుకుల మధ్య దాగనలాడుతున్నాడు. గాయపడిన వారిలో 10 సంవత్సరాల బాలుడు మృగ్గురు వున్నారు.

రామలీల ఉరేగింపులో దాదాపు 100 మంది వున్నారు. ఉరేగింపు అక్కడక్కడ ఆగుతూ తిష్టవేసిందంటే పైపే ద్యం దేవునికి సమర్పిస్తూ నెమ్మదిగా వస్తున్నది. ఉరేగింపు 100 మీటర్ల దూరంలో వుండగా దుగ్గురు ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.

ఉరేగింపు జరుపుకోవానికి జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం అనుమతి యిచ్చింది.

అయితే ఈ విషయం తనకేమీ తెలియదని జిల్లాపోలీసు చీఫ్ శ్రీ ఎస్. ఎస్. చెయిన్స్ అన్నారు.

శ్రీరామ నాటక్ పరిషత్ కమిటీఅధ్యక్షుడు శ్రీ హీరాలాల్‌కు మేజిస్ట్రేట్ కార్యాలయం అనుమతి యిచ్చింది. ఉగ్రవాదులు తూటాలకు బలిఅయిన వారిలో అతని కుమారుడు సంజీవ్‌కుమార్ వున్నారు.

కాల్పులుజరిగిన సమయానికి ఉరేగింపు అక్కడికిదగ్గర వున్నట్లయితే అక్కడ శవాలగుట్టలు పడివుండేవి.

పరపతి నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : దుర్భిక్ష పరిస్థితిని నివారించే కార్యక్రమంలో భాగంగా పరపతి నిబంధనలను రిజర్వ్ బాంకు రద్దుచేసింది.

కొన్ని ముఖ్యమైన వస్తువుల సరఫరా, నిరాకరిమధ్య వ్యత్యాసం పెరిగినదృష్ట్యా వాటి ప్రభావం దరలపై పడినదృష్ట్యా నిబంధనలలో మార్పులు అవసరమైనట్లు పేర్కొనబడింది.

ప్రస్తుత పరిస్థితిని ఎప్పటికప్పుడు బ్యాంకు అధికారులు సమీక్షిస్తున్నారు.

చమురు విత్తనాలు, వనస్పతి సహా భాద్య తైలాల రంగానికి ఇచ్చే రుణాలను 15శాతం పెంచారు. ఇదివరకు జూలై 15నుంచే అమలులోకి వచ్చింది. వీటిపై లోగడ ఉన్న సీలింగ్‌ను ఇప్పుడు తగ్గించారు.

ప్రత్యేక పరపతి కంట్రోళ్ల నిబంధనలను ధాన్యానికి, దియ్యానికి ఇచ్చే అడ్వాన్సులను 1986 ఏప్రిల్ నుంచి మినహాయించారు. ధాన్యం, దియ్యం తిరిగి ఈనిబంధనల పరిధిలోకి తెచ్చారు.

ప్రతి విషయంలో కూడా ఈదర్శనే తీసుకున్నారు.

వరదలు, దుర్భిక్షం వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్రాంతాలలో బాంకులు సహాయ కార్యక్రమాలు నిర్వహించేందుకు రిజర్వ్‌బ్యాంకు కొన్ని మార్గదర్శక సూత్రాలు సూచించింది.

రుణాలు ఎవరికి అందుతున్నాయి. ఏ రంగంలకు ఇస్తున్నారు. వేటికి ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. రుణాలను మార్చుకునేసౌకర్యాలున్నాయా, ఉత్పత్తి ప్రయోజనాలకు సంబంధించి పరపతిసదుపాయాలు విస్తరించబడుతున్నాయాలేదా, అనే అంశాలపై రిజర్వ్‌బ్యాంకు కొన్ని మార్గదర్శక సూత్రాలను సూచించింది.

నాట్ల నిమిత్తం ఇదివరకే స్వల్పకాలిక రుణాలు తీసుకొని రెండవ పంటకు నాట్లు వేయదలిచిన రైతులకు, లేదా మొదటి పంట దెబ్బతిన్న కారణంగా రెండవ పంట వేయ సంకల్పించిన రైతులకు అవసరమైన పరపతి సౌకర్యాలు కలిగించాలని రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది.

ఏ పంట వేయడానికి వీలు కాని చోట్ల, పశుగ్రాసం పెంచడానికి రైతులు ముందుకు వస్తే పంట రుణాలనాగానే పరిగణించి, ఆ రైతులకు రుణాలివ్వాలని కోరింది. రైతులు మొదటి పంటకోసం స్వల్పకాలిక రుణాలు తీసుకున్నా, పంట పూర్తిగా పాడైపోయిన సందర్భంలో, తీసుకున్న స్వల్పకాలిక రుణాలు గా మార్చాలని సూచించబడింది.

విత్తనాల ఉత్పత్తికికూడా రుణాలివ్వాలనిఆర్.బి.ఐ. ఆదేశించింది.

పంపునెట్లు, బావులను లోతుచేయడం వంటి మైనర్ ఇరిగేషన్ పథకాలకు వెంటనే రుణాలివ్వాలని కోరింది.

చవుకబడిపోలు ఏర్పాటును పరిపిగా బురాలు మంజూరు చేయాలని కోరింది.

చిన్న, సన్నకారు రైతు ఇతర బలహీన వర్గాల వారికి చిన్నమొత్తం రుణాలను అనుమతించాలని ఆదేశించింది. ఈ రుణాలను, ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో పెంచాలని కోరింది.

కడపు నివారణకుగాను, దాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి ద్యాంకు అనేక చర్యలు తీసుకుంటున్నది.

తిరుపతిలో భూగర్భ డ్రైనేజికి శంకుస్థాపన

తిరుపతి, సెప్టెంబరు 30: తిరుపతిలో భూగర్భ డ్రైనేజి పథకానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు మంగళవారం నాడిక్కడికి సమీపంలోని అలిపిరిలో శంకుస్థాపన చేశారు.

ఈ పథకానికి 4కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

ఈడ్రైనేజి పథకంలో ఆప్రధానమైన మురుగు కాల్వలుంటాయి. డ్రైనేజ్ నీటిని పంపెడ సమీపంలో ఇని బరదానితో మరొకటిజరుస్తాయి. తిరుపతికి బదు కిలోమీటర్లదూరంలోని పారిశ్రామికవాడ వెనుక ప్రాంతంలో ట్రీట్‌మెంట్ వర్క్సును నెలకొల్పుతారు.

ప్రయినేజి పథకాన్ని రెండు దశలుగా విభజించారు. తొలిదశ 2.5 లక్షం జనాభాగల 2196 హెక్టార్ల ప్రాంతానికి వర్తిస్తుంది. 2021 సంవత్సరం నాటికి పెరగబోయే4.5లక్షల జనాభాను దృష్టిలో వుంచుకుని 3286 హెక్టార్లకు రెండవ దశ పథకాన్ని విస్తరింప చేస్తారు.

అలిపిరిలో శ్రీవెంకటేశ్వర జూలాజికల్ పార్కుకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పార్కు ఏర్పాటుకు 7 కోట

బోఫోర్స్ తుపాకులకు చాలినవి లేవు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: స్వీడన్ నుంచి కొత్తగా సేకరించుకొన్న 155 ఎమ్.ఎమ్. హోవిట్జర్ శతఘ్నుల (లేక బోఫోర్స్ తుపాకుల) ప్రేల్చ బడిన కళ్లంతో ఢిల్లీ ఎదారి దద్దరిల్లింది. పార్లమెంటరీ బృందం పరీక్ష నిమిత్తం జరిగిన బోఫోర్స్ తుపాకులు పనిచేయటం గురించిన ప్రదర్శన పోఖ్రాన్ పరీక్షస్థలంలో జరిగింది. పార్లమెంటరీ బృందం పూర్తి సంతృప్తితో యీ శతఘ్ని పరీక్షచేసి తిరిగి వచ్చారు.

"బోఫోర్స్ తుపాకిని మించిందిలేదు. ఇది నికార్సుగా తాజా అయింది.

ఆయుధాన్ని సమకూర్చించటంలో, ఆరోపించబడిన పరిపాలనా నిర్వహణ సంబంధమైన అవకతవకలలో యీ తుపాకీ ప్రమాణాన్ని ముడిపెట్టరాదు అని రక్షణశాఖ పార్లమెంటు సలహా సంప్రతింపుల సంఘంలోని రాజ్యసభ భా.జ.పా. సభ్యుడు శ్రీ జస్వంత్‌సింగ్ కితాబు ఇచ్చారు. ఈ అభిప్రాయాన్నే పార్లమెంటరీ బృందపు ఇతర సభ్యులు కూడా ప్రతిధ్వనిగా అభివ్యక్తం చేశారు. వారిలో కాంగ్రెస్(ఐ) మహిళ గ్రహీతలయిన ఎం. పి. ల కితాబు

పర్వత ప్రాంతాల్లోకూడా పనికి వస్తుందని మరొక మాజీజనరల్ పేర్కొన్నారు.

ప్రదర్శనంతామూడుగంటలుసాగింది. రక్షణ మంత్రి శ్రీ వంత్, ఉప మంత్రి శ్రీ శివరాజ్ పాటిల్ పదాతి దళాధిపతి జనరల్ సుందర్‌జీ ప్రభృతి ఉన్నత సైనికాధికారులూ కూడా ప్రదర్శనని తిలకించారు. బోఫోర్స్ తుపాకులు 30 కి. మీ. పైగా రేంజి సాధించినట్లు, అధికార ప్రకటన తెలిపింది.

ప్రదర్శకుడువాడిన రెండు తుపాకులు 15 నుంచి 20 రవుండ్ల షెల్స్ ప్రేల్చాయి. అవి లక్ష్యస్థానం చేదుటకు సుమారు 19.7 సెకనులు పట్టిందట. తుపాకులు ఫైరింగ్ మెకానిజం గురించి ముందుగా ఎం.పీ.లకు తెలిసేట్లు ప్రదర్శన నిర్వహించి, ఆ తడువాత వారిని హెలికాప్టర్‌లలో, 30 కి.మీ.లలో, ఒక ప్రదేశానికి తీసుకొనివెళ్ళి తుపాకులు ప్రేల్చిచూపాడు.

కొందరు ఎం.పి.లు స్వయంగా ఆ తుపాకులు తీసుకొని కొన్ని రవుండ్‌లు ప్రేల్చారు కూడా, వారి ప్రశ్నలకు సీనియర్ ఆర్టిలరీ అధికార్లు సమాధానాలు చెప్పారు.

ఈ తుపాకులు దాలా మేలయినవనీ, తుపాకుల సిబ్బంది కూడా ఎం.పి.లతో అన్నారు.

ప్రదర్శన చూచిన ఎం.పి.లలో, శ్రీ ఉత్తమధాస్ పటేల్, రె. కర్నల్ అజయనారాయణ ముషాన్, శ్రీ అజిత్ కురేథ, జనరల్ స్పారో, మహమ్మద్ అయుబ్‌ఖాన్, శ్రీ బలరామ్‌సింగ్, శ్రీ లీడర్ కమల్‌చౌదరీ(అందరూ లోక్‌సభ) శ్రీ రమేష్‌బాబు, శ్రీ సురేందర్‌సింగ్ శ్రీ ఎమ్. సి. భండార్ రె. జనరల్ (రిటైర్డు) బి. ఎస్. ఆరోరా, శ్రీ మదన్ దాటియా శ్రీ జస్వంత్‌సింగ్, శ్రీ వీర్ భద్ర ప్రతాప్‌సింగ్(అందరూరాజ్యసభలో) వున్నారు.

నూజివీడు మున్సిపాలిటీ షార్టు టెండరు నోటీసు

నూజివీడు మునిసిపల్ 1) వాటరు సప్లయి పవర్ మెస్సర్‌బుల్ పంపు సెట్లు రెండు రిపేరులు మరియు 2) వాటరు సప్లయి మోటారు పెద్దగుల పేపరు బోర్డులకు కాపలసిన ఎలక్ట్రికల్ సామానులు సప్లయికు 3) ట్రాక్టరు (రబ్బర్ ట్రాక్టరు) సెట్టు మోటారు రిపేరులకు పెండర్లు నీ 6-10.87వ తేదీ సాయంత్రం 4-00 గంటల వరకు కోరబడుచున్నవి. షెడ్యూల్సు పొందుటకు దరావతు చెల్లించుటకు ది 5-10-87వ తేదీ సాయంత్రం 4-00 గంటలలోగా జరుపవలెను. ఇతర వివరములు ఆఫీసు పని వేళలలో మునిసిపల్ ఆఫీసులో ఇంజనీరుగార్ని అడిగి తెలుసుకొనవచ్చును.

పఠాల రామకృష్ణారెడ్డి
కమీషనరు.

అగ్నేయ రైల్వే
టెండర్లు

వాల్తేరు డివిజనులోని, వాల్తేరు వద్ద డీజల్ లోకో షెడ్డులో అగ్నిమాపక పరికరములు ఏర్పాటుకు అనుభవం గల కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు (Tender Notice No. 39/87/ML/Wat/Engg/) కోరబడుచున్నవి. దరావతు సొమ్ము రు.10000 మరుసటి పని దినము రు. 430000/-.

టెండర్లు తేది13-10-87 సా 3-00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా.3-30 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు ఫారములు (యితరులకు మార్చరాదు) వివరములను సెట్టు 1కి రు. 50/-(ఈ పైకం తిరిగివ్వబడదు) డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, అగ్నేయ రైల్వే, వాల్తేరు వారికిని లేదా వాల్తేరు డివిజనులోని ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి, సదరు రశీదును దాఖలు చేసుకొని ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసు నుండి ఫారములు పొందవలెను.

టెండరు ఫారములు టెండరు తెరచు తేదికి ముందు రోజు అనగా 12-10-87 సా. 5 గంటల వరకు జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజరు,
(ఇంజనీరింగ్), వాల్తేరు.
Engg - 298/dt. 23-9-87

అగ్నేయ రైల్వే
టెండర్లు

వాల్తేరు డివిజనులోని కె.కె.లైనుపై పాడువద్ద పైపు-క్వార్టర్లు 4యూనిట్లు నిర్మించుట కొరకు (మిగులు పనులు) అనుభవం గల కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు (Tender Notice No. 36/87/KK/Wat/Engg/AK) కోరబడుచున్నవి.దరావతుసొమ్ము రు1650/ సుమారు పని విలువ రు. 66000/-.

టెండర్లు తేది16-10-87 సా.3-00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా.3-30 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు ఫారములు (యితరులకు మార్చరాదు) వివరములను సెట్టు 1కి రు. 50/-(ఈ పైకం తిరిగివ్వబడదు) డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, అగ్నేయ రైల్వే, వాల్తేరు వారికిని లేదా వాల్తేరు డివిజనులోని ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి, సదరు రశీదును దాఖలు చేసుకొని ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసు నుండి ఫారములు పొందవలెను.

టెండరు ఫారములు టెండరు తెరచు తేదికి ముందు రోజు అనగా 15-10-87 సా. 5 గంటల వరకు జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజరు,
(ఇంజనీరింగ్), వాల్తేరు.
Engg - 300/dt. 24.9.87

ఉగ్రవాదుల కాల్పులకు 8 మంది బలి

అమృతసర్, సెప్టెంబరు 30: ఉగ్రవాదులు మంగళవారం రాత్రి మెహతా చౌక్ ప్రాంతంలోని తనన్‌తెగ్రామంలో 6 గురిని కాల్చి చంపారు. ఈ సంఘటనకాక గత రాత్రి నుంచి ఉగ్రవాదులు ఇద్దరు వ్యక్తులను కాల్చి చంపటం, సీనియర్ అకాలీదళ్ నాయకుడు, ఆయన భార్యను తీవ్రంగా గాయపరచటం, భద్రత దళాలు రాష్ట్రంలో 12 మంది ఉగ్రవాదులను, వారి అభిమానులను అరెస్టు చేయటం జరిగింది.

యునైటెడ్ అకాలీదళ్ నాయకుడు, శిరోమణి గురుద్వార ప్రబంధక కమిటీ సభ్యుడు అయిన శ్రీ హరిసింగ్ ఆరెవాల, ఆయన కుటుంబ సభ్యులకై అమృతసర్‌లోని తెహ్‌సిల్‌పుర ఇంట్లో ఇద్దరు ఉగ్రవాదులు దాడి చేశారు. శ్రీ ఆరెవాల బావమరిది శ్రీ జీరక్ సింగ్‌ను కాల్చి చంపారు. శ్రీ ఆరెవాల, ఆయనభార్య జస్టీర్‌కౌర్, మరో కవ్యక్తికి బుల్లెట్ గాయాలు తగిలాయి.

జలంధర్‌లోనిఅదంపూర్‌పోలీస్‌స్టేషన్ పరిధిలోని అలవల్‌పూర్‌లో సోమవారం రాత్రి తీవ్రంగా గాయపడి అస్పత్రిలో చేర్చిన కూలాల్ శ్రీ నరిందర్‌కుమార్ చనిపోయారు.

సోమవారం రాత్రి అలవల్‌పూర్‌లో జరిపిన కాల్పులలో చనిపోయిన వారి సంఖ్య 6కు పెరిగింది.

18 ఏళ్ళ యువతిని కిడ్నాప్‌చేసిన జేబుదొంగ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30: నగరంలోని బోలక్‌పూర్‌లో ఒక (అమ్మాయిని ఒక జేబుదొంగ కిడ్నాప్‌చేసి పారిపోయినట్లు ఆ అమ్మాయి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జేబుదొంగ మొహమ్ మద్దేనిమిదేళ్ళ కూతురుని కిడ్నాప్ చేశాడని సత్యనారాయణ చేసిన ఫిర్యాదుని పురస్కరించుకొని గాంధీనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దూరదర్శన్ ప్రకటనలకు రిలయన్స్ కమిటికి 20 శాతం కమిషన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: లయన్స్ కప్ అర్గనైజింగ్ కమిటీ సంపాదించిన ప్రకటనలను, ధారలో జరిగే ప్రపంచ కప్ క్రికెట్ పోటీల దూరదర్శన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసేసమయంలో, ప్రసారం చేసినప్పుడు రిలయన్స్ కమిటీ 20శాతంకమిషన్ తీసుకుంటుంది.

ఈ మేరకు రిలయన్స్‌కప్ చైర్మన్ శ్రీ ఎస్. కె. వి. సాల్వే, సమాచార మంత్రిత్వశాఖ మధ్య ఒప్పందం కుదిరింది.

సి. బి. ఐ. కస్టడీలో జిందా-బావా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: ఈ సంవత్సరం ఫిబ్రవరిలో లూధియానా బ్యాంకు దోపిడీలో పోయిన రు.5.78 కోట్ల దర్యాప్తుకై కరుడుగట్టిన ఉగ్రవాది హర్‌జిందర్‌సింగ్ జిందా, అతని అనుచరుడు సత్నంసింగ్‌బావాలను కస్టడీలోకి తీసుకుంటుకు కేంద్ర నేర పరిశోధన విభాగానికి కోర్టువారి అనుమతి లభించింది.

నీళ్ళ ట్యాంకు కూలి ముగ్గురి మృతి

కడలూర్, సెప్టెంబరు 30: దక్షిణ ఆర్కాట్ జిల్లా పిల్లాకుర్చి తాలూకా రాయప్పనూర్ గ్రామంలో నీళ్ళ ట్యాంక్ కూలిన ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరిపోగా మరో ముగ్గురికి గాయాలు తగిలాయి.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: ఇక్కడ ఇండియన్ ఎక్స్‌పెస్ బిల్డింగ్ నేల మాళిగలో (బేస్‌మెంట్), యీ సాయంత్రం నాల్గు గంటల వేళ స్వల్ప స్థాయిలోమంటలుఅంటుకొన్నవి.16అగ్నిమాపక శకటాలు ఒక గంట కృషి చేసి మంటలను అదుపుచేశాయి.

అన్నవరం కొండపైకి కొత్త బస్సు

అన్నవరం, సెప్టెంబరు30: స్థానిక శ్రీ సత్యనారాయణస్వామివారి కొండకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం కొండపై నుండి అన్నవరం రైల్వే స్టేషన్‌కు మినీ బస్సును విజయదశమి నుండి నడుపుతున్నట్లు కార్యనిర్వాహణాధికారి శ్రీ టి. కృష్ణమూర్తి చెప్పారు.

జీవితమే ఒక సవాల్

ఖమ్మం, సెప్టెంబర్ 30: జీవితాన్ని ఒక సవాల్‌గా తీసుకోవాలని జీవిత కాలంలో ఎదురయ్యే ఒడుదుడుకులకు ధైర్యంగా ఎదుర్కొనే ప్రయత్నం చేయాలని ఎట్టిపరిస్థితులలోను ధైర్యాన్ని విడిచిపెట్టి పిరికివాళ్ళుగా మారకూడదని, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ చేకూరి కాళయ్య ఉద్బోధించారు. నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో ఐదురోజులు నిర్వహించబడిన యువతి నాయకత్వ శిక్షణాశిబిరం ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటూ, ఆయన పై విధంగా పేర్కొన్నారు.

యువతీయువకులు నెరవేర్చవలసిన బాధ్యతలు ఎన్నో ఉన్నాయని గ్రామాలలో పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్యా రంగాలలో అవిద్యావంతులయిన మహిళలకు మార్గదర్శకంగా ఉండాలని,ఆయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా శ్రీ. శిక్ష సంక్షేమ శాఖ విస్తరణాధికారి విక్టోరియా,శ్రీమతిసరోజిని మాట్లాడుతూ, నేటియువతులే రేపటి మహిళలనిసమయాన్నివృధా చేయకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకొనే కృషి చేయాలని కోరారు.

తొలుత, నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ శ్రీ టి. నారాయణస్వామి తమ సంస్థ నిర్వహించే కార్యక్రమం గురించి వివరించారు. ఈ శిబిరంలో యువతులకు వైద్య, ఆరోగ్యం, విద్య, అగ్నిప్రమాదాలు నివారణ పద్ధతులు, వంట రంగాలలోనే కాకుండా ఆహార పోషకపదార్థాలపట్ల శిక్షణ నిచ్చారు. రమారమి 30 గ్రామాలనుండి వంద మంది ప్రతినిధులు ఈ శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు.

జాతీయ సేవా కార్యకర్త కుమారి వి. పద్మావతి వందనసమర్పణ చేశారు.

శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవానికి శ్రీమతి జయలక్ష్మీరామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీమతి పద్మావతిరావు అధ్యక్షత వహించారు. నెహ్రూ యూత్ కో ఆర్డినేటరు శ్రీ నారాయణస్వామి ప్రసంగించారు, శ్రీమతి సరోజ వందన సమర్పణ చేశారు. (క)

మద్రాసులో అక్టోబర్ 1వతేది నుండి జరిగే దక్షిణ మండలం జనియర్ ఖోఖో పోటీలలో పాల్గొనటానికి వెళ్లిన ఆంధ్ర బాలికల జట్టు.

మణిపూర్ కాంగ్రెసు[ఐ]లో రగులుతున్న చిచ్చు

ఇంఫాల్, సెప్టెంబరు 30: దేశీయాంగ మంత్రి మణిపూర్ సందర్శిస్తారని వచ్చిన వార్తలు నిజంకాదని, మణిపూర్ ముఖ్యమంత్రి రిషాంగ్ కిషింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని పరిశీలించడానికి, శ్రీ బూటాసింగ్ ఎ. ఐ. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి ఆస్కార్ ఫెర్నాండెజ్, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి సంతోష్ మోహన్‌దేవ్‌లు వస్తున్నట్లు కాంగ్రెస్(ఐ) అసమ్మతివర్గ ప్రతినిధి ఒకరు నిన్న ప్రకటించారు.

దేశీయాంగ మంత్రి వస్తారన్న వర్తమానమేదీ తమకు రాలేదని ముఖ్యమంత్రి కిషింగ్ విలేకరులతో చెప్పారు.

రాష్ట్రంలో అసమ్మతి వాదులలో చీలిక వచ్చిందని, వారిలో కొందరు తనతో కలవడానికి సిద్ధంగావున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

కిషింగ్ స్థానంలో కొత్త నాయకుని ఎంపిక చేయాలని అసమ్మతి వాదులు అధిష్టాన వర్గానికి ఇదివరకే విజ్ఞప్తి చేశారు.

60/మంది సభ్యులుగల శాసనసభలో కాంగ్రెసు(ఐ)బలం39. అయితే వీరిలో 20మంది కాంగ్రెసు(ఐ)సభ్యులు నాయకత్వం మారాలని కోరుతున్నారు.

మానభంగ నేరానికి జైలు జరిమానా

పోలవరం సమీపాన గల బంగారం చేటలో తూర్పుగోదావరి జిల్లాకి చెందిన మైనరు బాలికను మానభంగం చేసిన నేరానికి గాను మీసాల సూరిబాబుకు 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రు.590 జుల్మానావిధిస్తూ కాకినాడ సెషన్సు జడ్జి శ్రీ జి. ఆంజనేయ రెడ్డి తీర్పునిచ్చారు.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ డి. ప్రభాకర్ రావు నిందితుడిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేసారు. (క)

దేవీపట్నం మండల అధ్యక్షుని ఖండన

రంపచోడవరం, సెప్టెంబరు 28: తాను ఇటీవలకొందరు కాంగ్రెసు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నదని ప్రచురించినవార్త సరికాదని కాంగ్రెసుపార్టీకి ఏలాంటిపోటీనులేవ్వలేదని దేవీపట్నం మండల అధ్యక్షుడు శ్రీ కర్రి చిన్నారెడ్డి(కాం. ఐ) ఖండించాడు.

తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ జోగారావును తాముకలుసుకోవడంకాని, తమనిర్ణయం తెలియ జేయడంగాని, ఆయన అంగీకరించడం గాని జరగలేదని ఇది నిరాధారమైన ఊహా మాత్రమేనని ఆయన గట్టిగా ఖండించాడు.

డి.ఎన్.మూర్తి మృతిపట్ల సంతాపం

అమలాపురం, సెప్టెంబరు 29: ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ శ్రీ డి.ఎన్.మూర్తి మృతిపట్ల అమలాపురం.590 జిల్లాపరిషత్ కార్యాలయం అసిస్టెంట్ సెక్రటరీ జడ్జి శ్రీ జి. ఆంజనేయ రెడ్డి తీర్పునిచ్చారు.

సంతాపసభకు శ్రీ పి.ఎన్.రామచంద్రరావు నిందితుడిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేసారు. (క)

శివజ్ఞానం ఆధిపత్యంలో పాలనా మండలి

కొలంబో, సెప్టెంబరు 30: శ్రీలంకలో సంఘటిత ఈలాన్ (లేక ఉత్తర-తూర్పు) ప్రాంతానికి 12 మంది సభ్యుల తాత్కాలిక పాలనా మండలిని అక్కడి మెజారిటీ తమిళులకోసం శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. జయవర్దనే మంగళవారం ప్రకటించారు.

తాత్కాలిక మండలి మునిసిపల్ కమీషనర్, ఎల్.టి.టి.ఇ అభ్యర్థి అయిన శ్రీ వి.వి.శివకానం ఈప్రాంతీయ పాలనామండలికి తడువాత ఎన్నికలు జరిగే వరకూ అధ్యక్షత వహిస్తారు.

శ్రీ జయవర్దనే ప్రకటించిన యీ పాలనా మండలిలో ఎల్.టి.టి.ఇ. వారే అధిక సంఖ్యలో 7 గురు వున్నారు.

జూన్ 29 నాటి ధారత్ శ్రీలంక ఒప్పందంప్రకారం యిది ఏర్పాటయింది. ఆ మండలిలో యితర సభ్యులు: ఎల్. టి. టి. ఇ. ప్రధాన నాయకుడు శ్రీ జి.మహేంద్రరాజ ఉరఫ్,మథీయాస్ టి. యోగి, రూపన్, శ్రీధరన్, రవి, అర్‌హాద్ అదం లబ్బి సయద్ మహమద్ (పీరంతా ఎల్.టి.టి.ఇ) శ్రీ ఆర్. సంబంధన్ శ్రీ ఎమ్. సూసైదాసన్ (తుర్పు) శ్రీ లయోనెల్ ఫెర్నాండో శ్రీ తుస్సాజయకోడే (సింహళీయ ప్రతినిధులు) మరొక ముస్లిం సభ్యుని తదుపరి నామినేట్ చేస్తారని పేర్కొనబడింది.

ఏరిలో శ్రీ ఫెర్నాండో పౌర సెక్యూరిటీ మంత్రికి కార్యదర్శి శ్రీ జయకోడే, ఇటీవలి వరకు మద్రాసులోని శ్రీలంక కెన్సిల్ హైకమిషనరుగా వుండేవారు. శ్రీ శివజ్ఞానం "అడ్మినిస్ట్రేటర్-ఇన్-కౌన్సిల్"గా పేర్కొనబడ్డాడు.

ఈ తాత్కాలిక పాలనా మండలి అధికారాలు పరిశీలనాంశాలు, నిర్యుక్త ధర్మాలు అన్నీ బెంగళూరు ప్రతిపాదనలలోని సూచించబడిన రీతిలో వుంటాయని ప్రకటన వివరించింది.

తాత్కాలిక దళలో, అధ్యక్ష అధికారాలను, అడ్మినిస్ట్రేటర్ ఇన్-కౌన్సిల్ నిర్వహిస్తాడు. ఆయన శాంతి భద్రతల నిర్వహణ బాధ్యత వహిస్తాడు. అని బెంగళూరు ప్రతిపాదనలో వుంది.

ఈ కౌన్సిలులో కేంద్ర ప్రభుత్వం క్రింద వుండి వ్యవహరిస్తున్నది భారత్-శ్రీలంక ఒప్పందం తదితర సంబంధిత అంశాలన్నీ అమలు చేయటంలో పూర్తిగా సహకరిస్తాయని ఎల్. టి. టి. ఇ. నాయకత్వం ఇచ్చిన హామీపరిమితం. శ్రీలంక అధ్యక్షుని సెక్రటేరియట్ నుంచి యీ ప్రకటన వెలువడింది.

ఈ కవున్సిలు ప్రకటించబడగానే ఆందోళనను, ఆమరణ నిరశన దీక్షను విరమిస్తామని కూడా. ఎల్. టి. టి.ఇ. నాయకులు హామీయిచ్చారు.

అదేవిధంగా విరమించినట్లు కూడా, తదుపరి ప్రకటించబడింది.

కాంగ్రెస్[ఐ]పటిష్ఠతకు కృషి

హైదరాబాద్, సెప్టెంబరు 30:9: కాంగ్రెస్ (ఐ)ను పటిష్ఠ పరచవలసిన సమయంఆసన్నమైందని కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం కన్వీనరు శ్రీ వి. ఎస్. గాడ్గిల్ పేర్కొన్నారు.

మంగళవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ (ఐ) కూలి పోయినట్లయితే భారత స్వరూపమే చిన్నాభిన్నం కాగలదని ఆయన అన్నారు.

కాంగ్రెస్(ఐ) మీద దాడి చేయడమే ప్రతిపక్షాల లక్ష్యంగా పెట్టుకున్నాయని వారితో దురదృష్టవశాత్తు వామపక్షాలు కూడా కలిశాయని శ్రీ గాడ్గిల్ తెలియజేశారు.

అక్టోబరు 7వ తేదీ నుంచి 31 వరకుగాంధీపేటలో జరిగే ఈసమావేశాల్లో తాను దేశంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను గూర్చి దర్శిస్తానని శ్రీ ఎస్. టి. ఆర్. ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

దేశ పటిష్ఠత కోసం, పేద ప్రజల సముద్ధరణ కోసం, బలమైన ఒక నిష్కల్మష రాజకీయ వేదిక నిర్మాణం కోసం ఈసమావేశాలు తోడ్పడతాయని ఆయన పేర్కొంటూ దీనికి సంబంధించి ఒక ప్రతిజ్ఞాపత్రం తెలుగు విజయంలో దొరుకుతుందని, సమావేశాల్లో పాల్గొనదలిచేవారు ఆ పత్రాలన్ని భర్తీ చేయాల్సి వుంటుందని తెలిపారు. కిందట పేర్కొన్న రోజుల్లో శ్రీ ఎస్. టి. ఆర్. ఆయా జిల్లాల వారితో సమావేశం జరుపుతారు.

7న రంగారెడ్డిజిల్లా, 8న మెదక్‌జిల్లా, 9న మహబూబ్‌నగర్ జిల్లా 10న కరీంనగర్‌జిల్లా, 12న నిజామాబాద్‌జిల్లా, 13న ఆదిలాబాద్‌జిల్లా, 14న వరంగల్ జిల్లా, 15న ఖమ్మం, 16న నల్గొండ, 17న శ్రీకాకుళంజిల్లా, 19న విజయనగరం, 20న విశాఖజిల్లా, 21న తూర్పు గోదావరిజిల్లా, 22న పశ్చిమ గోదావరి జిల్లా, 23న కృష్ణాజిల్లా, 24నగుంటూరు జిల్లా, 26న ప్రకాశం, 27న నెల్లూరు, 28న చిత్తూరు, 29న కడపజిల్లా. 30న అనంతపురంజిల్లా, 31న కర్నూలుజిల్లా.

గండిపేటలో 7 నుంచి జిల్లావారీగా యువ సభ్యులకు ప్రబోధాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30: దేశ సమగ్ర కోసం తమ అమూల్యమైన సేవలందించగోరే యువకులు, మేధావులు, దేశభక్తులంతా ముందుకు రావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు తాము జరపనున్న సమావేశాలకు హాజరవవలసిందిగా శ్రీఎన్. టి.ఆర్. వారిని గండిపేటలోని తెలుగు విజయానికి ఆహ్వానించారు.

అక్టోబరు 7వ తేదీ నుంచి 31 వరకుగండిపేటలో జరిగే ఈసమావేశాల్లో తాను దేశంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను గూర్చి దర్శిస్తానని శ్రీ ఎన్. టి. ఆర్. ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

దేశ పటిష్ఠత కోసం, పేద ప్రజల సముద్ధరణ కోసం, బలమైన ఒక నిష్కల్మష రాజకీయ వేదిక నిర్మాణం కోసం ఈసమావేశాలు తోడ్పడతాయని ఆయన పేర్కొంటూ దీనికి సంబంధించి ఒక ప్రతిజ్ఞాపత్రం తెలుగు విజయంలో దొరుకుతుందని, సమావేశాల్లో పాల్గొనదలిచేవారు ఆ పత్రాలన్ని భర్తీ చేయాల్సి వుంటుందని తెలిపారు. కింద పేర్కొన్న రోజుల్లో శ్రీ ఎన్. టి. ఆర్. ఆయా జిల్లాల వారితో సమావేశం జరుపుతారు.

7న రంగారెడ్డిజిల్లా, 8న మెదక్‌జిల్లా, 9న మహబూబ్‌నగర్ జిల్లా 10న కరీంనగర్‌జిల్లా, 12న నిజామాబాద్‌జిల్లా, 13న ఆదిలాబాద్‌జిల్లా, 14న వరంగల్ జిల్లా, 15న ఖమ్మం, 16న నల్గొండ, 17న శ్రీకాకుళంజిల్లా, 19న విజయనగరం, 20న విశాఖజిల్లా, 21న తూర్పు గోదావరిజిల్లా, 22న పశ్చిమ గోదావరి జిల్లా, 23న కృష్ణాజిల్లా, 24నగుంటూరు జిల్లా, 26న ప్రకాశం, 27న నెల్లూరు, 28న చిత్తూరు, 29న కడపజిల్లా. 30న అనంతపురంజిల్లా, 31న కర్నూలుజిల్లా.

చిత్తూరు పరిషత్‌సమావేశంలో గందరగోళం

తిరుపతి, సెప్టెంబరు 30: ఇక్కడ మంగళవారం జరిగిన చిత్తూరుజిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో 40 నిముషాలకు పైగా గందరగోళ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు శ్రీ గందరగోళానికి ప్రత్యక్ష సాక్షిగా మిగిలారు.

తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ ఆర్. నారాయణరెడ్డి తన ప్రసంగంలో, వాల్తేరు పత్రిక కిష్టకంలో ప్రతికల్లో రావడానికి కాంగ్రెసు సభ్యులు అల్లరి సృష్టిస్తున్నారని ఆరోపణ చేయటంతో అల్లరి ప్రారంభమయింది.

వెంటనే కాంగ్రెసు సభ్యుడు వేదిక వద్దకు వెళ్ళి శ్రీ నారాయణరెడ్డి వద్ద నుంచి పైపీ ను లాక్కున్నాడు. ఈ సంఘటనతో సభ్యులు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాడు హల్లాడటంతో, పోలీసులు ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది ఇరువర్గాలను నిలదీశారు.

కాంగ్రెస్ శాసన సభ్యురాలు డాక్టర్ శ్రీమతి బుహాహంమ్మ, మాట్లాడుతూ తిరుమల, తిరుపతి దేవస్థానం వారి, మత పరమైన ప్రసంగాలు, భజనలు జరిగే అన్నమాచార్య కళామందిరంలో సమావేశాన్ని జరపటం పట్ల అభ్యంతరం చెప్పటంతో శ్రీ నారాయణరెడ్డి పై వ్యాఖ్యలు చేశారు.

రోడ్డు ప్రమాదాల్లో యువకుని మృతి: బాలునికి గాయాలు

విజయవాడ, సెప్టెంబరు 30: ఇక్కడకు సమీపంలోని రామవరప్పాడు వద్ద మంగళవారం లారీ ఢీకొనగా, సైకిలుపై వెడుతున్న చింతా పరమేశ్వరరావు అనే యువకుడు చనిపోయాడు.

ఏలూరురోడ్డులో జీపు ఢీకొనగా సుబ్రహ్మణ్యం (5) అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో చేర్చారు. దర్యాప్తు జరుగుతోంది.

అంకలగూడెం హరిజనుల ఇక్కట్లు

కొయ్యలగూడెం, సెప్టెంబరు 30: మామూలు మార్కెట్‌లో వేరుశనగనూనె కిలో 29 రూపాయలు పెట్టి కొనడానికి అంకలగూడెం గ్రామానికి చెందిన హరిజనులు అగచాట్లు పడుతున్నారు.

ఆగస్టునెల పామోలిన్ కోటా వారికి అందలేదని తెలుస్తున్నది.

దాల గ్రామాలలో పామోలిన్ కోటా పంచారని అంకలగూడెం శె.దే పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ యం. వెంకటేశ్వరరావు తెలియజేస్తున్నారు.

పౌర సరఫరాల శాఖ అధికారులు వెంటనే చర్య తీసుకొని తమ గ్రామానికి కోటా అందేట్లు చూడాలన్నారు. (క)

కాంగ్రెస్‌లో చేరిక

ఖమ్మం, సెప్టెంబరు 30: ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలోని యం.డి. పెజుద్దీన్ మరియు 500 మంది కార్యకర్తలు తెలుగుదేశం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఖమ్మం జిల్లాకాంగ్రెస్ తెలియజేసింది. (క)

కాంగ్రెస్ డైరెక్టరుల వ్యతిరేకత

కాకినాడ, సెప్టెంబరు 30: ముప్పై సంవత్సరాల అధ్వ ప్రాతిపదికపై తెలుగు దేశం పార్టీ వారు పార్టీ కార్యాలయం నిర్మించుకోవడానికి ఎకరం స్థలం మంజూరు చేయడాన్ని తూర్పు గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం డైరెక్టరులు శ్రీ నిరంగి కుక్కుటేశ్వరరావు, శ్రీ కనుమ చంద్రయ్య విమర్శించారు.

ఆదివారం డైరెక్టరుల సమావేశం జరిగింది. శ్రీ దిక్కాన గౌరీనాథప్రసాద్ అధ్యక్షత వహించారు. రాజకీయ పార్టీ ప్రమోజనానికి విలువయిన స్థలాన్ని మంజూరు చేయడాన్ని కాంగ్రెసుపార్టీకి చెందిన డైరెక్టరులు యిద్దరు వ్యతిరేకించారు. మరి ఏడుగురు డైరెక్టరులుఅనుమతికి అమోదించారు. (ని)

అజ్ఞానమును చంపుటయే జీవితగమ్యం

పాలకొల్లు, సెప్టెంబర్ 30: దేహమునకు శక్తి అవసరం: దానిని ఆహారం ద్వారా సమకూర్చుకుంటున్నాము. మనోవికాసమునకు జ్ఞానం అవసరం: దానిని ధ్య

జాతీయ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఎయిర్ ఇండియాను ఓడించి లేడీ రతన్‌రాజా ట్రోఫీని గెలుచుకున్న రైల్వేజట్టు ఆనందోత్సాహాలను ఈ చిత్రంలో చూడవచ్చు.

వృద్ధురాలి అవస్థ

గిద్దలూరు, సెప్టెంబరు 30 : ఇరవై సంవత్సరాలకు పైగా గిద్దలూరు గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్యం పని పని చేసి విరమణ చేసి నాలుగు సంవత్సరాలు జరిగినా తన జీవనోపాధికి ఎలాంటి పెన్షను రాకపోవటంతో చివరికి బిక్ష ఎత్తుకొని జీవించవలసిన పరిస్థితి వచ్చిందని చిలకా పీరమ్మ వాపోవుచున్నది.

పంచాయితీలో పనులు చేసి మురికి కాలువలు, మురికిబొట్లు, కక్కసులు శుభ్రపరచి పదవి విరమణ చేసిన పిదప కొంతకాలమైనా సుఖం అనుభవిద్దామను కున్న ఆ అదృష్టానికి నోచుకున్నానో లేదో అని పీరమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం తనకు 65 సంవత్సరాలు వయస్సు వచ్చినందున ఆరోగ్య పరిస్థితి రావటంతో అధికార్లను కూడ కలవలేక పోతున్నానన్నది. తన పెన్షను వివరమై "లోకాయుక్త"కు తెలుపుకున్నానని, వారు 86 ఫిబ్రవరి 25 పంచాయితీ అధికార్లకు నా పింఛను సూచనలు ఇవ్వటం జరిగిందన్నది. పంచాయితీ రాజ్ అధికార్లు వారి సూచనలు పెడచెవిన పెట్టుకోవటం తప్ప వలితం లేదని, తనకు పింఛను మంజూరు చేయాలని చిలకా పీరమ్మ అధికార్లను కోరుతున్నది.

కాశ్మీర్‌లో కాంగ్రెస్ కొత్త వ్యూహం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 :

కేంద్ర పర్యాటక శాఖ మాజీ మంత్రి శ్రీ మస్తీ మహమ్మదీయయిడ్ తిరుగుబాటుతో జమ్ము కాశ్మీర్‌లో నెట్టబడిన పార్టీ ప్రతిష్ఠను తిరిగి పెంపొందించటానికి కాంగ్రెస్-(ఐ) అధిష్ఠాన వర్గం తీవ్రంగా ఆలోచిస్తోంది.

కాశ్మీర్ లోయ, జమ్ము ప్రాంతాలలో పార్టీ ప్రతిష్ఠను పెంపొందించి, పటిష్ఠం చేయటానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ గిరిధారీలాల్ డోగ్రాను డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా మంత్రి వర్గంలో సత్యనిగా వంపాలని కాంగ్రెస్ (ఐ) అధిష్ఠాన వర్గం నిర్ణయించింది.

శ్రీ డోగ్రా సుదీర్ఘ రాజకీయ పదవీ పారమ్పర్యం, జమ్ము, కాశ్మీర్ రాజకీయాలలో ప్రగాఢ పరిచయాల దృష్ట్యా ఆయనను మంత్రివర్గంలో చేర్చుకోవటానికి ఇటీవల ప్రధాని శ్రీ రాజీవ్, డాక్టర్ ఫరూక్‌లపై మాట్లాడారు.

షేక్‌అబ్దుల్లా ప్రభుత్వంలోనూ, తరువాత కాంగ్రెస్(ఐ) ప్రభుత్వంలోనూ శ్రీ డోగ్రా 22 సంవత్సరాలపాటు మంత్రిగా వున్నారు. ఆయన జమ్ము ప్రాంతానికి చెందినవారు. ప్రస్తుతం ఉద్దంపూర్ పార్లమెంటు స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

శ్రీ డోగ్రా శనివారంనాడే మంత్రిగా ప్రమాణస్వీకారం చేయవలసి వున్నా చివరి క్షణంలో వాయిదా పడింది. ఆయనను మిశ్రమ ప్రభుత్వంలో 'వంబర్'టు స్థానంలో నియమించాలని నిర్ణయించిన శ్రీ డోగ్రాను ఆ విషయం తెలియజేయటం తదనంతర ప్రమాణస్వీకారం వాయిదా పడింది.

తరువాత ఆయనను కలిసి "మీరు ఉప ముఖ్యమంత్రి పదవిని కోరుతున్నారా" అని ప్రశ్నించగా అలాటి కోరిక లేదని ఆయన అన్నారు.

"నేను చాలా కాలం మంత్రి వర్గంలో విశిష్ట స్థానంలో వున్నాను, ఉప ముఖ్యమంత్రి పదవి ఆశిస్తున్నానటం అర్థరహితం, అని ఆయన అన్నారు.

"నేను ఏమి చెయ్యాలో, నన్ను ఎందుకు రాష్ట్రానికి పంపుతున్నారో తెలియక నేను ప్రజాక్షేత్రానికి హాజరు కాలేకపోయాను. మంత్రివర్గంలోకి నన్ను చేర్చుకోవటం గురించి గవర్నర్ ప్రకటన వెలువడిన ప్రధాని రాజీనామాకు తిరిగి రాకపోవటం, ముఖ్యమంత్రి కిష్ఠవార్‌లో వుండటంతో అయోమయం ఏర్పడింది" అని శ్రీ డోగ్రా విపరించాడు.

శ్రీ డోగ్రాను రాష్ట్ర రాజకీయాలకు దదలాయించడం డాక్టర్ కరణ్ సింగ్ కాంగ్రెస్(ఐ) ప్రవేశంతో ముడిపడి వుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

డాక్టర్ కరణ్‌సింగ్ చాలా కాలంగా కాంగ్రెస్(ఐ)లో చేరాలని ఆశిస్తున్నారు. అయితే జమ్ము-కాశ్మీర్‌లోని కాంగ్రెస్ (ఐ)నాయకులు వ్యతిరేకించడంతో యిది సాధ్యం కాలేదు.

శ్రీ డోగ్రాను రాష్ట్రానికి పంపితే రెండు సార్లు డాక్టర్ కరణ్‌సింగ్ ప్రాతినిధ్యం వహించిన ఉద్దంపూర్ పార్లమెంటు స్థానాన్ని ఆయనకు యివ్వవచ్చు. 1984లో డాక్టర్ కరణ్ సింగ్ జమ్ము పార్లమెంటరీ స్థానానికి పోటీ చేసి ఓడిపోయాడు.

లక్కవరంలో రైతు సదస్సు

హుజూర్‌నగర్, సెప్టెంబరు 30 : ప్రభుత్వ గోదాముల నుండి సరఫరా అవుతున్న విత్తనాల సంచులమీద ప్రభుత్వ ముద్ర తనిఖీ ఆధారాలు వుంటేనే రైతులు కొనుగోలు చేయాలని లేకుంటే వాటిని తిరస్కరించాలని మిర్యాలగూడెం వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ పార్థసారథి రైతులకు సూచించారు.

ఆయన ఇటీవల లక్కవరం గ్రామంలో గోదావరి ఎడమ కాలువ కార్యాగారంవారు నిర్వహించిన ఒక రైతు సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటూ పైవిషయం తెలిపారు.

ఈ సమావేశానికి గోదావరి పెర్టిలైజర్స్ వారి లహ్యానంమేరకు గరిడేపల్లి వ్యవసాయ పరిశోధన క్షేత్రం నుండి డాక్టర్ రాధాసమోహన్‌రావు, డాక్టర్ కర్మ అనే శాస్త్రజ్ఞులు హాజరయ్యారు. వీరు ముందుగా అందుబాటులో వున్న పొలాలను పరిశీలించి వాటికి వచ్చిన వ్యాధులను నివారించుకొనుట కొరకు రైతులకు సలహాలు ఇచ్చారు. పదుపుపై రైతులు తమ పొలాలకు వస్తున్న జబ్బులగురించి శాస్త్రజ్ఞులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశానికి గోదావరి ఫెర్టిలైజర్స్ అసిస్టెంట్ రీజనల్ మేనేజర్ శ్రీ ఎస్. శంకరమోహన్, సేల్స్ ఆఫీసర్ శ్రీ బి. సీతారాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. (వ)

సూరజ్‌కుండ్ సభ వామపక్ష వ్యతిరేకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 :

ఇటీవల సూరజ్‌కుండ్ మహానగరిలో పాల్గొన్న ప్రతినిధులు సి.టి.పి., యునైటెడ్ అసోసియేషన్‌లో నేస్తం ఇంకా కొనసాగిస్తే వారని వామపక్ష వ్యతిరేకులుగా పరిగణించవలసి వస్తుందని సి.పి.ఎం. స్పష్టం చేసింది. "సెక్యులర్ పార్టీ అయిన ఇవి అటు వామపక్ష పక్షాన్ని ఎందుకోసడమో లేక మతతత్వ శక్తులతో చేయలు కలపడమో తేల్చుకోవలసి ఉంటుందని సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.యం.ఎస్. నంబూద్రిపాద్ అన్నారు. రాజీవ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఉద్యమం ఉధృతంకుదుండే అప్పుడిక వామపక్షాలు అటే వచ్చి కలుస్తాయని సూచనగుంటే పద అధికార ప్రతినిధి బి.జె.పి. ఆరోపణం వెలిబుచ్చుతూన్నారు. ఇది కేవలం మధ్యతరగతి మాత్రమేనని ఆయన అన్నారు. సి.పి.ఎం. పార్టీ ప్రచురణ 'దేశాభిమాని'లో రాసిన వ్యాసంలో శ్రీ నంబూద్రిపాద్ ఈ అభిప్రాయాలు వెలిబుచ్చారు.

ప్రజలకోసం ఏనట్టు పెంచుకోవడానికి బి.జె.పి.కి ఓ సాధనంగా ఉపయోగపడ్డ జనతాపార్టీ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి ప్రయోగాల జోలికి పోరాదని శ్రీ నంబూద్రిపాద్ హెచ్చరించాడు. ఈ వ్యాసం సారాంశాన్ని సి.పి.ఎం. ఒక ప్రకటన రూపంలో విడుదల చేసింది. కాంగ్రెస్ బహిష్కృతులు శ్రీ వి.పి. సింగ్, శ్రీ అరుణ్‌నెహ్రూ, శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌వంటివారి ఎవరి పేర్లు ప్రస్తావించనప్పటికీ, వీరు కూడ శ్రీ నంబూద్రిపాద్ సూచించిన రెండు ప్రత్యామ్నాయాలలో తమ మార్గం ఎంచుకోవలసి ఉంటుందని వ్యాసం సూచిస్తున్నట్లు వేరే చెప్పక్కరలేదు.

మత రాజ్యానికి వ్యతిరేకంగా వచ్చే నెల వామపక్షాలు నిర్వహించే ఉద్యమం విషయం వ్యాసంలో ప్రస్తావనకొచ్చింది. కాంగ్రెస్ అధికారంలో కొనసాగడానికి కిష్టన్నకలిపిస్తుంటే అధారపడుతుంది గనుక ప్రస్తుతానికి రాజీవ్ ప్రభుత్వ వ్యతిరేక ప్రచారంలో ప్రధాన భాగంగా నిర్వహిస్తామని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు. ఇండియా నెక్యులర్ పార్టీలు, సంస్థలు, వ్యక్తుల సహకారంతో అన్నట్లు అయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలన వ్యతిరేకంగా సాగించే ఉద్యమంలో బి.జె.పి సహకారం అవసరమని కొందరు చేస్తున్న వ్యాఖ్యానాలను ఆయన ఖండించారు. బి.జె.పి 'కాగితం పులి' వంటిదనీ, హిందీ మాట్లాడే రాష్ట్రాలు తప్పితే దేశ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలు మినహా మరెక్కడా తమకు బలం ఉన్నట్లు ఆ పార్టీ నాయకులే చెప్పటం లేదనీ అయన వ్యాఖ్యానించారు. ఇక ఎన్నికల పద్ధతుల్లో విషయానికొస్తే బి.జె.పితో చెలిమి ఇతర పార్టీలకే నష్టమని ఆయన పేర్కొన్నారు.

మానభంగం నేరానికి 7 ఏళ్ళ శిక్ష

పర్చూరు, సెప్టెంబరు 30 : పర్చూరుకు చెందిన నిడమానూరి వెంకటేశ్వర్లు అను వ్యక్తి ఇందిరా కాంపేకి చెందిన జాతపూడి రోజారాణి అను హరిజన బాలికను అమానుషంగా మానభంగం చేసినందుకు జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ కె.వి. శాస్త్రి నిందితుడికి 7 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు రు. 100 జరిమానా విధించినట్లు పర్చూరు ఎస్.ఐ. శ్రీ సి. హెచ్. వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశములో తెలిపారు.

నిధుల కొరత వుండదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30:

ప్రాగదానికి నీరు లేదు. తరుణానికి తిండిలేదు. చేతనానికి పనిలేదు. కరవు రక్కసి కోరల్లో నలిగిపోతున్న పాలమూరు ప్రాంత ప్రజలు సంగళవారం నాడు అక్కడ పర్యటించిన కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ అడుణాచలంతో తమ ఈ దారుణాలను ఏకరువుపెట్టారు.

కేంద్ర ప్రభుత్వం తరపున కరవు సహాయ కార్యక్రమాల పర్యవేక్షకుడిగా ఆమనగల్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, జడ్చర్ల ప్రాంతాలలో 200 కిలోమీటర్లు పర్యటించిన శ్రీ అడుణాచలం గ్రామీణ ప్రాంతాల పేద ప్రజానీకం ఈ పిర్యాదులలో చుట్టుముట్టి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని పరిశీలించినమంత్రి జిల్లాలో కరవు తాండవిస్తున్నదని చెప్పారు.

వర్షాలు లేక, ఎండిపోయిన జొన్న పంట మోపులను పట్టుకొని పలు ప్రాంతాలలో గ్రామీణులు మంత్రికి స్వాగతం చెప్పారు. తమకు సత్వరం సహాయం అందించేలా చూడాలని అభ్యర్థించారు.

మొదట తమ పర్యటనలో భాగంగా మంత్రి కర్తల్ గ్రామములో అగినవ్వుడు తామ మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నామని, జిల్లా పరిషత్ ఒకబోర్ వేయ్యమంజూరు చేసినా పని పూర్తి కాలేదని గ్రామస్థులు తెలిపారు. కరవు వచ్చి నందువల్ల రెండు రూపాయల కిలో బియ్యాన్ని అన్ని వర్గాలవారికి పంపిణీ చేయాలని కోరారు.

అక్కడినుంచి 2 వేల జనాభా వుండే మైసిగిడి, లంబాడితండావద్ద ఆగినప్పుడు, తమకు నీటి సరఫరా కోసం రెండు పంపులు వున్నందువల్ల నీరు సరిపోవడం లేదని, వున్న రెండు చేతిపంపులు ఎండిపోయాయని లంబాడీలు తెలిపారు.

పెద్దపూడు గ్రామం వద్ద ప్రజలు పెద్ద సంఖ్యలో ఎండిపోయిన జొన్న పంట మోపులను పట్టుకొని మంత్రి కాపుకు చుట్టుముట్టి సహాయం చేయాలని కోరారు. ఎండిపోయిన పంట పొలాల వద్దకు మంత్రిని తీసుకొనివెళ్ళి చూపించారు. తమకున్న రెండెకరాలలో జొన్న పంట ఎండిపోయిందని ఏలా బతకాలో తెలియలేదని జానయ్య అనే వ్యక్తి వాపోయాడు.

కడపు పీడితుల కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేకరించిన దుస్తులు, దీపాలు, తదితర సామగ్రిని, పి. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వాసిన సూర్య భాస్కర రావు ఆధ్వర్యంలో అమనగల్, కల్వకుర్తులలో మంత్రి ప్రజలకు పంపిణీ చేశారు.

మంత్రి వెంట పార్లమెంటు సభ్యులు జాతీయ వ్యవసాయ క్షేత్రాల సంస్థ అధ్యక్షులు శ్రీ మల్లు ఆనంద రాములు రాష్ట్ర కార్మిక అభివృద్ధి కమీషనర్ శ్రీ రమణారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఆర్. బిస్వాల్, తెలుగుదేశం పార్లమెంట్ సభ్యులు శ్రీ వై. తుంగిరాం, శ్రీ పి. రాధాకృష్ణ, కాంగ్రెస్ (ఐ) కాసర సభ్యులు శ్రీ డి. కె. సమరసింహారెడ్డి, శ్రీ చిత్తరంజన్‌దాస్ తదితరులు ఉన్నారు.

కరువుతాకిడికి గురైంది

అచ్చంపేటలో శ్రీ అడుణాచలం విలేకరులతో మాట్లాడుతూ రాము పర్యటించిన ప్రాంతం కరువుకు గురైందని చెప్పారు. వ్యవసాయ కార్యక్రమాలు నిలిచిపోయాయని, వ్యవసాయ కూలీలకు పనులులేవనితెలిపారు. కేంద్రంచే కరువు సహాయక నిధులు విడుదల గురించి ప్రశ్నించగా నిధులకు సమస్యలేదని కరువును ఎదుర్కొనడానికి రాజకీయ పరమైన స్థిరనిర్ణయం కావాలని ఆయన చెప్పారు.

కరువు నిధుల కోసం కేంద్రం వద్దకు రావాల్సిన పనిలేదని ప్రధాని ముఖ్యమంత్రులకు చెప్పారని, ఎన్. ఆర్. ఇ. పి, ఆర్. ఎల్. ఇ. జి. పి నిధులకు మళ్ళించు కోవచ్చునని, రాష్ట్రాలు తమ వాటా కింద ముందుగా 50 శాతం జమ్మ చేయాలని సూచించారని ఆయన వివరించారు.

తరచూ కరువుకు గురయ్యే ఈ జిల్లాకు చెందిన జోరాల ప్రాజెక్టుకు కేంద్రం ఇంకా అనుమతించలేదని ఒక విలేకరి ప్రశ్నించగా, అక్కడేవున్న రాజ్యసభ సభ్యుడు శ్రీ పి. రాధాకృష్ణ కూడా ఈ విషయమై మంత్రిని రెట్టించారు. అయితే జిల్లాకు చెందిన మరో ప్రాజెక్టు అయినా భీమాప్రాజెక్టునుచేపట్టే విషయంలో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలు సంప్రదించుకోవలసి వుందని రాష్ట్రం చేయవలసిందేమి లేదని చెప్పగా ఈ ప్రాజెక్టు విషయం తమకు తెలియదని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు అనుమతి విషయం ఢిల్లీకి వెళ్ళి కనుక్కోగలమని అన్నారు.

ఈ రోజు పర్యటించిన ప్రాంతాలలో కరవు సహాయక కార్యక్రమాలు అమలు జరగడం లేదని శ్రీ ఆనంద రాములు ఫిర్యాదు చేయగా, ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కనుక్కోగలమని శ్రీ అడుణాచలం అన్నారు. కరవు సహాయానికి 70 కోట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి ప్రకటించారని, ఆ విడుదెక్కడున్నాయని శ్రీ వి. హనుమంతరావు ప్రశ్నించగా ఆ వివాదాల్లోకి నన్ను లాగవద్దు. మీడు మీడు మాట్లాడుకోండి అని మంత్రి అక్కడి నుంచి లేచి వెళ్ళారు. జిల్లా కలెక్టర్ శ్రీ బిస్వాల్ తెలిపారు.

ఆంధ్రసహా 6 రాష్ట్రాల్లో అదనపు బొగ్గుని క్షేపాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, అస్సాంలలో అదనపు బొగ్గునిక్షేపాలు వున్నట్లు కనుగొనబడింది.

ఈ బొగ్గునిక్షేపాలలో 35,500 లక్షల టన్నులు అదనపు బొగ్గువనరులు వున్నాయని పేర్కొనబడింది.

అస్సాంలోని సింగ్లిమరి ప్రాంతంలో వున్న హల్లిపాడ్‌గాంవ్‌లో వంటకు ఉపయోగపడే బొగ్గు వున్నట్లు అజ్మీర్ జిల్లాలోని ఝుంగాలో 140 లక్షల టన్నుల సీసపు ఖనిజనిక్షేపాలు వున్నట్లు గతకొద్ది సంవత్సరాల్లో జరిపిన పరిశోధనలో తేలింది.

ఒరిస్సాలోని కొంపాల్ జిల్లాలో నిహిఖాల్‌లో 80 లక్షల టన్నుల మాంగనీసు ఖనిజ నిక్షేపాలను కనుగొన్నారు.

ఎక్కువగా నష్టపడ్డ పాక్ సైన్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : రెనియా చెన్ ప్రాంతంలోని పల్‌తోరో వంతెన వద్ద గత గురువారం ధరల్ స్థావరాలపై పాక్ కాల్పులు జరిపినప్పుడు, ధరల్ సైన్యం కాల్పులను తిప్పికొట్టగా పాకిస్తాన్ సైనికులు హెచ్చు సంఖ్యలో చనిపోయినట్లు ఇక్కడికి అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలిసింది.

పాకిస్తాన్ వరుసగా మూడు రాత్రులు 19 వేల అడుగుల ఎత్తు నుంచి జరిపిన కాల్పులను ధరల్ ప్రతిప్పి కొట్టింది. రాకెట్లు, మిసైల్‌లను కూడ పాకిస్తాన్ నిల్పింది ఉపయోగించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది.

ధరల్ సైన్యం కూడ నష్ట పోయిందని, పాకిస్తాన్‌కు జరిగిన నష్టాలతో పోల్చినప్పుడు భారత్ నష్టాలు స్వల్పమేనన్నారు.

6 న మంత్రి మండలి సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30 : : అక్టోబరు 5 వ తేదీన జరగాల్సిన మంత్రి మండలి సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశం 6 వ తేదీ సాయంకాలం 3 గంటలకు జరుగుతుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

లోన 64 మండలాలలో 62 మండలాలు కరవు తాకిడికి గురయ్యాయని, సహాయ కార్యక్రమాలు ఇప్పటివరకు 2 కోట్ల 24 లక్షల రూపాయలు ఖర్చు చేశామని జిల్లా కలెక్టరు శ్రీ బిస్వాల్ తెలిపారు.

బస్సు ప్రయాణీకునివద్ద బంగారు నగల అపహరణ

ఏలూరు, సెప్టెంబరు 30 : ఇక్కడ ఆర్. టి. సి. బస్‌స్టాండ్‌లో రాజమండ్రి బస్ ఎక్కబోతున్న ఒక బంగారు వర్తకుని వద్ద నుండి 50 కాసుల బంగారు నగలు ఎవరో ఎత్తుకుపోయారు. నగల సూటుకేసులో పెట్టి కండక్టర్ వెనుక సీటులో పెట్టి బయట విలబడగా సూటుకేసు మాత్రం వుంది. దానిలో బంగారు నగలు మాయము అయ్యాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

ఏలూరు, సెప్టెంబరు29 : ఇక్కడికి సమీపంలోని అగదాలలంక గ్రామం వద్ద లారీ క్రింద పడి ఇద్దరు బాలుడు మంగళవారం ఉదయం దుర్మరణం చెందారు.

చెడిపోయిన ఛాలెంజర్ టేపులను మాట్లాడించిన భారత శాస్త్రవేత్త

వాషింగ్టన్: అమెరికన్ రోదసి విమానం (స్పేస్‌షటిల్) 'ఛాలెంజర్' ప్రమాదంలో మృతిచెందిన వ్యోమగాముల చివరిమాటలుగలఆడియో టేపులను పునర్జీవింపచేసి తుగాను తరహాటూచుల్ అనే వారరీతి సంబంధ ఇంజినీరుకు "నాసా" ప్రశంసాపత్రం అందజేసింది. ఆయన కాలిఫోర్నియాలోని బి.డి.ఎం. అల్మాడెన్ పరిశోధన కేంద్రంలో హెచ్-డిస్క్ ఇంటర్‌ఫేస్ సి.ఎస్.ఎల్ సీనియర్ ఇంజినీర్ అండ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

ఆడియోటేపుల పునర్జీవనంలో అమెరికా వ్యోమ, వైమానిక సంస్థ (నాసా) గత ఏడాది ఏప్రిల్‌లో తమను ఆహ్వానించినప్పుడు తాము దానిని అంగీకరించలేదని. అయితే 'నాసా' మళ్ళీ తమను పిలిచి ఇంతవరకు ఎవరూ ఆ 'టేప్' పునర్జీవనంలో సఫలీకృతం కాలేదని చెప్పారని, అప్పుడు తాము ఆ పనిని ఒక సవాలుగా స్వీకరించి చేపట్టామని టూచుల్ చెప్పారు.

ఫ్లారిడా తీరంలో జరిగిన 90 అడుగుల రోదసియాత్ర 'ఛాలెంజర్' టేపులను చెరిగి రీసనవర్యాత 'నాసా' వాటి పునర్జీవనంలో టూచుల్ సహాయాన్ని కోరింది. ఉపకరణపు నిర్దేశ్యవల్ల 'టేప్'లు అలుక్కుపోవటంలో వాటి ఆడియోస్థాయి ఉపరితలాన్ని తీవ్రంగా నష్టపరచటంతో వాటిని మీ జీవితానికిగాను, పనిచానికి గాని చేయలేకపోయారు. అప్పుడు(1986 ఏప్రిల్‌లో) టూచుల్ సమాచారాలనిని టూచుల్ బృందానికి పంపించాడు. టేపులకు నష్టంకలిగించకుండానే-వాటినిఅతుక్కుపోకుండా చేసిన తగిట (రసాయనిక) పదార్థాన్ని తొలగించడానికి అనుసరించిన దగిన మార్గంపై టూచుల్ 'నాసా'లో సంప్రదించాడు. మెస్సీషియం హైడ్రాక్సైడ్ అనే రసాయనిక పదార్థం టేపుల ఉపరితలం మీద రేణువులా వున్నట్టు తమ పద్ధతులలో వెల్లడైనట్లు ఆయన 'నాసా'కి తెలిపాడు.

మూడు అంచెల పద్ధతి ద్వారా టూచుల్ బృందం 'ఛాలెంజర్' టేపులను పునర్జీవింపచేయగలిగారు. మొదట నమూనా 'టేప్'ను ద్రవీకృత వైద్రిక్ ఆమ్లం గం ప్రాంతంలో ఉంచి, నాలుగు గంటలపాటు నానబెట్టి, ఆ తర్వాతఆ 'టేప్'లను మెంబ్రేన్‌లో రక్షిస్తే, అటుపిమ్మట వాటికి-నష్టం, కలుగకుండా వాడేందుకు వీలుగాపెయిల్ సిరాన్ యాక్రిలేట్‌ని పురిమినట్టు టూచుల్ వివరించాడు.

పునర్జీవింపని టేపులను విని అంచనా వేయడం ప్రజలకోసరకానికి శేషం ఇచ్చిన వ్యోమగాములను, మృతిచెందిన ఇద్దరు వ్యోమగాముల భార్యలను మాత్రం అనుమతించాడు.

ప్రేలుడు ముందు 'ఛాలెంజర్'లో ఎట్టి రోషం ఏర్పడినదనే రెలను కోవడానికై వ్యోమగాములోని 'టేప్'లను వినడం 'నాసా' కు అవసరమైనదని, అదేవిధంగా వ్యోమగాములు తమ మరణానికి ముందు దాదాపు అడుగవలసిందా అనే అంశాన్ని వారి కుటుంబాలు తెలుసుకునేందుకు కూడా ఆ 'టేప్'లను వినవలసి వచ్చిందని టూచుల్ వివరించాడు.

'టేప్'లో విన్నవర్ణం (హిస్స్...) మాత్రం రికార్డయినట్టు వెల్లడైందని, దీనిని బట్టి చూస్తే వ్యోమగాములు తాము చనిపోయినట్టు ప్రేలుడు జరుగుముందు తెలుసుకోలేకపోయారని స్పష్టమవుతున్నదని టూచుల్ అన్నాడు.

ఇంతటి ప్రాముఖ్యంగల కార్యక్రమంలో పనిచేయడం ఎంతటివారో సంతృప్తి కలుగజేసిందని టూచుల్ పేర్కొన్నాడు. 'ఎక్షన్' చేర్, లూథ్రి కేవలోం అధ్యయనానికి సంబంధించిన 'టైర్రెబిలిటీ' నిపుణుడైన 37 ఏళ్ళ టూచుల్ ఉత్తరప్రదేశ్‌లో జన్మించాడు. 17 ఏళ్ళుగా ఆయన అమెరికాలో నివసిస్తున్నాడు. ఆయన సికాగోలోని సాంకేతిక సంస్థ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని, కొలంబియా యూనివర్సిటీనుంచి యూనివర్సిటీ నుంచి పి.హెచ్.డి.ని బ్రోయ్ (న్యూయార్కు) కెమికల్ పారి టెక్నికల్‌సంస్థ నుంచి ఎం.బి.ఎ.ని పొందాడు.

(యు.ఎస్.ఐ.ఎస్)

విశ్వేశ్వరరావుకి పాలకొల్లులో సన్మానం

పాలకొల్లు, సెప్టెంబరు 30 : పాలకొల్లు పురపాలక సంఘంలో 39 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణచేసిన శ్రీ సూకల విశ్వేశ్వరరావును పట్టణ ఉపాధ్యాయ సంఘంవారు ఘనంగా సన్మానించారు. మునిసిపల్ కమీషనర్ శ్రీ యల్. వెంకటేశ్వరరావు శ్రీ విశ్వేశ్వరరావును పూలదండలతో సత్కరించి శాలువాకప్పి సన్మానించారు.

ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ పిలిప్పే అధ్యక్షత వహించాడు. రొలుత శ్రీ లక్ష్మీనారాయణ స్వాగతం పలికాడు. ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీ.బి.యస్. ప్రసాద్ సన్మానపత్రం అందజేశారు. సన్మానపత్రగ్రహీత తనకు జరిగిన సన్మానము నకు ఉబ్బితరిసి సహకారమిచ్చారు. (వ)

డాక్ యార్డ్ సిబ్బంది అల్లర్లు : కాల్పులు

బొంబాయి, సెప్టెంబరు 30 : వార్షిక న్యాయానికి దిగిన ఏడువేలమంది భారతరాక్షక దళ డాక్‌యార్డు సివిల్ ఉద్యోగులను చెదరగొట్టడానికి పోలీసులు పెక్కురౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు.

ప్రభుత్వం వీరికి బోనస్‌ను తక్కువ మొత్తం ప్రకటించినందుకు నిరసనగా వీరు వార్షిక న్యాయానికిదిగి మూడు వాహనాలను తగులబెట్టి, భవనం కర్రసామగ్రికి నిప్పు పెట్టారు.

నౌకా నిర్మాణ కేంద్రంలో ఉన్న అడ్మిరల్ సూపరింటెండెంట్ కార్యాలయంపై ఆందోళన చేస్తున్న కార్మికులు దాడిచేసి రాళ్ళు విసరటం ప్రారంభించారు.

ఆప్రాంతాన్ని సందర్శించిన పి. టి. ఐ. విలేకరికి పగిలిన కిటికీ అద్దాలు, ప్రేలలో వచ్చిన పెచ్చుతిన్న గ్రోఫీ ఇంకా నౌకా నిర్మాణ కేంద్ర సిబ్బంది పాలించిన రప్పలు, పీర్లు కూడా వెల్లడైదురయ్యాయి. పగిలిన గాజు ముక్కలు 5 వేల చదరపు మీటర్ల ప్రాంతంలో పడిఉన్నాయి.

కార్మికులు ఉదయం 9-30 కు టీ విరామ సమయంలో ఇట్లు చట్లుగా అడ్మిరల్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు గుమిగూడి రాళ్ళు విసరటం ప్రారంభించారు.

ఈ గలాటాలో కొంతమంది మహిళా ఉద్యోగులు కూడా గాయపడ్డారు. పోలీసుల సమాచారం ప్రకారం, నౌకా నిర్మాణ కేంద్రం ప్రధాన ద్వారం లోపలికి ప్రవేశించిన వెంటనే, వివిధ వైపుల నుంచి రాళ్ళు విసరటం ప్రారంభించారు. అయితే పోలీసులు కాల్పులు ప్రారంభించటంతో ప్రశాంత పరిస్థితి ఏర్పడింది.

ఆందోళన చేస్తున్న కార్మికులు పెరిపోస్ తీగలను తెంచటంతోపాటు నేట్లను దూసివేసి భద్రతాసిబ్బందిని కొట్టారు.

నౌకా భద్రతా ప్రధాన కమాండర్ ఎ. ఎమ్. అవస్థికిరాళ్ళ దెబ్బలవల్ల గాయాలు తగిలినట్లు అడ్మిరల్ చెప్పారు.

నౌకానిర్మాణ కేంద్రం అడ్మిరల్ సూపరింటెండెంట్ వైస్ అడ్మిరల్ ఎస్ ఎస్. సుతుల్ విలేకరులకు జరిగిన సంఘటనను వివరిస్తూ యాభై యేళ్ల పర్యవసరల విధానాలను అవకాశంగా తీసుకుని, కార్మికులలో బోనస్ విషయంలో గల అసంతృప్తిని నౌకా నిర్మాణకేంద్ర ఉద్యోగుల యూనియన్ అవకాశంగా తీసుకుని ఈ అల్లరికి పాల్పడ్డారన్నాడు.

ఇదే మీ ప్రాణం తీస్తుందేమో


SOUTH CENTRAL RAILWAY
అగ్ని ప్రమాదాలను నివారించండి-ప్రాణాలను, ఆస్తులను రక్షించండి
అగ్ని ప్రమాదాలకు తరచు మనిషికారణం - వీటిని నివారించవచ్చును. రసాయనాలు, ప్రేలుడు పదార్థాలు, పెట్రోలు, పెట్రోలియం వస్తువులు వగైరాలను ప్రయాణీకులు బోగీలో తీసికొని పోవద్దు
గన్ పౌడర్, విల్లులు, గ్యాస్ సిలిండర్లు, స్టౌవ్‌లు వగైరాలు మీ స్వంత సామగ్రిగా రైలు బోగీలో తీసికొని పోవద్దు
మతాబులు, టపాకాయలు వంటివాటిని రైలు బోగీలో తీసికొని పోవద్దు
వెలిగించిన అగ్గిపుల్లలు, సిగరె

నిత్యభారతం

పంజాబ్‌కు వెళ్ళారు
ప్రజలు ముళ్ళమన్నారు
ప్రశాంతి శాంతి అన్నారు
పత్రికలకు ఎక్కారు!

పరిస్థితి మారలేదు!
పట్టించుకోలేదు
పలకరేమి మనీల్‌దత్
పడకేసారా కించిత్!

పట్టు వస్త్రాలాడు
పట్టి విడవరాదు
అదంతా పాతకాలం
అక్షన్‌దే ఇప్పటి కాలం!

— శ్రీరమేశ్

ఉత్తరకాండ

యామినీ పత్రికాధిపతి

సర్గ — 53

లక్ష్మణస్య తు తద్వాక్యం
నిశమ్య పరమాద్భుతం
సుప్రీతశ్చాభవద్రామో
వాక్యమేతదువాచహ 1

వినడానికి మిక్కిలి అద్భుతంగా ఉన్న లక్ష్మణుని మాటలువిని రాముడు తేరుకుని సంప్రీతుడై అన్నాడు.

— ఇలాటి బంధువు —

దుర్లభస్త్రీ దృశోబంధుః
అస్మిన్‌కాలే విశేషతః
యాదృశస్త్వం మహాబుద్ధే!
మమసౌమ్య! మనోఽనుగః 2

ఈ కాలంలో విశేషించి ఇలాటి బంధువు ఉండడు. నా మనస్సును అర్థంచేసుకుని రదనుగుణంగా మాటాడడం, నిదుకడ కలిగించడం బుద్ధిమద గ్రేసడడవు నీకే తగును తమ్ముడా!

ధన్యమే హృదయే కించిత్ వర్తతే
శుభలక్షణ!
తన్నిశామయ చక్రత్వా
కుడవ్య వచనం మమ 3

మాటలో మనుగడలో శుభలక్షణాలు కలవాడవు కనుక నా మనసు నందున్నది వెల్లడిస్తున్నాను విను. నామాట నడిపించు!

చత్వారో దివసా స్సౌమ్య!
కార్యం పౌరజనస్యవై
అతిక్రాణస్య సౌమిత్రే!
తన్మే మర్మాణి కృంతతి 4

అహూయంతాం ప్రకృతయః
పురోధా మంత్రిణస్తథా
కార్యార్థినశ్చ పురుషాః
త్రియోవా పురుషర్షభ! 5

సౌమిత్రి! పరిపాలనకు సంబంధించి నాలుగురోజులయింది నేను పౌరుల పనిపాట్లను పట్టించుకోలేదు. అది నా మనస్సును పీడిస్తూంది. ధర్మాసనంపై ఉన్నవాడను మరి వారి కార్యకలాపాలు చూడాలికదా. కాబట్టి ప్రధానులను, పురోహితుణ్ణి, మంత్రులనూ, అవశ్యకమైన కార్యమును తెలుపుకోవాలనే వారు స్త్రీ పురుషులనూ- అందరినీ కొలువుకి రప్పించు!

(సశేషం)

ఒరులయవి యినరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972

ఫిజిలో పరిణామాలు

రబుకా నాయకత్వాన ఫిజిలో సైనికదళాలు అయిదు మాసాల వ్యవధిలో రెండవదఫా తిరుగుబాటు జరిపాయి. ఫిజిలో దాదాపు సగంమంది భారతీయ సంతతికి చెందినవారు. భారతీయులు రాకముందు అక్కడ వుంటున్న మెలనీషియన్లు ఫిజి జాతీయులుగా పరిగణింపబడుతున్నారు. అయితేవారి జనాభా 45 శాతం మాత్రమే. 1970లో ఫిజికి స్వాతంత్ర్యంవచ్చింది. నాటినుంచి గడచిన మే నెలలో ఎన్నికలు జరిగేవరకు రతూనర్ కెమిససె మారా పాలిస్తూ వచ్చాడు. మే నెలలో ఎన్నికలు జరిగినపుడు రతూ ఓడిపోయి బవద్ర నాయకత్వానగల లేబర్‌పార్టీ, నేషనల్ ఫెడరల్ పార్టీల ఐక్యసంఘటన అధికారం హస్తగతం చేసుకుంది. ఈ ఐక్యసంఘటన తరఫున పార్లమెంటుకు ఎన్నికయినవారు అత్యధికంగా భారతీయ సంతతివారే కావడం మెలనీషియన్లకు కంటకప్రాయమయింది. జాత్యహంకార ధోరణితో సైన్యాధికారి రబుకా తిరుగుబాటు జరిపి అధికారం చేజిక్కించుకున్నాడు. అయితే గవర్నర్‌జనరల్ గనిలావ్ ఆ సైనిక నియంతను ఒప్పించి తన ఆధిపత్యంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పాడు. భారతీయ సంతతివారికి, మెలనీషియన్లకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ కొత్తప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ జనరల్ ఆధ్వర్యంలో ఒక ఒప్పందం కుదిరిన తరుణంలో, రబుకా మళ్ళీ తిరుగుబాటుజరిపి తన జాత్యహంకారధోరణిని మరోసారి నిరూపించుకున్నాడు. అతడు రాజ్యాంగాన్నిమార్చి భారతీయ సంతతివారిని ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చాలనే ప్రయత్నం చేస్తున్నాడు.

ఫిజి రిపబ్లిక్‌గా అవతరిస్తున్నట్టు రబుకా ప్రకటిస్తూ తాను కొత్తప్రభుత్వానికి అధినేతను కాగలనని చెప్పుకొన్నాడు. గడచిన మేనెలలో మొదటిసారి జరిగిన సైనికతిరుగుబాటు అనంతరం ఫిజిలోపరిస్థితులు అస్తవ్యస్థంగా తయారయ్యాయి. ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నమయింది. స్థానిక ఫిజియన్ల హక్కుల పరిరక్షణ పేరుతో రబుకా తల పెట్టిన రాజ్యాంగ సంబంధమైన మార్పులువల్ల మేలుకన్నా కీడే ఎక్కువ జరిగే ప్రమాదంఉంది. మెలనీషియన్లను, భారతీయ సంతతివారిని విరోధించి పాలించగలమనుకొనే రబుకా ధోరణికి స్థానిక రాజకీయపక్షాల మద్దతు అభించకపోవడంలో ఆశ్చర్యం లేదు. అంతేకాదు అంతర్జాతీయంగా కూడా పెక్కుదేశాలు రబుకా చర్యను తీవ్రంగా గర్హిస్తున్నాయి. భారతీయ సంతతివారు అధికంగావున్న ఫిజిలో సరిజాలాలు సహజంగానే భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నాయి. ఫిజిలో మళ్ళీ ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనాలని, జాతివివక్షణ పోవాలని ప్రజాస్వామ్య వాదులంతా వాంఛిస్తున్నారు.

దుర్భిక్షపరిస్థితి

ధాన్యాగారంగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్ తీవ్ర దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో 84 శాతం నీటిపారుదల సౌకర్యంకల్పించే కృష్ణా, గోదావరి నదుల్లో ఈఏడాది నీటి ప్రవాహం గడచిన 25 ఏళ్ళతో పోలిస్తే అతి తక్కువగా వుందని అధికార్లఅంచనా. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామసాగర్, తుంగభద్ర రిజర్వాయర్‌లలో నీటి నిల్వశక్తి మొత్తం 699 శతకోటి ఘనపుటడుగులు (టి.ఎం.సి) అయితే ఈనెల మొదటివారంలో ఈ రిజర్వాయర్లలో మొత్తం 309 టి. ఎం. సి. నీరు మాత్రంవున్నట్టు రికార్డు అయింది. అంటే దాదాపు 60శాతంనీటికొరత ఏర్పడిందన్నమాట. అలాగే మధ్యరకం నీటిపారుదల పథకాల నీటి నిల్వశక్తి 110 టి. ఎం. సి. అయితే కేవలం 38 టి. ఎం. సి. నీరు మాత్రమే వాటి ద్వారా లభించింది. చిన్న రకం నీటిపారుదల పథకాల నుంచి మామూలుగా లభ్యమయ్యే నీరు 440 టి.ఎం.సి. కాగా ఈఏడు ఇది 100 టి. ఎం.సి. కూడా దాట లేదు. నీటి కొరత కారణంగా సాగు చేసే భూమి విస్తీర్ణం బాగా తగ్గిపోయింది. ఏటా 27.89 లక్షల హెక్టార్లలో వరి పండిస్తే ఈసారి 16.16 లక్షల హెక్టార్లలో మాత్రమే వరి వేశారు. మెట్ట పంటల విషయంలో పరిస్థితి కొంచెం మెరుగ్గా వుంది. మామూలుగా 59.23 లక్షల హెక్టార్లలో మెట్ట పంటలు వేస్తూ వుంటే ఈసారి 51.12 లక్షల హెక్టార్లలో వేశారు.

మొత్తం మీద పరిస్థితి గమనిస్తే దుర్భిక్షం వల్ల ఈ ఏడాది కొన్ని వందల కోట్ల రూపాయల పంట నష్టమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 జిల్లాలను దుర్భిక్ష ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రు. 380 కోట్లు సహాయం చేయాలని కేంద్రాన్ని అర్థించింది. ఈ ఏడు చాలా రాష్ట్రాలు దుర్భిక్షానికి గురి అయ్యాయి కనుక కేంద్రం నుంచి అందే సహాయం ఎక్కువ వుంటుందని ఆశించలేము. కేంద్రం నుంచి వీలయినంత ఎక్కువ సహాయాన్ని గాబట్టడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేయడంతోపాటు ఆ సహాయం కోసం ఆగక రాష్ట్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున దుర్భిక్ష ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు చేపట్టాల్సి వుంది.

దసరా వేడుకలు

"దసరా" అనే మాట "దహరా" అనే పదం నుంచి ఉత్పన్నమైందనీ, దహరా అంటే "దశపాపహరా" అనీ అర్థం. అశ్వయుజ శుద్ధ దశమిని విజయదశమి అనీ, దసరా అనీ వ్యవహరిస్తాడు.

ఉత్తరభారతంలో విజయదశమి ఉత్సవం రామాయణపరంగా జరుగుతూంది. విజయదశమినాడే శ్రీరాముడు అదిశక్తి ఆశీస్సులతో రావణసంహారం చేశాడని బతిహ్యం.

దసరా వేడుకలు బెంగాల్‌లో అత్యంత వైభవంగా జరుగుతాయి. కాళీమాతకు కలకత్తా పుట్టినిల్లని వంగదేశీయుల విశ్వాసం. ఏటేటా కాళీమాత పుట్టినిల్లయిన కలకత్తా విచ్చేస్తుందనీ పదవరోజు వెళ్ళిపోతూందనీ వారు నమ్ముతారు.

కర్నాటకలోకూడా దసరా వేడుకలు వైభవోపేతంగా జరుగుతాయి. నవరాత్రుల్లో స్త్రీలు బొమ్మలకొలువులు పెట్టడం కన్నడిగుల విశిష్టత. మైసూరు నగరం ప్రాచీన కాలంనుంచీ దసరా వేడుకలకు ప్రసిద్ధిగాంచింది. మైసూరు ప్రజల ఇష్టదైవం చాముండేశ్వరియే మహిషాసురమర్దనిమైన ఆదిశక్తియని ఇక్కడి ప్రజల భావన.

మన తెలంగాణ ప్రాంతంలో తొలిరోజుల్లో "బతుకమ్మ" పండుగ చేసుకొంటారు. ఆవరణలో తేదాలున్నా అంతర్గత మూలసూత్రం ఒక్కటే. దుష్టత్వంపై మానవత్వ విజయం మంచీ చెడుల సంఘర్షణలో మంచిదే అంతిమ విజయం.

— సూర్యారావు

మళ్ళీ తెరమీదకొచ్చారు!

కేరళ ఇందిరాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీ ఆంటోని నియమితులు కావడంతో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ పని అయిపోయినట్లేనని రాజకీయ వ్యాఖ్యాతలు అంటున్నారు.

కేరళలో కాంగ్రెస్(ఐ) గట్టి దెబ్బతినడానికి అసలు కారణాలు ఆ పార్టీలోని తిరుగుబాటు ధోరణి, అనైకమత్యమేనని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. శ్రీ కరుణాకరన్ పార్టీలోని అసంతృప్తినిరాగ్గించడానికిబదులు మరింత ఎక్కువ చేసారని ఫలితంగా శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిందని అనేవారే చాలమంది ఉన్నారు.

శ్రీ ఆంటోని పార్టి పరిస్థితిని బాగా బేరీజువేసి గట్టి చర్యలు తీసుకొని మునుపటి ప్రతిష్ఠ వచ్చేలా ప్రయత్నిస్తారని ఆయన అనుచరులు ఎంతో సంతోషంగా ఉన్నారు.

ప్రస్తుతం శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉంటున్న శ్రీ కరణాకరన్‌కి మాత్రం ఈనియామకం ఇష్టంలేదని కొందరు అంటున్నారు! కాని! ఆయన మాటను ఎవరు పట్టించుకుంటారు?

— వంశీకృష్ణ

జైవిజయంతో ప్రేమమందిరం

పెనుమూడి రాజ్యలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

56 "మావయ్యా...! రజనికి తెలియకుండా మువ్వాకపారి వెళ్ళి రమేష్‌ని కలుసుకుని అతడికి నచ్చజెప్పి రాకూడదూ...! అతడికి కోపంతగ్గితే రజనికి కూడా నచ్చజెప్పి తీసుకువెళ్ళి దిగబెట్టి రావచ్చు.

"నేనూ అలా చెయ్యాంనే అనుకుంటున్నానురా- హరీ...! అసలు యీ విషయం వియ్యంకుడితో మాట్లాడితే మంచిదేమో అనుకుంటున్నాను."

"ముందే ఆయన నగ్గరికి ఎందుకు మావయ్యా...! రమేష్‌తో ముందు మాట్లాడి నచ్చజెప్పడానికి ప్రయత్నించు. అప్పటికీ అతడు సమాధానపడకపోతే అప్పుడే మీ వియ్యంకుడిని కలుసుకోవచ్చు." అన్నాడు హరి.

"నువ్వు చెప్పినది బాగానే వుంది. అలాగే చేస్తాను." అన్నాడు సీతారామయ్య.

"అసలు మన అమ్మాయి మొగుడికి ఒక వుత్తరంముక్క రాయకూడదూ... ఆడపైవుండి దీనికింత పొడుపమేమిటీ..! మొగాడు కోపమొచ్చి ఏదేనా అన్నా చచ్చినట్టు పడుండాలి... కాని... పంతాలకి- పట్టింపులకి పోయి కాపురంలో నీళ్ళు పోనుకుంటే ఎలా...?" అంది రవణమ్మ... ప్లేటు ఖాళీచేసి .. ఆవిడ దార్యత తెలిసిన యిల్లాలు. మనస్సుకి తిండికి ఎప్పుడూ ముడిపెట్టదు. దేనిదారి దానిదే. మనస్సు బాగాలేకపోయినా... ధర్తతో పోట్లాడినా చాలామంది ఆడవాళ్ళలా ఆవిడ అన్నంమాత్రం ఎప్పుడూ మానేయదు. దానివల్ల నష్టపోయేది ఎవరో ఆవిడకి బాగా తెలుసు.

హరి లేచి... రవణమ్మ చేతులు అడ్డుపెడుతున్నా లెక్కచెయ్యకుండా మరో రెండు యిడ్లీలు ప్లేటులో పడేసాడు.

"ఏమిటి హరీ. వద్దంటూంటే... నాదేమన్నా కరువనుకున్నావా అందవిల్లి మడుగనుకున్నావా..!" పారేయాలేను. తినాలేను." అంది రవణమ్మ... బొచ్చుకుంటూ...

"పారేయి- అత్తయ్యా... ముక్కుక్రింది గోతిలో..." అంటూ నవ్వేసాడు హరి ఒక గంటెడు పచ్చడి వొడ్డిస్తూ.

"నువ్వలా మీ అత్తయ్యదగ్గర కూచ్చుని ప్రేమగా వడ్డించి తినిపిస్తూంటే మీ అత్తయ్య కొన్నాళ్ళకి రెండింతలై నేను డాక్టర్లచుట్టూ తిరగాల్సి వస్తుంది-" అన్నాడు సీతారామయ్య ఛలోక్తిగా.

"మామావా- హరీ... మీ మావయ్య ఎలా దిష్టికొట్టేస్తున్నారో నన్ను...!" అంది రవణమ్మ..

"నేనన్న మాటలో అసత్యమేమి లేదు. వొంట్లో కొవ్వు ఎక్కువైతే గుండె జబ్బు... బ్లడ్‌ప్రెషరు ప్రేమగావచ్చి కౌగిలించుకుంటాయి." అంటూ నవ్వేడు సీతారామయ్య.

"అప్పుడు పత్యం చేస్తాలెండి." అంటూ నవ్వింది రవణమ్మ. "అయినా నా అంగట నేను పేరుకున్నాన చెప్పండి...! అభిమానంతో మేనల్లుడు పేనెత్తే పారవెయ్యడానికి మనసొప్పదం లేదు."

ఈ లోపుగా ఇడ్లీలమీద నెయ్యికూడా చేసేసాడు హరి.

"అ...అ..." అన్న రవణమ్మ నెయ్యి పడిపోవడంతో మరి మాట్లాడకుండా తినడం ప్రారంభించింది.

"హరీ... యిక లాభంలేదు. ఇలాగైతే మీ అత్తయ్య బరువు పెరగడం ఖాయం." అన్నాడు సీతారామయ్య నవ్వుతూ.

వాతావరణం కాస్త తేలికపడింది.

[యం. కా. తులసి]

నిస్వార్థపరుడు వేంకటరత్నం నాయుడు

"ఉన్నత పదవుల కోసం పాకులాడను; డబ్బాదస్కం గడించాలనే ఆశకు దూరంగా వుంటాను; సన్మార్గం అనుసరిస్తాను. భూతదయే పరమధర్మం. ఇదే మోక్షానికి మార్గం"- అనే దృఢనిశ్చయంతో తన యావజ్జీవితాన్ని గడిపిన మహనీయుడు రఘుపతి వేంకటరత్నం నాయుడు.

మచ్చలేని, మాత్సర్యం లేని జీవితం ఆయనది. ఆంధ్రదేశంలో అన్ని వర్గాల వారి చేత గుర్తించబడిన ఆంధ్ర మహాపురుషుడు శ్రీ నాయుడు.

శ్రీ రఘుపతి వేంకటరత్నం నాయుడు 1862వ సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన బందరులో జన్మించాడు. ఉన్నత పాఠశాలలో చదువుకునే రోజుల్లోనే నాయుడుగారికి బ్రహ్మ సమాజం అంటే ఆదర భావం ఏర్పడింది. కొంత కాలం తర్వాత ఈ ఆదరం భక్తిగా మారింది.

"ఈశ్వరుడు ఒక్కడే అనీ, విగ్రహారాధన పూజించడం వలన లాభంలేదనీ, కుల మత భేదాలు వుండగూడదనే" బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు నాయుడుగారికి చిన్నతనమునందే బుర్రలో నాటుకున్నాయి.

కొంతకు బ్రహ్మసమాజంలో చేరడం వేంకటరత్నంగారి తండ్రికి ఏ మాత్రం ఇష్టం లేదు.

ఒక్కొక్కసారి ఆయన రెండు మూడు రోజుల దాకా కొడుకును ఒక గదిలో బంధించేవాడు. అనేకసార్లు మందలించాడు. బంధువులుకూడా ఒకటికి పదిసార్లు నచ్చజెప్పచూసారుకానిలాభం లేకపోయింది. ఇంత మాత్రం చేత తండ్రి అంటే భయమూ, భక్తిలేని వాడు అనికాదు, పెద్దలమాట వినని వాడనికాదు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణత్యాగమైనా చేయటానికి వెనుకాడని వాడు. అందుకే బ్రహ్మ సమాజంలో చేరిపోయాడు.

1881లో ఒక ముద్రణాలయాన్ని స్థాపించి బ్రహ్మ ధర్మాన్ని ప్రచారం చేయటానికి "బ్రహ్మప్రకాశిక" అనే పత్రికను నడిపించాడు. అలాగే "దిఫెలో వర్కర్", "పీపిల్స్ ఫ్రెండ్" అనే పత్రికల సంపాదక వర్గమందు కూడా పని చేశాడు.

ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా జీవితంలో అడుగుపెట్టిన నాయుడుగారు ప్రిన్సిపాల్‌గా, మద్రాసు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా పని చేశాడు. అనాడు ఉపాధ్యక్షుడిగా ఆయన వేతనం 2500 రూపాయలు కాని ఆయన వుంచుకున్నది 150 రూపాయలు మాత్రమే. మిగిలిన డబ్బు పేద విద్యార్థులకు, దిక్కులేని వారికి, రోగంతో బాధపడుతూ మందులు కొనలేని వారికి ఇస్తూ వుండేవాడు. అనాదులు నెందరినో చేరదీసి కన్నబిడ్డల వలె ప్రేమించి, పోషించి పెద్దవాళ్ళను చేసిన దయాహృదయుడు. విద్యార్థిరంగంలో నాయుడిగారి కృషి గణనీయమైనదే గాక ఆదర్శప్రాయమైనది. విద్యార్థులు మానవతా దృక్పథాన్ని, స్వతంత్రాలోచనను అంటగడుచుకోవటానికి ఆయన విద్యా సంస్థను స్థాపించారు. అది ఎంతో ప్రఖ్యాతిగాంచింది.

సంపునేవే ప్రాణంగా బ్రతికారు. జాతిక్షేమమే ధ్యేయిగా నిలిపారు. అలోచన, ఆచరణ ఒకటేలా నిలిచారు. అంతటి నాయుడునాడు కాలధర్మం చెందారన్నవార్త విని ఒక ప్రముఖుడు ఇలా పలికాడట.

"సర్ రఘుపతి వేంకటరత్న! రమ్యగుణసాంద్ర!
పండితవరా! నీవో
ద్ధరణ నిపుణ! బ్రహ్మర్షీ!
ధరలో నీతోనె వెళ్లె ధర్మము
తండ్రీ!"

— భవిష్యశ్రీ

లేఖలు

(వి)నాయకులారా ఆదుకోండి....!!

ప్రజాస్వామ్య ముద్దుబిడ్డల్లారా!
పేదప్రజా పీడిత (వి)నాయకుల్లారా!
ఏసి రూంలో కూర్చొని
డన్‌లప్ పరుపుంపై పండుకొని,
నిడుపేద ప్రజలదారలు మరువకండి!
మమ్మల్ని క్షణంక్షణం ఆకలి
దావుం నుండి సంరక్షించండి!!
నిత్యావసరవస్తువులధరలు ఆకాశాన
అంటుకొనుచున్నవి!
దేశములో అవినీతి, దౌర్జన్యాలు
తాండవమాడుచున్నవి!!
మా నిరుపేద ప్రజానీకం యిక్కట్లు
మరవనేం:
మీ స్వార్థాన్ని గురించి సదా ఆలోచించనేం:
రాండోయ్ మా పేదప్రజల మద్యకు
ఆదుకొందోయ్ ఈ దళిత పేదలను;
ఓ (వి) నాయకుల్లారా యిక నైనా
ఆదుకోండి!!!
మమ్మల్ని కాపాడండి!!!

షేక్. సలీం జాన్, చేబ్రోలు 522212.

మచిలీపట్నం

అయ్యా, కృష్ణాజిల్లా ముఖ్య పట్టణమైనట్టి మచిలీపట్నం చారిత్రాత్మకమైన పట్టణమైనప్పటికీ అభివృద్ధి పథంలో సమీప పట్టణాలకన్నా వెనుకబడియున్నదనుటలో సందేహం, పట్టణ జనాభా దినదినాభివృద్ధి చెందుచున్ననూ అభివృద్ధి మాత్రం శూన్యం. ముఖ్యంగా ప్రధాన మార్గాల్లో రద్దీ ఎక్కువగా వుంటోంది. రద్దీని తొలగించుటలో తత్సంబంధిత అధికారులు కొంతవరకూ కృతకృత్యులయారు కానీ, రద్దీ విషయంలో వాహనాల వాళ్ళమీద తీసుకునేంత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, రోడ్డు మధ్యలో పంచరించే పనులను రానీకుండా ట్రాఫిక్ కంట్రోల్‌ను చాపాదగరిగితే బావుంటుంది.

మరో ముఖ్య విషయం—

వినాయక చవితి, దీపావళి మొదలైన ముఖ్యమైన పండుగలకు అయాహుజలకు సంబంధించిన వినాయకమట్టి బొమ్మలు, పత్రపుష్పాల అమ్మకం, దాణసంచాల అమ్మకం ప్రధానవీధుల్లోనే జరుగుటవలన ట్రాఫిక్ కంట్రోల్‌కు అంతరాయం కల్గుతోంది. అలాకాకుండా ఈ అమ్మకాలు, కొనుగోళ్ళు అయా సందర్భాల్లో కేవలం ఒకే ఒక్క ప్రదేశంలో అంటే ప్రస్తుతం పట్టు వరాల సంచారకేంద్రమైన "మున్సిపల్ ఇండోర్ స్టేడియం మైదానం" లాంటి ప్రదేశంలో జరిగేటట్లు విస్తరించి అమలు చేయడం ద్వారా అయా ప్రత్యేక సందర్భాలలో విపరీతమైన రద్దీని తొలగింప జేయవచ్చును. వాస్తే దీపావళి నుండి అమలుచేయగలరని తత్సంబంధిత అధికారులను ప్రార్థించుచున్నాను.

ఆర్. వేంకటేశ్వరరావు, నిశాంపేట మచిలీపట్నం-1.

ఇది పొదుపా?

అయ్యా, మన ముఖ్యమంత్రి 18-9-87న గన్నవరం ఇస్టాండ్ నిర్మాణం కోసం వెళ్ళినప్పుడు విమానాశ్రయం కేవలం రెండు పర్లాంగుల దూరంలోనే వున్నా తన హెలికాప్టర్ దిగడానికి హెలిపాడ్ కట్టించుకున్నాడు. దానికి అద్దె 15 వేల రూపాయలు, కొద్ది గంటలు పర్యటన కోసం 15వేల రూపాయలు పెట్టి హెలిపాడ్ కట్టించుకోవడం శోచనీయం. పొదుపు పొదుపని చెబుతున్న మన ముఖ్యమంత్రిగారే ఇలా చేస్తే ఇక ప్రజలు ఎలా?

కె.ఎన్.కె. శేఖర్‌బాబు, పైలవరం.

ఆశాభావం

అయ్యా, ఈ ఆగస్టు 15 వ తేదీనాటికి మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 40ఏండ్లుగడిచిపోయింది. స్వాతంత్ర్య సమరార్జనలో ఎందరో త్యాగధనులు నిస్వార్థసేవలో త్యాగముతో బ్రిటిష్ పరిపాలనను అంత మొందించి భారత దేశం స్వాతంత్ర్యాన్ని పొంద గలిగింది. ఈ 40 ఏండ్ల చరిత్ర పుటలు తిరగేస్తే ఎన్నో నగ్న సత్యాలు వెలువడుతాయి. స్వాతంత్ర్యం పొందినామని ఉపన్యాసాలు, సభలు, సమావేశాలు జరిపి దేశ నాయకులను కీర్తించితే చాలదు. ఆ మహానుభావుల ఆశయాను గుణంగా దేశంలోని క్లిష్ట పరిస్థితులను రూపుమాపి, నిరుద్యోగాన్ని అవినీతిని, ఆర్థిక పక్షపాతాన్ని, లంచగొండితనమును, పారద్రోలుటకు నేటి నాయకులు పూనుకొనినాడు మనకు నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లే మనదేశం ఈ విషయాలనుంచిమరింతముందుకు పోగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేయుచున్న మహాత్మురం ఆర్మకాంతికి జోహార్లు అర్పిస్తూ...

కె. సోమశేఖర్, 1/3 క్రైస్త్వ క్వార్టర్స్. అనంతపురం 515004.

నిత్యభారతం

అయ్యా, శ్రీ రమేశ్‌గారి : నిత్యభారతం శీర్షిక రోజురోజుకి బాగుంటున్నది.

శ్రీ గోపి సుబ్బారావు, పెదకాకాని (గుంటూరు)

భారత జాతికి అంకితమైన అనిబిసెంట్

పాంకవర్గముకు చెందినవాడు అరుదుగా పాలియల ఎడ సానుభూతితో వుంటాడు. అట్టివారిలో ఇహ కొద్ది మంది పాలియంను కష్టకాలంలో ఆదుకుని కష్ట నష్టాలకు త్యాగానికి సిద్ధపడతాడు. అనిబిసెంటు అట్టి కోవకు చెందిన వ్యక్తి నిరంకుశాధికారాన్ని ధిక్కరించటానికి ఆమె సంపారాన్ని త్యజించి కర్తనుంచి విడిపోయి కుమార్తెను, కుమారుని సహితం కర్తకు వప్పగించవలసి వచ్చింది. నిజానికి ఆమెది పున్నతకుటుంబం. ఈమె పూర్వీకులలో ఒకరగు హేథర్ల ప్రభువు లార్డుచాన్సలరు పదవిని నిర్వహించాడు. ప్రాన్సుకు చెందిన ఏడుగురు రాజులు ఈమెకు రక్తసంబంధీకులు. కాని ఈమె తిరుగుబాటు దారుగా రూపొందింది. వంప్రదాయాన్ని ధిక్కరించి వంపు సంస్కర్తగాను రాజకీయవేత్తగాను పనిచేసింది. కొంతకాలం, నిర్వీర్య వాదిగా తలామటి అయింది. ఫేబియన్ కూటంలో చేరి దెన్నార్డుషా ప్రభృతులతో బుజాలు రాసుకుంది. అన్ని రంగాలలోను శక్తిసామర్థ్యాలను దూరదృష్టిని ప్రదర్శించింది. 1879లో ఈమె రచించిన "ఇంగ్లండు, ఇండియా, ఆఫ్‌ఘనిస్తాన్" అనే పుస్తకంలో "హిందూస్థాన్‌ను మన యువకుల వినియోగానికి మందాము. అల్లరి పిల్లలకు భారతదేశం అటవస్తువైంది" అని పుటంకించాడు.

ఆమె ది. 1-10-1847 వ తేదీన జన్మించి తమ 46వ ఏట, 1893 లో ఇండియా వచ్చింది. లోగడ 1889లో దివ్యజ్ఞాన సమాజంలో చేరాడు. క్లిష్ట పరిస్థితులలో మన దేశసమస్యల పరిష్కారానికి పాటుపడ్డాడు. భారతదేశం అతీంద్రియ శక్తులకు కేంద్రమని దాటి చెప్పాడు, మన పవిత్ర గ్రంథాలు ప్రవచనానికి శరీరార్యమన్నాడు. మహా మహోపాధ్యాయ పండిత గంగాధర శాస్త్రి యామెకు సర్వశుక్ల సరస్వతి వర్ణించారు.

పాశ్చాత్య వ్యామోహంలో పడిన భారతీయుల దృష్టి తమ అమూల్య సంస్కృతి, సంస్కార, సంప్రదాయాల వైపు మరల్చింది. జిడ్డు కృష్ణమూర్తిని అవతార పురుషునిగా తీర్చి దిద్దుడానికే ఆయన అందుకంకంగీకరించక తమ పంథాను ఎన్నుకున్నాడు.

వారణాసిలో సెంట్రల్ హిందూ కాలేజిని స్థాపించి సమర్థవంతంగా నడిపి, పండిత మదనమోహన మాళవ్యాకప్పగించగా ఆయన దానిని "హిందూ విశ్వ విద్యాలయంగా తీర్చి దిద్దాడు. ఆమె విద్యార్థులలో సహవంక్తి లోజనాలను ప్రోత్సహించి కుల పలకెళ్ళను నడరించాడు. బాల్య వివాహాలను నిరుత్సాహపరచి వున్నత విద్యను ప్రోత్సహించాడు. ఈ సందర్భములో రిచర్డుసన్, జార్జి అరుండేలు ఇంగ్లాండునుంచి వచ్చి సహకరించాడు. వాడు భారతీయ విద్యార్థులలో కలసి మెలసి వుండేవాడు. హరిజనోద్ధరణకు, మాతృ భాషా వికాసానికు, స్త్రీల అభ్యున్నతికి పాటు పడ్డాడు. చిరకాలం నిరాహారంగా స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. భారతీయ మహిళాసంఘానికి తొలి అధ్యక్షురాలుగా పనిచేసారు.

భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తి వుండాలని వాదించి జాతీయ ఉద్యమాన్ని రూపొందించాడు. ఇంగ్లండులోను ఐర్లాండులోను రాజకీయ సంస్కరణలు హింసద్వారా వచ్చినవని గుర్తుచేసి అట్టి పరిణామాన్ని భారతదేశంలో అరికట్టాలని చాటేవాడు.

"న్యూఇండియా" అనే ఆంగ్ల దినపత్రికను స్థాపించి 1914నుంచి భారత రాజకీయాలలో చురుగ్గా పాల్గొన్నాడు. "కామన్ వీల్" అనే వారపత్రికను నడిపాడు. ఆమె స్థాపించిన "హోంరూలురీగ్"లో బాలగంగాధరతిలక్, మహమ్మదాలీ జిన్నా, తేజబహదూర్, సప్రూ, మోతీలాల్‌నెహ్రూ, సి. పి. రామస్వామి అయ్యరు ప్రభృతులు ప్రవేశించారు. 1917 లో కలకత్తాలో జరిగి భారత జాతీయ కాంగ్రెసు వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించాడు. అతివాద మితవాద వర్గాల నడుమగల స్పర్థలను నివారించేందుకు గట్టి కృషి చేశాడు.

ఆమెను ప్రభుత్వము ఉపకమండలంలో నిర్బంధించినపుడు అందుకు నిరసనగా మదరాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి సుబ్రహ్మణ్య అయ్యరు తమ "వీర"బిరుదాన్ని పరిత్యజించాడు. గాంధీజీ కాంగ్రెసు సంప్రదాయ పారధ్యం వహించగానే ఆమె కాంగ్రెసుకు దూరమయ్యాడు. జాతీయవాదులు విపరీత రాక్షసు, తుపాకి గుళ్ళతో ఎదుర్కోవాలని అనగానే ఆమెకు అంతవరకు ప్రజాసికంలో వున్న పేరు, ప్రతిష్ఠలు పన్నగిల్లాయి.

ఆమె నియమబద్ధమగు జీవితం గడిపాడు. ఒక్క నిమిషము కూడ వృథా చేసి ఎరుగదు. దశ దిశల నుంచి రోజూ వుంజాను వుంజంగా వచ్చే ఉత్తరాలకు స్వయంగా జవాబులు వ్రాసేవాడు. ఉద్రేకపడక సాధక బాధకాలను అళకించు చేసుకునేవాడు. ఆమె వ్రాసిన విల్లులో తన సేవకులను లక్ష్మణ, భగీరథులకు కాశ్వరమగు జీవన భృతిని ఏర్పాటు చేశాడు.

గాంధీజీఆమెనుపదిగౌరవించేవారు. 1924లో బెల్గాం కాంగ్రెసు సమావేశము గాంధీజీ అధ్యక్షతను జరుగుచుండగా ఆమె సభాస్థలికి వచ్చారు. వెంటనే గాంధీజీ కార్యక్రమాన్ని ఆపుచేసి ఆమె సందేశము వినిపించే ఏర్పాటుచేశారు. ఆమె ఘనమైన విమర్శనలను సహితము ఎదుర్కొనవలసి వచ్చింది. మహారాష్ట్ర నాయకుడగు కర్వే ఆమెను పూతకి రక్కసిగా పేర్కొన్నాడు. జస్టిసుపార్టీ నాయకుడగు డాక్టరు. టి.యస్. నాయుడు వత్తుసు పల్లిన ఆమెను ఆర్థింగా పేర్కొన్నాడు, యమ్. యన్. రాయి ఆమెను పాప్రాజ్యవాదిగా జమచేశారు. 20-9-1933వ తేదీన తమ 86వ ఏట పరమపదించారు. మరణానికి కొంత కాలం ముందు జ్ఞాపకశక్తిని కోల్పోయి మంచం పట్టారు.

ఆమె నేడు మనవరుమ లేకపోయినా ఆమెకు చరిత్రలో గల స్థానము విశిష్టమైనది. ఆమె జన్మదిన సందర్భమున స్మరించుట మన కనీస ధర్మము.

— పంద్రంగి రాజేశ్వరరావు

అనంతపురం లలితకళాపరిషత్ ఆవరణలో శ్రీ పవేరా ఆర్ట్స్, కడప బృందం ప్రదర్శించిన "శ్రీరామ వనవాసం" నాటకంలో సీతగా శ్రీమతి ఎస్.విమలాదేవి, రావణునిగా శ్రీ జి. రేవనాగిరెడ్డి.

గ్రామీణ నీటి సరఫరాకు నెదర్లాండు ప్రభుత్వ పథకం

అదోని, సెప్టెంబరు 30: కర్నూలు జిల్లా అదోని రెవిన్యూ డివిజనులోని ఎమ్మిగనూరు, అదోని ప్రాంతాలకు గ్రామీణ నీటి సరఫరాకుగాను నెదర్లాండు ప్రభుత్వం సహాయం చేస్తోంది. ఈ డివిజనులోని కొన్ని ప్రాంతాలలో నీటిలో ఫ్లోరిన్ శాతం ఎక్కువగా వుండటం వలనను, త్రాగుటకు నీటి కొరత ఉన్న నీరుండుటచే నెదర్లాండు ప్రభుత్వ పథకం ద్వారా త్రాగుటకు నీటి కల్పించుటకు ప్రయత్నాలు జరుగుతూన్నాయి. నెదర్లాండు పథకం ఒక నెల లేదా రెండు నెలల్లో అమలు చేయడం జరుగుతుంది.

అదోని, ఎమ్మిగనూరు ప్రాంతాలలోని సుమారు 62 గ్రామాలకు ఈ స్కీం వర్తింపచేయడం జరిగి, గ్రామీణులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందచేయడం జరుగుతుంది. నెదర్లాండు పథకం 6 జోన్లుగా విభజింపబడుతుంది. హాల్వి, పరిసర 18 గ్రామాలకు, అర్ల బండ. మరో 4 గ్రామాలకు మొదటి జోనులో రు. 1,65,81,000 ఖర్చు చేయడం జరుగుతుంది. రెండవ జోనులో హనవాలు. మరో 7 గ్రామాలకు రు. 68,84,000, పాతనూరు, పరిసర 15 గ్రామాలకు నాల్గవ జోనులో రు. 2,27,82,000, ఐదవ జోన్‌లో కల్లుదేవకుంట, మరో 7 గ్రామాలకు రు. 55,11,000, ఆరవ జోన్‌లో చిన్నకొత్తిరికి. మరో 6 గ్రామాలకు రు. 41,50,000 మొత్తం రు. 5,59,17,000 ఖర్చు చేయడం జరుగుతుందని, ఈ పథకానికి రు.7.41 కోట్లు రాయల్ నెదర్లాండ్సు అసిస్టెన్సు ప్రోగ్రాం క్రింద పథకం అమలు చేయడం జరుగుతుందని అదోని పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ గోవింద రెడ్డి చెప్పారు.

ఈనెల 19 తేదీ శానిటరీ ఇంజనీరు ఈ. టి. పి. కన్‌సల్ టెంట్సు నెదర్లాండు చెందిన శ్రీ యం. బ్లాక్ ల్యాండ్, హైద్రాబాద్ చీఫ్ ఇంజనీర్ ఆఫీసుకు చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కనకాచలం హనవాలు, తదితర ప్రాంతాలు దర్శించారు.

ఈ నిధులతోపాటు 60 ఎకరాల భూమికి రు. 9 లక్షలు. ప్రయోగశాల పరికరాలు రు. 2,60,154. విద్యుచ్ఛక్తి రు. 13,50,000 ధర లలో 10 శాతం హెచ్చు తగ్గుంకుగాను రు. 55,80,000. సూపర్‌విజను ఛార్జీలు రు. 41,85,000, చిన్న తరహా తనిఖీకిగాను రు. 41,85,000 టూల్స్, ప్లాంట్లు రు. 5,58,000. నిబ్బంది గృహాలు, గోదాములకు రు. 9 లక్షలు, రాకపోకలకు రు. 2,81,850 మొత్తం రు. 7,41,16,144 ఖర్చు చేయడం జరుగుతుందని శ్రీ గోవిందరెడ్డి తెలిపారు.

మొదటి రెండు జోనుల్లో హాల్వి. 18 గ్రామాలకు, అర్లబండ తదితర 4 గ్రామాలకు తుంగభద్రా నది నుంచి నీరు గ్రహించి, గుడికందాలి, వల్లూరు గ్రామాలలో సమ్మర్ స్టోరేజి ట్యాంకులు నిర్మించడం జరుగుతుంది. ఈ ట్యాంకులలో నిలువచేసిన నీరు 2001 సంవత్సరంలో 43,631, 2011 సంవత్సరంలో 52,999 జనాభాకు నీరు సరఫరా చేస్తుంది. దాదాపు 21,43,000 లీటర్ల నీరు అందించడం జరుగుతుంది.

మూడవజోనులోని హనవాలు, పరిసర 7 గ్రామాలకు టి. బి. యల్. యల్. పి. నుండి నీటితో 2001 సంవత్సరంకు 20,047 జనాభాకు 10,02,350 లీటర్ల నీరు, 2011 సంవత్సరానికి 24353 జనాభాకు 12,02,820లీటర్ల నీరు అందచేస్తుంది.

నాల్గవ జోనులోని పాతనూరు,పరిసర 7 గ్రామాలకు తుంగభద్రానీరు2001 సంవత్సరానికి 53,131 జనాభాకు 26,56,550లీటర్లు. 2011 సంవత్సరానికి 64,542 జనాభాకు 32,27,100 లీటర్లనీరు సరఫరా చేయడం జరుగుతుంది.

ఐదవ జోనులోని కలువదేవకుంట, చుట్టుమట్టు7గ్రామాలకు 2001సంవత్సరానికి 19,316 జనాభాకు 9,65,800 లీటర్లు, 2011 సంవత్సరానికి 23,464 జనాభాకు 11,73,200 లీటర్లు నీరు సరఫరా చేయడం జరుగుతుంది.

ఆరవజోనులోని చిన్నకొత్తిరికి,మరో 5 గ్రామాలకు తుంగభద్రానది నుండి 2001 సంవత్సరానికి 19,316 జనాభాకు 9,65,800 లీటర్లు, 2011 సంవత్సరానికి 23,464 జనాభాకు 11,73,200 లీటర్ల నీరు సరఫరా అవుతుంది.

ఇదేగాక ఉరుకుంద ప్రాంతంలో చాలినన్ని గొట్టపు బావులు లేవని. పుణ్యక్షేత్రానికి వచ్చే వారికి త్రాగునీటి సహాయం చేయుటకు ఉరుకుంద గ్రామాన్ని కూడ నెదర్లాండు పథకంలో చేర్చుటకు అధికారులు అంగీకరించారు. ఈ పథకం త్వరలోనే అమలుచేయడం జరుగుతుందని పంచాయతీ రాజ్ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ గోవిందరెడ్డి తెలిపారు. (కం)

"మా ఇంటి మహారాజు" లో కృష్ణంరాజు - వేలు

"మా ఇంటి మహారాజు" చిత్ర నిర్మాణం పూర్తి!

సుప్రసిద్ధ నిర్మాణసంస్థ గోపీకృష్ణా పతాకంపై నిర్మితమవుతున్న కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నిర్మిస్తున్న "మాఇంటి మహారాజు" చిత్రం ఆగస్టు 18 వించి సెప్టెంబరు 12 వరకూ మద్రాసులోని రేతాహౌస్, చక్రహౌస్, జయభారతి హౌస్, పల్లవరం కొండ ల్లోనూ, ఎ.ఆర్.యస్.గార్డెన్స్, విజయా గార్డెన్స్, అరుణ స్టూడియోలలోనూ జరిగిన రెండవ షెడూల్‌లో చిత్రం

సినిమా వార్తలు

లోని మొత్తంపాటలతోపాటు షూటింగ్ భాగం మొత్తం పూర్తి అయింది.

"ఈశ్వరా.. పరమేశ్వరా
శంకరా... వయ్యంకరా
శంభోశివ శివశంకరా
పావన గంగా హరహరా
ఏవిటి నారేరం..
నాతో ఎందుకు ఈ వైరం
ఏవిటి నా దోషం...
నాపై ఎందుకు ఈ ద్వేషం"—

అంటూ సాగిన ఈ చక్కని పాటను కంచి ఆలయంలో సెప్టెంబరు 13,14 15 తేదీల్లో "మాఇంటి మహారాజు" గా టైటిల్ పాత్రను పోషిస్తున్న కథానాయకుడు కృష్ణంరాజు పైన సహజ నటి జయసుధపైన దర్శకుడు విజయబాపినీడు చిత్రీకరించారు.

హాయిగా సుఖ సంతోషాలతో సాగిపోతున్న ఓ చక్కని కుటుంబములోకి కొత్తవ్యక్తులు ప్రవేశిస్తే- ఆ వచ్చిన కొత్తవ్యక్తుల్ని అర్థంచేసుకొని పాతవాళ్ళు మసలుకోవాలి. లేదా పాతవాళ్ళ మనస్థత్వాల్ని అర్థంచేసుకొని ఆ కొత్తగా వచ్చిన వ్యక్తులు కలిసిపోవాలి. ఇలా కొత్తవాళ్ళు-పాతవాళ్ళు కలిసిపోవడానికి మధ్య కొంత టైంపడుతుంది. ఈ సమయంలో ఆ వ్యక్తుల మధ్య ఘర్షణ.. సంఘర్షణ తప్పదు. ఏది ఏమైనప్పటికీ ఈ కొత్తపాతం కలయికల మధ్య జరిగే సంఘటనలు ముఖ్యకథాంశంగా పూర్తి కుటుంబ కథా చిత్రంగా "మాఇంటి మహారాజు" చిత్రాన్ని తీర్చిదిద్దడం జరిగింది అని దర్శకులు విజయబాపినీడు వివరించారు.

"మాఇంటి మహారాజు" గా టైటిల్ పాత్రను కృష్ణంరాజు నిర్వహించిన ఈ చిత్రంలో సహజనటి జయసుధ ప్రధాన పాత్రధారిణి. రాజేష్-తుంపి; తులసీరాం-సంధ్య; కుతలేష సుధాకర్-పూర్ణిమ; నూతన్‌ప్రసాద్; కోట శ్రీనివాసరావు, చేలు, రాళ్ళపల్లి, సారధి, శ్రీ రాజ్, రమాప్రభ, నిర్మల ముఖ్యపాత్రల్ని పోషించారు.

గోపీకృష్ణా కంబైన్స్ పతాకావరూపుదిద్దుకున్న యీ చిత్రానికి మాటలు కాశీవిశ్వనాథ్; రచన సహకారం-బాబురావు; పాటలు- భువనచంద్ర; సంగీతం వాసురావు; ఛాయాగ్రహణం-మహీధర్; కళ-దిలీప్‌సింగ్; ఎడిటింగ్-డి.వెంకటరత్నం; ప్రొడక్షన్- జ్యోతిప్రసాద్ ముఖ్యసాంకేతికవర్గం.

సమర్పణ-కృష్ణంరాజు, నిర్మాత-యు.వి. సూర్యనారాయణరాజు, కథ-స్క్రీన్‌ప్లే, దర్శకత్వం- విజయబాపినీడు.

—శ్రీనివాస్

ఆదోనిలో జిల్లా సెషన్స్‌కోర్టుకై విజ్ఞప్తి

ఆదోని, సెప్టెంబరు 30: ఆదోనిలో జిల్లా సెషన్సు కోర్టు ఏర్పాటు చేయాలని ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. మహమ్మద్ ఇస్మాయిల్ విజ్ఞప్తి చేశారు. గతంలో పండిత ఉన్నతాధికారులకు ఎన్నో విజ్ఞప్తులు పంపడం జరిగిందని కేవలం రాజకీయ కారణాల వలన సెషన్సుకోర్టు ఏర్పాటు డాప్యమవుతూన్నట్లు ఆయన ఆరోపించారు. సెషన్సు కోర్టుకు కర్నూలు పోవాల్సి వుంటుంది. అందుకు కావలసిన సివిల్, క్రిమినల్, వివాహ, మోటారు కేసు లెన్నో ఆదోని డివిజను నుండి కర్నూలుకు పోవడం జరుగుతూంది.

జిల్లా సెషన్సుకోర్టుకు 1/3 కేసులు ఆదోని డివిజనువే. సాక్షులు కర్నూలు పోవాలన్న దూరాభారం, పైగా వ్యయ ప్రయాసలతో కూడిన పని, ఆదోనిలో జిల్లా సెషన్సు కోర్టు ఏర్పాటు చేయాలని శ్రీ కె.మహ్మద్ ఇస్మాయిల్ కోరారు.

యస్.సి, బి.సి.లకు చెందిన జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం రు. 400 ఉపకార వేతనం ఇస్తూంది. కులాల పేదతో కాక ఆర్థికంగా వెనుకబడినవారికందరికి ఉపకార వేతనం ఇవ్వాలని ఆయన కోరారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ (గవర్నమెంటు ప్లీడరు) పదవి ఒక్కొక్క వ్యక్తికి ఒక రుడ్డు ఇవ్వాలని. ఒకే వ్యక్తికి 2-3రుడ్డులు ఇవ్వడంకూడదని, అందరికి ఈ సౌకర్యం కలుగచేయాలని ఆయన కోరారు.

కర్నాటకలో బార్ అసోసియేషన్‌కు లాఆఫీసర్స్ తదితర. గ్రంథాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది. కాని ఆం. ప్ర. అలాంటిదిలేదు. ఇక్కడ కూడా జూనియర్ లాయర్సుకు సౌకర్యార్థం గ్రంథాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని ఆయన అన్నారు.

ఆదోని బార్‌అసోసియేషన్ భవనం వెంటనే రిపేరు చేయించాలని, కోర్టుకు సాక్ష్యం చెప్పేనిమిత్తం వచ్చిన వారికి కూర్చొనుటకు గదులు లేవని, కోర్టు ఆవరణలో త్రాగునీటి సౌకర్యంఏర్పాటు చేయాలని, ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. మహమ్మద్ ఇస్మాయిల్ విజ్ఞప్తి చేశారు.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

ఆదోని, పత్తికొండ ప్రభుత్వఆస్పత్రులలో ఈనెల 1 నుండి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరుగుతూంది. డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ వై. ఆంజనేరెడ్డి తెలిపాడు. ఇంత వరకు 185 శస్త్ర చికిత్సలు జరిగినట్లు, ఆదోనిలో 80, పత్తికొండలో 105 జరిగినట్లు ఆయన చెప్పాడు.

ఈ నెల 21 నుండి శిబిరం ప్రభుత్వ స్త్రీ- శిశువుల ఆస్పత్రికి మార్చుతూన్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మిగనూరు, ఆలూరు, గోనెగండ్ల యందు కూడా శిబిరాలు నిర్వహిస్తూన్నట్లు, హోళగొంద, మద్దికెరలో అక్టోబరు 1 నుండి శస్త్ర చికిత్సా శిబిరాలు నెలకొల్పుతూన్నట్లు ఆయన చెప్పారు. ప్రతి బుధవారం, శనివారాలు మద్దికెరలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వై. ఆంజనేరెడ్డి చెప్పారు.

ఉచిత దంత చికిత్స

ఆదోని రోటరీ క్లబ్ ఆధ్వర్యాన ఇటీవల రెండు రోజుల ఉచిత దంత చికిత్సా శిబిరం నిర్వహించడం జరిగింది. దంత సంబంధమైన 1101 కేసులు పరీక్షించి 765 మందికి చికిత్స చేయడం, 336 మందికి వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది. చికిత్సా శిబిరంకు ముందులు స్థానిక డ్రగ్గిస్టు అసోసియేషన్ ఉచితంగా ఇచ్చారు. హైద్రాబాదు దంత వైద్య కళాశాలకు చెందిన డాక్టర్ల బృందం శిబిరాన్ని నిర్వహించారు. (కం)

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డును ముఖ్యమంత్రి నుండి అందుకొంటున్న అనంతపురం జిల్లా కురుగుంట బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి. అమరావతి.

కరువు పరిస్థితిపై ప్రజా ఉద్యమం

అనంతపురం, సెప్టెంబరు 30: రాష్ట్ర సి.పి.ఐ. కార్యవర్గ సభ్యులు శ్రీ పి.కె. ఆదినారాయణరెడ్డి ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రామారావు పదే పదే నిజాయితీని గురించి చెబుతున్నప్పటికి, ఆయన ప్రభుత్వంలో నిజాయితీ లోపించిందని, రాష్ట్ర సమస్యలకు రాజకీయ రంగు పులిమి లాభపడేలాగున వ్యవహరిస్తున్నారని వివరించారు.

అనంతపురంజిల్లాను, గత మూడు నెలల వర్షపాతం ఆధారంగా కడపు జిల్లాగా ప్రకటించక పోవడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపు ప్రాంతాలను ఈ విధంగా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నందుకు నిరసనగా ఇతర పార్టీ నాయకులతో సంప్రతించి పెద్దఎత్తున ప్రజా ఉద్యమం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

శ్రీ రామారావుకు, ఆయన ప్రభుత్వానికి మొదటనుండి అండగా వున్న ఈ జిల్లా ఈ విధంగా నిర్లక్ష్యానికి గురికావడాన్ని ప్రజలు గమనించి ప్రభుత్వముపై తిరగబడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. (వి)

మహిళ నిర్బంధం ముగ్గురి అరెస్టు

గుత్తి, సెప్టెంబరు 30 పెద్దవడుగూరు మండలంలోని కోనాపురం గ్రామంలో బలిజ క్రిష్ణమూర్తి, బలిజ రంగయ్య; కొండమరాజు అను వారు సుశీలమ్మ అనే మహిళను ఒక ఇంటిలో అక్రమంగా నిర్బంధించారని పెద్దవడుగూరు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. గోవిందు తెలిపారు. సుశీలమ్మను ఒక ఇంటిలో పెట్టి తాళం వేసి నాలుగు గంటల పాటు నిర్బంధించారని ఆయన తెలిపారు.

పామిడి ప్రజా పరిషత్సులో ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న పామిడి మండల అధ్యక్షుడు శ్రీ వి. ఆంజనేయులుగౌడ్.

ఉపాధ్యాయులబదిలీలు: తె.దే. కార్యకర్తల నిరసన

నిడ్దిపేట, సెప్టెంబరు 30: నిడ్దిపేట డివిజన్ దుర్వాక మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం పర్యవేక్షించడానికి వచ్చిన మెదక్ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణకు, ఉపాధ్యాయుల బదిలీల విషయంలో అక్రమాలు జరిగాయని దుర్వాకమండల తె.దే. కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. బదిలీల విషయంలో వైస్ చైర్మన్ అవలంబించిన వైఖరివల్ల తె.దే. కార్యకర్తలు అంబటి రాములు, ఎస్. వెంకటేశ్వర్లు, బి. రాజేశ్వర్‌గౌడ్, మిడిదొడ్డి మండల తె.దే. కార్యకర్తలు సిద్దారెడ్డి, యాదవ రెడ్డి, రవీందర్‌రావు నిరసన తెలిపారు.

బదిలీల విషయంలో తమకు కొందరు తప్పుడు సమాచారం అందించారని, జిల్లాలోని 17 మండలాల ప్రజాపరిషత్ అధ్యక్షులకు, అధికారులకు తాను సంతాయిషి నోటీసులు ఇచ్చానని వైస్ చైర్మన్ తెలిపారు. కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూడా సంజాయిషీ నోటీసులు ఇచ్చామని తెలిపారు.

సర్వీసు రికిస్టర్లను తనిఖీ చేసి బదిలీలలో జరిగిన అవకతవకలను సవరిస్తామని వైస్ చైర్మన్ హామీ ఇచ్చారు. (కం)

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* కె. సత్యనారాయణ—మద్రాసు
దశాశేషం వ్రాయలేదు. 1988 వరకు బుధ మహాదశ వుంటే ఆ తరువాత శేష మహాదశలో క్రమంగా జీవితంలో స్థిరత్వం ఏర్పడుతుంది.

* టి. వి. రాజేశ్వరి—అనంతపురం
1987 సెప్టెంబరు 11 నుండి 1991 జనవరి 11 వరకు గల శుక్ర మహాదశా క్రాంతరంలో వివాహ సూచన.

* కేదారిశెట్టి వెంకట సత్యనారాయణ—నరసీపట్టణం
1) 1988 మార్చి 9 నుండి గురు మహాదశారంభం. ఈ దశలో స్వతంత్ర వృత్తిని అవలంబించి కృషి చేయవచ్చు. ఆర్థికంగా కలసివస్తుంది.
2) ఆరోగ్యం బాగుపడుతుంది.

* ఎ. సత్యనారాయణ—ఏలూరు
1987 జూన్ 27 నుండి రాహు మహాదశా బుధాంతరం మంచిదికాదు. కార్య విఘ్నాలు-నష్టాలు. 1999 ఫిబ్రవరి 3 నుండి 1994 ఫిబ్రవరి 3 వరకు గల శుక్రాంతరం ఇబ్బంది ఏర్పడవచ్చు.

* కె. వి. చల్లయ్య—ఏలూరు
ఇంతవరకు రాకపోతే 1988లోగా తిరిగి ప్రభుత్వోద్యోగం రావచ్చును.

* అశ్వని—మచిలీపట్నం
గ్రహాలు దశాశేషం వ్రాయలేదు. అశ్వనీ నక్షత్రానుసారం 1988-89 సంవత్సరాలు బాగుంటాయి.

* చేబ్రోలు రమేష్‌బాబు—ఒంగోలు
గ్రహాలు-దశాశేషం వ్రాయలేదు. నామ నక్షత్రానుసారం 1988 నుండి బాగుంటుంది.

* కాళ్ళకూరి సాంబశివరావు—హైదరాబాదు
శని మహాదశ మిశ్రమంగా ఉంటుంది. బుధ మహాదశ యోగిస్తుంది.

* పరిమి సుబ్రహ్మణ్యశాస్త్రి—నందిగామ
జీవితంలో రాహుదశ మిశ్రమంగాను, గురు - శని దశలు బాగాను ఉంటాయి. దశాశేషం వ్రాయలేదు.

* కె. సౌందరంగారావు—కైకలూరు
వంశానవలోకం అధికంగా వుంది. జన్మత్ర జాతకం అనుకూలిస్తే 1989-90 జూలై మధ్యగల రవి దశా శుక్రాంతరంలో కలుగవచ్చు.

* కె. మాధవి—విజయవాడ
1988 జూలై 21 వరకు గల రాహుమహాదశా రాహ్వంతరం దాటితే 1990 డిశంబరు 15 నుండి వచ్చు శన్యంతరంలో వివాహ సూచన.

* వ్రతాప వెంకట సుబ్బారావు—రాంబొట్లపాలెం
అష్టగ్రహకూటమి వెళ్ళివరకువాత వుట్టాడు. ఉద్యోగం వచ్చుట తేలిక కాకపోయినా పోవుటమాత్రం తేలికే. ప్రస్తుతం శని దశాంతంలో ఉంటే ఆశవదరాదు.

దైవజ్ఞరత్న
—తాయ్యేటి భానుమూర్తి

గమనిక: తమకు తెలిసిన జాతక చక్రాలు వేరే కాగితంపైవేసి నక్షత్రం, గ్రహాలు, గ్రహ దశాశేషం, జననకాల వివరాలు వ్రాసి ఒక ప్రశ్నగం చక్రిక కూపను జతచేసి పంపాలి. కూపనులేని ప్రశ్నలు అంగీకరించబడవు. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురించబడుతాయి.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. ఆశ్వయుజ మాస శు. నవమి గురువారం.

1987 వ సం. అక్టోబరు 1: గురువారం. శు. నవమి రా :12-47 పూర్వాషాడ : వ. 3-11, వర్జ్యం : రా. : 10-37 మొ॥ 12-06వరకు.

1987వ సం. అక్టోబరు 2: శుక్రవారం శు.దశమి: రా. 10-17, ఉత్తరాషాడ : వ. 1.30 వర్జ్యం: సా. 5-12 మొదలు 6-41 వరకు.

1-10-1987 గురువారం
శక సం.1909-ఆశ్వయుజం-9

మేషం: వ్యాపారరీత్యా మేలైన దినం. మాటకు గౌరవం అధికమవుతుంది. వస్తు వాహన సౌకర్యతకు అనుకూలం. రాజకీయవాదులకు సమయం గాదు.

వృషభం: నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. కొందరకు అధిక ఆదాయం ఉంటుంది. పనుకు విలువ పెరుగుతుంది. సుఖ కాంక్షలకు అవకాశం.

మిధునం: రాజకీయవాదులకు మేలైన దినం. మాటకు విలువ పెరుగుతుంది. అనుకూల మిత్రులు చేరుతారు ఉద్యోగం చేసికొనేవారికి అనుకూలం. అధిక వ్యయం కూడా చెప్పవలసిన దినం. గ్రహించాలి.

కర్కాటకం: మాటకు గౌరవం చేకూరుతుంది. విద్యా విషయంగా పెంపు చేకూరుతుంది. విశిష్ట వ్యవహారాలందు మీకే అనుకూలం. పరిచితుల వలన ఏదో మేలు చేకూరుతుంది.

సింహం: స్థితి గతులందు పెంపు చేకూరుతుంది. రాజకీయవాదులకు మేలు గాదు. కుల కార్యాచరణమునకు అనుకూలం. ఆదాయమున్నది. ఆరోగ్యాభివృద్ధి, ఆత్మీయులతో తగాదాలురావచ్చు జాగ్రత్త!

కన్య: అనుకూల సమయం. అధిక ఆదాయం గల దినం. కళా రంగానుభవం గలవారికి మేలున్నది. గ్రహించాలి. పద గౌరవం, పత్రికా గౌరవమున్నది.

తుల: విద్యాపేత్తల సహాయమున్నది బుద్ధిమంతుల స్నేహం. కార్యానుకూలం ఆదాయమందు అభివృద్ధిగల సమయం. గ్రహించాలి.

వృశ్చికం: దినమంతా శ్రమింపవలసి వస్తుంది. స్థితి గతులందు మేలున్నది. అన్ని రంగాలలో మేలున్నది. ఉత్తరాం మూలంగా అనేక విషయాలు గ్రహిస్తాడు.

ధనుస్సు: రాజకీయంగాఅనుకూలం కొందరు అశాంతిని వాహనం పనకూడుకోగలుగుతారు. తగాదాలురాకుండా అధిక వ్యయం కాకుండా చూచుకోండి

మకరం: మేలైన దినం. వ్యాపారానుకూలత గల సమయం, చిత్ర రంగానుభవం గలవారికి అనుకూలం. కొందరకు నూతన గృహం నిర్మించే స్థితి యందు నిమగ్నులవుతారు.

కుంభం: రాజకీయవాదులకు మేలైన దినం. స్

ఇందిర సంస్మరణ : అన్నదానాలు

గుంటూరు, సెప్టెంబరు30: గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి దొడ్డపనేని ఇందిర పెదకర్మ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెసు కమిటీ ఏలుపు మేరకు జిల్లా అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య నేతృత్వంలో జిల్లాలోని అన్ని పట్టణాలలోనూ మండల కేంద్రాలలోనూ పెద్దఎత్తున అన్నదానాలు, సంతాపసభలు జరిగాయి.

తెనాలి తాలూకాలో అన్నిగ్రామాలలో దాదాపు ఈ కార్యక్రమాలు జరిగాయి. వేలాది ప్రజలు నివాళులర్పించారు. కేంద్ర మంత్రి ఎ.వి.నా అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు విజయవాడ నుండి తెనాలి మీదుగా కారులో నేటి మధ్యాహ్నానికి యడ్లపాడు చేరుకున్నారు.

మాజీ మంత్రులు శ్రీయుతులు తె.రోశయ్య, యడ్లపాటి వెంకట్రావు, సన్నపనేని రాజకుమారి, పార్లమెంటు సభ్యులు శ్రీ రాయపాటి సాంబశివరావు, పి.సి.సి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎం. వి. కృష్ణారావు మున్సిపల్ చైర్మన్ శ్రీరాని రవీంద్రనాథ్ కాసనసభ్యులు శ్రీయుతులు అంపాటి ధర్మారావు, చదలవాడ జయరాంబాబు, సోమేపల్లిసాంబయ్య, తన్నుమూరిదేవిరావు, విజయవాడ నిటీకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ టి. ఎస్. రాజు, విజయవాడకు చెందిన 8 మంది కార్పొరేటర్లు శ్రీ జలగం వెంట ఉన్నారు.

శ్రీ జలగం, ఇందిర స్వగృహానికి వెళ్ళి ఆమె భర్త ప్రసాద్, కుమార్తెలు సాంబ్యా కుమార్తెలిద్దరిని పరామర్శించి, ఓదార్చారు.

శ్రీ జలగం కంటినుండి కొంతసేపు కన్నీరు ధారగా కారినది.

శ్రీ రాజీవ్‌గాంధీ ఇందిర మృతివార్త విని ఎంతో బాధపడ్డారని పరిచయమైన కొద్దిరోజులలోనే ఆమెను ఎంతో అభిమానించారని, శ్రీ జలగం అన్నారు.

జిల్లాపరిషత్ ఎన్నికలలో ఇందిర సమక్షం చూపక పోయినా నచ్చచెప్పి ఒప్పించామని శ్రీ జలగం అన్నారు.

ఆ తరువాత జలగం ఇందిర సమాధి వద్దకు వెళ్ళి పుష్పమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీయుతులు తె.రోశయ్య అంపాటి ధర్మారావు, అడుసుమిల్లి చలపతిరావు కూడా శ్రద్ధాంజలి ఘటించారు.

తరువాత ఇందిర కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని భోజనం చేశారు.

వేం పంఖ్యలో ప్రజలుఅన్నదానంలో పాల్గొన్నారు.

బ్రహ్మాండమైన షామియానాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. శ్రీ జలగం వెంగళరావు కొలకలూరు తదితర గ్రామాలలో జరిగిన అన్నదానాలను పర్యవేక్షించారు.

గుంటూరులో మున్సిపల్‌చైర్మన్ శ్రీ ప్రభుదాస్ నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఈశ్వరరావు కార్యదర్శి శ్రీ దోళ్ళ సుబ్బారావు కాసనసభ్యులు శ్రీ జయరాంబాబు, శ్రీ ఆని, సేవాదళ్ జిల్లాకన్వీనర్ శ్రీమతి వాసరమ్మ పలువురు ఆధ్వర్యంలో అన్నదానాలు జరిగాయి.

నేడు పరిఅయిన పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయలేదని పలువురు కాంగ్రెసు నాయకులు ఆరోపించారు. (ని)

శ్రీనగర్ హోటల్లో పెద్ద అగ్నిప్రమాదం

శ్రీనగర్, సెప్టెంబరు 30 : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దాల్ సరస్సు తీరాన గల ఒక అయిదు నక్షత్రాల హోటల్లో నేడు అగ్నిప్రమాదం సంభవించి రెండు కోట్ల రూపాయలకు పైగా అస్తి నష్టం సంభవించింది.

సబ్సిడీ బియ్యం

(1 వ పేజీ తరువాయి)

టం ఎండ మావులను చూసి ఆశ పడటం లాటిదని అధికారులు చెప్పారు. గుడ్డి కన్నా మెల్ల మేలు అన్నరీతిలో గోదావరి డెల్టాక్రింద పంట పరిస్థితి యిప్పటి వరకయితే ఆశాజనకంగానే వుందని ఈ పంట దిగుబడిని బట్టి బియ్యం నేకరణ లక్ష్యం అధారపడి వుంటుందని వారు చెప్పారు.

ఈఏడాదికొత్తగాధాన్యంమద్దతుధరను పెంచడం మూలాన బియ్యం సబ్సిడీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే సొమ్ము సుమారు ఐదున్నర కోట్లకు పెరిగే అవకాశం లేకపోలేదని కూడ వారు చెప్పారు.

87-88 ఆర్థిక సంవత్సరానికి బియ్యం సబ్సిడీకి రు.190 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. అది సుమారు 196 కోట్లకు పెరుగు తుందని భావిస్తున్నారు.

1972లో చిత్రకల్పన "వారి" "అందాలరాముడు" చిత్రంలో నటస్వామాట్ అక్కినేని నాగేశ్వరరావు కుమారి అత నాయకా నాయికలుగా నటించిన "చిత్రకల్పన" వారి "అందాలరాముడు" చిత్రంలో ఒక పూర్తి పాటను (రజనిచేసే విదము తెలియండి ! జనులారా ! మీరు !) శ్రీ రామకృష్ణ బృందం పాడగా చిత్రీకరించారు. మొట్టమొదట్లో మొండపుంకర గ్రామానికి చెందిన శ్రీ తరిగిపిడి రామారావువల్లు (శరీరం) హావాం అయ్యేలా రెల్పు నటు సుమారు అరుగురు సభ్యులతో కూడిన హార్మోనియం, ఢోలక్, క్లారినెట్ వాయిద్యాలు వగైరా ఒక సంగీత దర్శకుడికి లోబడి ధ్వనిస్తూ వుంటాయి.

ప్రత్యేక సందర్భాల్లో ముఖ్యంగా ఉత్సవాలు, జాగరణలు వగైరా సందర్భాల్లో రాత్రంతా ఈ కోలాటం చేస్తుంటారు.

కేదార్లంకలో కోలాటం

సమీపంలోని కేదార్లంక గ్రామంలో అదే గ్రామానికి చెందిన శ్రీ దాల సూరశీకృష్ణ కోలాటసమాజం వారిచే ఇటీవల చూపదక్కని కోలాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ పోలిశెట్టి బ్రహ్మయ్య నాయకత్వం వహించారు. శ్రీ దాసరి సూర్యనారాయణ మాష్టారు సంగీత దర్శకత్వం నిర్వహించారు. 1972 లో నటస్వామాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, కుమారి అత నాయకా నాయికలుగా నటించిన "చిత్రకల్పన" వారి "అందాలరాముడు" చిత్రంలో ఒక పూర్తి పాటను (రజనిచేసే విదము తెలియండి ! జనులారా ! మీరు !) శ్రీ రామకృష్ణ బృందం పాడగా చిత్రీకరించారు.

మొట్టమొదట్లో మొండపుంకర గ్రామానికి చెందిన శ్రీ తరిగిపిడి రామారావువల్లు (శరీరం) హావాం అయ్యేలా రెల్పు

ఇటీవల కేదార్లంకలో శ్రీ దాలమురళీ కృష్ణ కోలాట సమాజం వారు కేదార్లంక గ్రామంలో కోలాట విన్యాసం జరిపి నప్పటి చిత్రం. ఈ బృందానికి శ్రీ పోలిశెట్టి బ్రహ్మయ్య, శ్రీదాసరి సూర్యనారాయణ సంయుక్త సారథులుగా వ్యవహరించారు.

జరుగు.

శ్రీ పోలిశెట్టి, శ్రీ దాసరిల సంయుక్త సారథ్యంలో 40మంది కోలాట కారులు మొదట అక్కెస్ట్రా సభ్యులు మొత్తం 46మందితో కూడిన "కోలాటబృందం" సుమారు 3గంటల సమయం పలురకాలుగా కోలాటవిన్యాసం ప్రదర్శించిరి.

దాదాపు అర్ధశతాబ్దంగా కేదార్లంక ఒక ప్రత్యేకతగాను మరియు వంశపారంపర్యంగాను "కోలాటం" జీవిస్తూ వస్తున్నది. సహజంగానే వచ్చే ఒడిదుడుకులు ఎదుర్కొంటూ... దాదాపుకనుమరుగైన ఈ "కోలాట విన్యాసం" కేదార్లంక గ్రామంలో మాత్రం వేటికి నిలిచి వుండటం విశేషమే. జిల్లాలో ఒకటి రెండు బోట్ల షికారుసంఘాలున్నప్పటికి కోలాట బృందం ఇది ఒక్కటే.

ఈ కోలాట కార్యక్రమమును (గురువు) ఈ కళను నేర్పారు. తరువాత కేళనపల్లి గ్రామానికి చెందిన శ్రీ కె. రంగారావు దీనిని శిక్షణ ద్వారా అభివృద్ధిలోనికి తెచ్చారు. ఆపైన గ్రామపెద్దలు శ్రీ అన్నం సేషారావు, శ్రీ అన్నం కృష్ణమూర్తి, శ్రీఅన్నం సత్యనారాయణ శ్రీ సాదా స్వామినాయుడు మరియు శ్రీ పోలిశెట్టి బ్రాహ్మయ్య, శ్రీదాసరి సూర్యనారాయణ మేస్టారు ఉభయులు కోలాటం పట్ల ఎంతో కృషిచేసారు .... చేస్తున్నారు.

సుమారు 40 మంది కోలాటకారులు ఒక వలయం వలె గుండ్రంగా నిలబడి వుంటారు. సుమారు ఒకఅడుగు పొడవు వున్న రెండు కర్రముక్కలను రెండు చేతులలో రెండూ పట్టుకొని.... ఈ వలయం మధ్యలో నున్న నాయకుని సంజ్ఞల అజ్ఞానుసారం ఆపాటకు వంత (కోరస్) పాడుతూ, గెంతుతూ, కర్రలను ప్రక్క వారికర్రలతో క్రమబద్ధంగా తీడుగుతూ లయబద్ధంగా తిడుగుతూ వుంటారు. ఒక్కోసారి రెండు వలయాలుగా ఏర్పడుతుంటారు.

అలా ఈ బృందం జరిపే కోలాటము వేయవాడు చేసే కోలాటం చూపడలను విశేషంగా ఆకట్టుకుంటుంది.

కోలాట కారులందరూ విధిగా ఆకట్టుకొని నిక్కరు, తెల్ల దుస్తులు మరియు నెడలో ఎర్రటి చిన్నపుమాలు కట్టుకొని మూడు వర్ణాలలో జాతీయతా భావాన్ని గుర్తుచేస్తుంటారు.

శ్రీరామ విలాసం, కాళీయమర్దన, జలక్రీడలు, గోపికల బృందావనం, దొమ్మరి కోపు, దేశమాత ఇత్యాదిగాగల 35 వరకు విలాసాలను వీరు చెప్తుంటారు. వాటిలో "శంకర తనయాశరణం చేసేది" వంటి భక్తిపాటలు, "లంకా పట్నం చూడవోయి" వంటి పురాణగాథలు, "భరతమాతకు జేజేలు" వంటి దేశభక్తి గీతాలు కూడ వీనులవిందుగా కనుల పండువుగా కోలాటంచేస్తుంటారు.

ప్రస్తుతం దీనిని కొత్తపేట రాయితాకళాకారుల సంఘంనకు అనుబంధం చేసి ప్రభుత్వ సహాయం, ప్రోత్సాహం కొరకు ఎదురు చూస్తున్నారు.

— శేషవతారం

పంథిక్ కమిటి సూచన పరిశీలన

అమృతసర్, సెప్టెంబరు 30 : అకాలర్తక్ కొత్తఅధ్యక్షుని నియమించడంకోసం వర్సిటీ బల్సును ఏర్పాటు చేయాలని పంథిక్‌కమిటి యిచ్చిన పిలుపును నలుగురు నిక్కు ప్రధాన పూజారులు పరిశీలిస్తున్నారు.

పంథిక్ కమిటి 15 అరోపణలు గల పత్రాన్ని అకాలర్తక్ తాత్కాలిక అధ్యక్షుడు ప్రొఫెసర్ దర్శన్‌సింగ్‌కు మంగళవారం నాడు పంపింది.

ఈ చార్జిషీటు గురించి ప్రధాన పూజారులు జ్ఞానీ జస్వంత్‌సింగ్, జ్ఞానీ కర్నైల్ సింగ్‌లను ప్రశ్నించగా దీనిని పరిశీలిస్తున్నామని తెలిపారు.

అయితే కాదు గైకానబోయి చర్య ఏమిటో చెప్పడానికి వారునిరాకరించారు.

ఉగ్రవాదులకు ప్రొఫెసర్ దర్శన్‌సింగ్‌కు మధ్య సంఘర్షణ దృష్ట్యా వీడ చర్య తీసుకోవలసి వుంటుందని ప్రధాన పూజారుల సన్నిహిత వర్గాలవారు అంటున్నారు.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము మండల అటవీ శాఖాధికారి వారి కార్యాలయము, రాజమండ్రి టెండరు షరతులు

1) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి లాగింగు డివిజన్ నెం.2 కార్యాలయమునకు సంబంధించిన దీనితో జతపర్చబడిన షెడ్యూలులో తెలియచేయబడిన పనులు ఈ దిగువ నుదహరించిన, షరతులకు లోబడి పనిచేయుటకుసీలువేయబడిన టెండరులు కోరబడుచున్నవి.

1) టెండర్లు నిర్ణయించిన ఫారములలోనే యుండవలెను.

2) ప్రతి టెండరులోను 2,000/-రూ.లు. విలువైన డిమాండ్ డ్రాఫ్టు, రాజమండ్రి, యిస్సీనుపేట స్టేట్‌బ్యాంక్ మీద డివిజనల్ ఆఫీసర్ లాగింగు డివిజను వారిపేరు మీద సంపాదించవలయును. సదరు ఇ.ఎమ్.డి. సొమ్మునకు ఆమోదము పొందిన టెండరుయొక్క సెక్యూరిటీ డిపాజిట్‌గా మార్చి, సదరు పనులు పూర్తియైన పిదప విరుదల చేయబడును. ఆమోదము పొందని కాంట్రాక్టుల విషయములో దరావతు సొమ్ము వాపసు చేయబడును.

3) కాంట్రాక్టు పనులు నిర్ణీత సమయంలోను సక్రమముగా పూర్తిచేయవలెను.

4) టెండరుదారు ఒకవేళ అదాయపుపన్ను కట్టవలసివచ్చిన యెడల రూల్సుప్రకారం అదాయంపన్ను చెల్లింపుల నుండి మినహాయింపబడును.

5) ఒకవేళ ఏమయినను పనులు మార్చవలసివచ్చిన యెడల డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు వారి యొక్క నిర్ణయముపై జరుగును.

6) టెండరుదారు టెండరు పనులను షెడ్యూలులోపల FSRలో పొందుపరచబడిన ప్రకారం డిపెండరు 87 లోపున పూర్తిచేయవలెను. ఎట్టి పరిస్థితిలోను, కాలపరిమితి పొడిగించబడదు.

7) ప్రతిపని నిర్ణీతమైన షరతులకు లోబడి చేయుటకు రేటును తెలుపవలెను.

8) ఆమోదము పొందిన టెండరుదారు నిర్ణీత సమయంలో పనిచేయలేకపోయిన యెడల అతడి టెండరును రద్దు చేయుటకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుకు అధికారం కలదు. మరియు డి.యఫ్.ఒ. గారు ఆ పనులను చేయుటకు తగిన పద్ధతులనవలంబించి పూర్తి చేయుటకు ఒకవేళ పనిచేయించుటకు టెండరులో రేటునుమించినయెడల లేక సొమ్ము జర్పాయినయెడల ఆ సొమ్మును, ఆ టెండరు దారునుండి వసూలు చేయుటకు మండల అటవీ శాఖాధికారికి అధికారం కలదు.

9. టెండరుదారు షెడ్యూలులోనూచించబడినవిధానములో పనిచేయుచున్నది. లేదని తనిఖీ చేయుటకు మండల అటవీశాఖాధికారి వారికిగాని,వారి అనుమతి పొందిన వారికిగాని అధికారము కలదు.

10. పని పూర్తయిన పిదప రేంజుదల నుండి సర్టిఫికేట్లు తెచ్చిన మీదట పూర్తయినటువంటి పనులకు సొమ్ము స్టేట్‌బ్యాంక్, ఇస్సీనుపేట చెక్కుల ద్వారా చెల్లింపులు జరుగును.

11. సీలువేయబడిన టెండర్లు మండల అటవీశాఖాధికారి, లాగింగు డివిజన్-2, (ప్రభుత్వ అర్ట్సు కాలేజి ఎదురుగా) రాజమండ్రికి రిజిస్టరుపోస్టు ద్వారా తి. 9-10-1987 తారీఖున 2.30 గంటల లోపుగా అందునట్లు పంపవలెను.

మరియు టెండర్లు అదేరోజున సాయంకాలము 4-00 గంటల ప్రాంతములో హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

12. ఏ కారణముచేతనయిననూ పని, నిర్ణీతసమయములో పూర్తి చేయలేని యెడలగానీ, సంతృప్తికరంగా చేయని పక్షములో టెండరును రద్దుపరిచి, సెక్యూరిటి డిపాజిట్ సొమ్ము ప్రభుత్వమునకు దాఖలుపర్చుట వలన టెండరు దారుయొక్క నష్టముపై అధికసొమ్ము అయిన యెడల అధికసొమ్ము రాబట్టబడును.

13. టెండరును నిలుపుటకుగాను, రద్దుపర్చుటకుగాను, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు అధికారం కలదు.

14. టెండరు విషయంలో ఏ విధమయిన తగవులు వచ్చిననూ డి. ఎఫ్. ఓ. లాగింగు డివిజన్ వారిదే తుది నిర్ణయము.

15. టెండరును ఏ కారణము చూపకుండా అనుమతించుటకుగాని, తిరస్కరించుటకుగాని డి. యఫ్. ఒ. లాగింగు డివిజన్-2, రాజమండ్రి వారికి అధికారం కలదు.

16. ఈ టెండరు నోటీసు షరతులు మరియు షెడ్యూలులో పేర్కొన్న అన్ని విషయములు అగ్రిమెంటుగా పనిచేయును.

NAME OF THE SCHEDULE

Sl. No.	Teak Plantation 2m x 2m	Kadu-muru	Burada-mamidi
1.	Ist clear cutting of coppice growth	—	3.4 ha.
2.	Ist circular weeding	—	3.4 h.a
3.	Replacement of casual-ties	—	5.6 ha.
4.	II nd patch weeding	47.5ha	5.6 ha.
5.	IInd clear cutting of coppice growth	47.5ha	5.6 ha.
6.	Soil working to a depth of 10 cms.	47.5ha	5.6 ha.
	Misc. Plantation 4m x 4m		
1.	Cutting & collection of bamboo	—	1.4 ha.
2.	Alignment & stacking	—	1.4 ha.
3.	Digging 30cms cube pits	—	1 4 ha.
4.	Sterilisation of pits	16 5ha	1.4 ha.
5.	Transport of bag plants	—	1.4 ha.
6.	Planting of bag plants	—	1.4 ha.
7.	Ist strip weeding	16.5ha	1.4 ha.
8.	Deep Soil weeding	—	1 4 ha.
9.	IInd strip weeding	16 5ha	1 4 ha
10.	Formation sector lines	2600Rmt	500Rmt.
11.	Formation of Inspection paths	2200Rmt.	1500Rmt.

Sd/- A. A. Ramarao choudary.
Divisional Forest officer,
Logging Division. II
Rajahmundry.

తెలుగు సమాచారం: RONo.3309/ప్ర.వి./సి2/87/తేది: 28-9-87

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

టెండరు నోటీసు

తిరుమల, శ్రీవారి పోటు విభాగానికి (వంటశాల) ఈ దిగువ చూపబడిన స్టెయిన్‌లెస్ స్టీలు పాత్ర సామాను కొరకు సీలు టెండర్లు ఈ దిగువ సంతకం దారునికి 20-10-1987 సా. 3.00 గంటలలోగా అందునట్లు కోరబడుచున్నవి. కావలసిన సామాగ్రియొక్క వివరములు టెండరుఫారములో యివ్వబడును. టెండరు దాఖ్ళు తిరుమలలోని శ్రీవారి ఆలయ సేక్రాస్ వారి కార్యాలయంలో వుంచబడినది.

1. స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు గంప సమూనాలో, అడుగుభాగంలో రంధ్రాలతో, 18 గేజి ఎస్.ఎస్ షీట్‌లో (నేంషీటు) తయారుచేసి వుంచాలి. 50నెంబర్లు
2. స్టెయిన్‌లెస్ స్టీలు ప్రమ్ములు (30 లేబరెపానిటి) 18 గేజి ఎస్ఎస్ షీటులో (నేంం షీటు)తయారు చేసి వుంచాలి. 50నెంబర్లు
3. స్టెయిన్‌లెస్‌స్టీలు కొలత పాత్రలు, 3½ లేజి మరియు 2½లి లెపానిటిగలవి. 18గేజి ఎస్.ఎస్. షీటులో తయారు చేసి వుంచాలి. (నేంషీటు) ఒక్కొక్క సైజులో 6 నెంబర్లు

టెండర్లను అదే రోజు సా. 3.00 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.టి.డి. వారిచే గాని వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గాని తెరువబడును. టెండర్లు తమ రేట్లును నిర్ణీత పారాలో (దీనిని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పోటు సెక్షన్ శ్రీ టి.టి. తిరుమల నుంచి పొందవచ్చును.) సక్రమంగా సీలు చేసి, కవరుపైన "తిరుమల, శ్రీ తి.తి.ఆలయం పోటు సెక్షనుకు స్టెయిన్‌లెస్ స్టీలు సామాను సరఫరాకు" టెండర్లు అని వ్రాసి పంపాలి. టెండరు నిబంధనలను అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పోటు సెక్షన్, శ్రీ టి.టి. ఆలయం, తిరుమల నుండి ఆఫీసు పని వేళలలో పొందవచ్చును. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి.డి. తిరుపతి వారి పేర్న ధరావతుగా రు. 1000/-లకు డిమాండు డ్రాఫ్టును టెండరుతో జతపర్చాలి. అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పోటు సెక్షన్, శ్రీ టి.టి. ఆలయం, తిరుమల వారి సూచనల మేరకు, వారు యిచ్చే డిజైను ననుసరించి పాత్రలు తయారు చేయించాలి.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ROC No.53221/PR-4/Adv-81/87/dt.28.9-87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీ శాఖ

మండల అరణ్యాధికారి కార్యాలయము, కలప కార్యకలాపముల విభాగము, పాల్వంచ,

వేలం ప్రకటన

లేఖ నెం. 1184/హెచ్. 3/86, తేది : 20-9-1987.

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ క్రింద తెలుపబడిన చలపాయమును తి. 10-10-87 న ఉదయం 9-30 గంటలకు ప్రభుత్వ కలప అడితి, పాల్వంచ నందు మండలాధికారిచేగాని, వారిచే నియమితులైన మరి ఏవరి ద్వారా గాని వేలము వేయబడును.

1. పేకు కలప — 30 సి.యమ్.టి.
2. మాడుతాతి కలప — 200 సి.యమ్.టి.
3. పేకు వాసములు — 3013 నెంబర్లు
4. మాడుతాతి వాసములు — 63 నెంబర్లు

(సం) బి. ఎస్. గౌస్‌మొహియుద్దీన్,
మండల అరణ్యాధికారి,
లాగింగ్ డివిజను : పాల్వంచ.

తెలుగుసమాచారం:RO.No.3305/ప్ర.వి./సి2/87/తేది:27-9-87

విశాఖపట్నం-530 015.

Gram : Hind.Zinc. Tele : 7301-7309
Telex: 0495-243
Zinc Smelter P.O.

ఉపయోగించిన స్క్రాప్ సామగ్రి అమ్మకము

ఈ దిగువ తెలిపిన టెండరు పత్రాలు విక్రయించుటకు టెండరు నెంబరు, తెరచు గడువు తేదీ వ్రాసిన సీల్డు టెండర్లను మేనేజరు (మెటీరియల్స్-స్టోర్సు అండ్ పర్చేజ్) వారిచే కోరబడుచున్నవి.

Sl. No.	Tender No.	Description of Items	Quantity	EMD Rs.
1.	VZS/1/STS/IC/20(87)	Scrap Rubber items, Melliflex and PVC.	50 MT	1,000/-
2.	VZS/2/STS/IC/21(87)	Electrical Scrap such as Tube Lights, fittings and other Electrical Fittings.	10 MT	[illegible]
3.	VZS/3/STS/IC/22(87)	Scrap FRP Launders	10 MT	200/-
4.	VZS/4/STS/IC/23(87)	Scrap Rubber Lined M.S. Launders	100 MT	5,000/-
5.	VZS/5/STS/IC/24(87)	Scrap Tyres	125 Nos.	1,000/-
6.	VZS/6/STS/IC/25(87)	Cable Scrap	30 MT	5,000/-
7	VZS/7/STS/IC/26(87)	Condemned Gunny Bags, Polythelene HDPE Bags and Filter Cloth.	50 MT	500/-
8.	VZS/8/STS/IC/27(87)	Carter Pooler Flocar Diesel Forklifter without Engine.	1 No.	1,000/-
9.	VZS/9/STS/IC/28(87)	Carter Pooler Flocar Diesel Forklifter with Engine and Unused Spares.	4 No. & 101 Items	2,000/-
10.	VZS/10/STS/IC/29(87)	Unused Safety Shoes	482 Pairs.	300/-
11.	VZS/11/STS/IC/30(87)	Cast Steel Skelton Frame of Russian D.G.Set	1 No. (Weighing 8.880 MT)	3,000/-
12.	VZS/12/STS/IC/31(87)	Broken A.C.Sheets	23 MT	800/-

అమ్మకము యొక్క నియమ, నిబంధనలు :

1. పై తెలిపిన టెండరు ఏలా ఉన్నది అలా మరియు ఎటువంటి విద్యాదులు అంగీకరించని పద్ధతిలో విక్రయించబడును మరియు టెండరు అదివారం మినహా ఏ పనిరోజునైననూ మ.2-00 గం. నుండి సా. 4గం.ల మధ్యలో స్టోర్సులో తనిఖీచేసుకోవచ్చును.
2. టెండర్లను పార్టీ రెటరుహెడ్‌పై తేదీ 15-10-87 మ. 2.30 గంటల వరకు దాఖలు పర్చవచ్చును. టెండర్లు తేదీ 15-10-87 సా. 3.00 గంటలకు తెరువబడును. అలస్యమైన మరియు గడువు దాటిన టెండర్లు అంగీకరించబడవు.
3. పైతెలిపిన టెండరు పరిమాణము దామాషాగా యివ్వబడినవి మరియు తక్కువ పరిమాణమునకు ఎటువంటి పరిహారము యివ్వబడదు.
4. ప్రతి టెండరునకు పై తెలిపిన దరావతు సొమ్మును టెండరర్లు అందరూడిపాజిటు డ్రాఫ్టుద్వారాలేదా ఓవర్ మేనేజరు(ఫైనాన్స్)వారికి నగదుగా చెల్లించి, సదరు రసీదును టెండర్లకు జతపర్చవలెను. లేనిపక్షంలో వాటిని చెల్లుదాటు కానివిగా పరిగణించెదరు.
5. సీల్డు టెండర్లు మేనేజరు (మెటీరియల్స్- స్టోర్సు అండ్ పర్చేజ్) వారి చిరునామాకు, టెండరు నెంబరు, గడువు తేది. మరియు పై తెలిపిన సామాగ్రి వివరము కవరుపై స్పష్టముగా వ్రాయవలెను. పోస్టల్ బట్వాడలో టెండరు దాఖ్ళమెంట్లు వంచినవారు జరుగు ఆలస్యమునకు నష్టములకు హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ ఎట్టి బాధ్యత వహించదు.
6. టెండర్లు మేనేజరు (మెటీరియల్స్ - స్టోర్సు అండ్ పర్చేజ్) వారి కార్యాలయములో తేది 15-10-87 మ. 2-30 గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా. 3-00 గంటలకు తెరువబడును. టెండర్లు తెరచు సమయమున టెండరరు యొక్క అధికార ప్రతినిధులను మాత్రమే అనుమతించెదరు.
7. టెండరు తెరచురోజున అకాల వెలువరినిమైనను, ఆ మరుసటి పనిదినము టెండరు తెరచు రోజుగా పరిగణించబడును.
8. అమలులో వున్న రేటు నమోదుచేసి కోట్ చేసిన రేటుపై అమ్మకం పన్ను అదనంగా వసూలుచేయబడును.
9. తెరచిన తేది నుండి 2 మాసాలపాటు స్వీకరించిన ఆఫర్లు చెల్లుబాటులో వుండును.
10. ఏర్పడ్డుట, ఎన్నుకొనుట, స్టాకింగ్ మరియు కోయుట వంటివి అనుమతించబడవు.
11. షరతులలో కూడిన ఆఫర్లు నిరాకరించబడును.
12. ఏకారణము చూపకుండా ఏటెండరునైననూ లేదా అన్ని టెండర్లను పూర్తిగా లేక పాక్షికంగా లేదా సామాగ్రిని వివిధ టెండర్ల మధ్య విభజించి ఇచ్చు హక్కు కంపెనీ వారికి రిజర్వు చేసుకొనబడినది.

మేనేజరు (మెటీరియల్స్-ఎస్ & పి)

రేడియో

హైదరాబాద్

ఉదయం :
7-30 వందేమాతరం
7-35 హిందీ వార్తలు
7-45 ఉల్టా-పుల్టా
7-50 ఏఫీస్ ఇన్‌దిక్రాడ్
8-05 ఆంగ్ల వార్తలు
9-00 పెరిస్కూల్

మధ్యాహ్నం :
12-45 యు.జి.సి.
4-00 యు.జి.సి.

సాయంత్రం :
6-30 జానపద నృత్యం
6-55 మహిళా కార్యక్రమం
7-15 కుటుంబ సంక్షేమం
7-30 వార్తలు
7-40 తప్పు-ఒప్పు (సీరియల్)
8-10 చిత్రహారి
8-40 సమాదార్
9-00 మనోరంజన్
9-30 న్యూస్
9-50 ప్రశ్నమంచి
10-20 రష్యా ఉత్సవం
11-00 షోరేకి షతవది
15-15 న్యూస్ హెడ్ లైన్స్

మద్రాసు

7-30 ఉదయం ప్రసారాలు ఫిల్లిరిలే
12-45 యు.జి.సి
4-00 యు.జి.సి.

సాయంత్రం:
5-30 విదేశ్ హైలైట్స్
5-32 కన్నమిపూంగా
5-50 కొంజంనిల్లుంగల్
6-10 వయలం వజవం
6-30 ఉహాదువ్వవర్ ఉలగం
7-00 న్యూస్ (తమిళం)
7-03 నిలంది వలయ్
7-30 మెన్ అండ్ మేటర్
7-45 తిరాయ్ మలర్
8-15 యూత్ మెనోరమా
8-40 న్యూస్ (తమిళ్)
8-55 రేపటి ప్రసారాలు
8-58 జాతీయ కార్యక్రమాలు

ఇరకాటంలో పడిన గ్రామీణ క్రాంతి పథకం

వెంకటగిరి, సెప్టెంబరు 30 : తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ఎంతో పెద్ద ఎత్తున ప్రచారంచేసి మరీ ఆర్భాటంగా ప్రారంభించి తెలుగు గ్రామీణ క్రాంతిపథకం అమలుపర్చడం వచ్చేసరికి నీరుకారిపోవుటమేగాక అనేక అవకతవకలకు, నిధుల దుర్వినియోగమునకు దారితీసింది.

నెల్లూరు జిల్లాకు ప్రభుత్వం గ్రామీణ క్రాంతిపథకం కింద 4,69.00000 (నాలుగుకోట్ల అరవై తొమ్మిదిలక్షల రూపాయలు, మంజూరుచేసింది. దానిపై 30 శాతం పనులు పూర్తికాలేదని అనధికారికంగా తెలియవచ్చింది.

నెల్లూరుజిల్లాలో గ్రామీణక్రాంతిపథం క్రింద చేపట్టబడిన పనులలో చాలా అవకతవకలు, గిరిజనులలో నిధులు దుర్వినియోగం కావడినవనియుదీనితోపాటుపంటల రక్షణ పథకాలలోకూడా నిధులు దుర్వినియోగం కావడినవని ఆరోపణలు వెలుగులోనికి రావటం జరిగింది.

ముఖ్యమంత్రి శ్రీయన్.టి.రామారావు ఇటీవలనెల్లూరుజిల్లాపర్యటనసందర్భమున గ్రామీణ క్రాంతిపథకంలోను, పంటల పరిరక్షణ పథకంలోను పనులు సక్రమంగాను, సమగ్రంగా అంచనాలమేరకు చేయకుండా నిధులు దుర్వినియోగం కావడినవని ఆరోపణలు తన దృష్టికి తెచ్చినమీదట కోటమందంలో గ్రామీణ క్రాంతి పథకం క్రింద చేపట్టబడిన ఒక పనిలో అవకతవకలు వున్నవనే విషయాన్ని స్వయంగా తెలిసికొన్న క్రాంతి పథకం క్రింద చేపట్టబడిన పనులపైన ప్రభుత్వ నిధులకోసం ముడిపడివున్న అభివృద్ధి కార్యక్రమాలపై విచారణకు రాష్ట్ర విజిలెన్స్ విభాగం డైరెక్టరు జనరల్ నాయకత్వంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించటం జరిగింది.

గ్రామీణ క్రాంతిపథం పనులకు సంబంధించినరికార్డులను రాష్ట్రస్థాయి కమిటి (విజిలెన్సు అధికారులు) స్వాధీనం చేసుకొన్నారు. జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ శాఖలలో అవినీతిపై విచారణచేస్తున్న ఉన్నతస్థాయి అధికారులు సెలవులపై దూరప్రాంతాలకు పోయి వున్న సంబంధిత అధికారులను పిలిపించుకొని వారిని విచారించటం జరిగింది.

నెల్లూరుజిల్లాలో ఎండిపోతున్న పైర్లను కాపాడుటకు గ్రామీణ క్రాంతి పథకం నిధులను పంటల రక్షణ పథకం అనే పేరుతో మళ్ళించి 2805 పనులకు ఒకకోటి 58లక్షల 30వేల రూపాయలు ఖర్చుచేశారు. ఇందులోను 50 శాతము నిధులు దుర్వినియోగం కావడినవని గకంలో ఆరోపించబడింది.

చేపట్టబడిన పనులు సక్రమంగా, సమగ్రంగా అంచనాలమేరకు చేయకుండా కొన్ని సందర్భములో పనులే ప్రారంభించకుండా పూర్తిచేసినట్లు తమకున్న కాకిలేయ పలుకుబడి ఉపయోగించి అధికారులను నమ్మించి మోసగించినట్లు తెలుస్తున్నది. కుందుకోణాలు వెలుగులోకి వచ్చినా తమకున్న రాజకీయ పలుకుబడితో వాటిని నర్దుపాటు చేసుకొనగలమనే ధీమాతోను దృఢనిశ్చయంతో వుండినారట. కాని ముఖ్యమంత్రిగారిచే విచారణ కమిటి నియమింపబడటం ఇప్పుడు గ్రామీణ క్రాంతిపథం క్రింద పనులను చేపట్టిన వ్యక్తులు బిగుసుకొంటలో పడినారని తెలుస్తున్నది. (ని)

చీరాల కౌన్సిల్‌లో వాకౌట్

చీరాల, సెప్టెంబరు 30 : సక్రమంగా జీతాలు ఇవ్వనందుకు మున్సిపాలిటీకి నిధులు లేవని అపీసును కింద పడుతూ మరోవైపు లక్షలాదిరూపాయలు ఉద్యోగులకు, పనివారలకు అడ్వాన్సు రూపంలో ఇవ్వడంపట్ల కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తపరిచారు. చైర్మన్ శ్రీ తి.దశరథరామయ్య అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. శ్రీమతి బొడ్డపనేని ఇందిర మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. అడ్వాన్సుల కోసం అసలు లేని కూతుళ్ళకు పెళ్ళిళ్ళని ఒక కూతురి వివాహానికై రెండు పాట్లలోన్ తీసుకోవడం జరుగుతున్నదని, వీటివల్ల నిజంగా వివాహానికి డబ్బు అవసరమైన వివ్వరికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు నెదుర్కొంటున్నారని శ్రీ అప్పారావు ముసలయ్య ఆరోపించారు. అయితే కౌన్సిలర్ల వత్తిడి వల్లనే తాను అడ్వాన్సుల మంజూరు చేస్తున్నానని చైర్మన్ సమాధానమివ్వగా అందుపై ఆగ్రహించిన ప్రతిపక్ష అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు చైర్మన్ వాస్తవాలను మర్యాపెడుతున్నారని విరవన తెలుపుతూ ఆ పద్దులపై వాకౌట్ చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 3మాసాల పాలు వార్డులోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన ప్రతిపాదనలు చేయరాదని కౌన్సిలర్లు అభిప్రాయం వ్యక్త పరిచారు.

దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్కు అభివృద్ధి చేయుటకు, ఫెన్సింగ్ వేయుటకు గాను అడ్డుగా ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుటకు కౌన్సిల్ తీర్మానించింది.

భర్త వేదింపుతో భార్య ఆత్మహత్య

పొదిలి, సెప్టెంబర్ 30: దర్శి క్రిస్టియన్‌పాలెంకు చెందిన శ్రీమతి తాళ్ళూరి వెంకటమ్మ ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పు పెట్టుకోగా, దర్శి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చించారు. ఒకటవ కాలనీ శ్రీమతి వెంకటమ్మ తన భర్త బర్నబాను తన శీలాన్ని శంకించి వేధిస్తుండేవాడని, అందుకు విసిగి వేసారిన తాను ఆత్మహత్య చేసుకున్నట్లు మరణ వాంగ్మూలములో తెలిపింది. శ్రీమతి వెంకటమ్మ ఆస్పత్రిలో చేర్చిన గంటలో మరణించింది. ముద్దాయి బర్నబాను పరారీలో ఉన్నట్లు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దర్శి పోలీసులు తెలియజేశారు. (క)

నీటికై నిరీక్షి వేళవేట

పర్చూరు, సెప్టెంబరు 30 : 20వేల మంది ప్రజలు నివసిస్తున్న పర్చూరులో మంచినీటికై అనేక కష్టనష్టాలు గురికావలసివస్తోంది. రోజువారీవిధినిర్వహణకన్నా మంచినీరు తెచ్చుకోవడమే ప్రధానమైనపనిగా తయారయింది. మంచినీటి కోసం అర్ధరాత్రి వేళ బావులవద్ద పడిగాపులుకాయవలసివస్తోంది. పర్చూరు ప్రజలకి నీరు చాలా ఎంతో ఇబ్బంది పడుతుంటే, చుట్టుప్రక్కల గ్రామాలు కూడా పర్చూరుకు మంచినీటి కోసం తరలి రావడం వలన ఈ సమస్య మరీ అధ్వాన్నంగా తయారయింది.

1979లో పర్చూరుకు త్రాగునీరు కొరకు బృహత్తరమైన పథకాన్ని అమలు చేస్తామని అప్పటి అధికారులు వాగ్దానాలు చేశారు, అవి అలాగే వున్నాయి కాని పని ఏమాత్రము సాగలేదని స్థానిక సేవా సమితి అధ్యక్షులు శ్రీ కందనపల్లి నాగేశ్వరరావు తెలియజేశారు.

ఇప్పటికైనా సాగర్‌నుండి నీరు గా పర్చూరుకు నీరు అందించే పథకాలను త్వరితగతినవూర్తిచేయాలని, ఇటీవలనే శంకుస్థాపన చేసిన నెదర్లాండు మంచినీటి పథకాన్ని త్వరితగతిన పూర్తిచేసి పర్చూరు ప్రాంత ప్రజల మంచినీటి ఇక్కట్లు, తీర్చాలని సమితి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. (క)

చెరువులు నింపాలి

అద్దంకి, సెప్టెంబరు 30 : సాగర్ కాలువల్లో నీరు రానందున చెరువులక్రింద పరికి నీటి కొరత ఏర్పడటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.అద్దంకి, వంగలూరు, చిల్లకుపర, పంతమాగులూరు, మార్టూర్ మండలాల్లో 13 చెరువుల క్రింద 5 వేల ఎకరాలు, వుండగా నీటి కొరతవల్ల, కేవలం 14 వందల ఎకరాల్లో, నాట్లు వేయగలిగారు. సాగదు కాల్వల ద్వారా చెరువులు నింపుకోవాలని రైతులు ఆశించారు. కాని నీరు విడుదల చేయకపోవటంతో వారు ఆందోళన చెందుతున్నారు.

వెంటనే అధికారులు పరిస్థితిని గమనించి, చెరువులు నింపే ఏర్పాటు చేయాలని ప్రకాశీకం కోరుతున్నారు. (క)

బొబ్బిలిలో నేరస్తుని అరెస్టు

బొబ్బిలి, సెప్టెంబరు 30: బొబ్బిలి రెవర్ క్రాసింగ్ వద్ద యర్రపతి ఎనెబ్ అనే దొంగను అరెస్టు చేశారు. దొంగిలించిన వస్తువులు అతని వద్ద ఉండగా పట్టుకొన్నారు. మూడు వేల రూపాయల విలువగల వాచీలు, పాత్రలు, వస్త్రాలు అతని వద్ద ఉన్నాయి. అయిదు ఇండ్లలో చొరబడి దొంగతనాలు చేసినట్లు ముద్దాయి అంగీకరించాడట. బొబ్బిలి పట్టణంలోని అగ్రహారం వీధి, చీపురుపల్లి వీధి, వైష్ణవ వీధి, రాజీపేటలలో దొంగతనాలు చేశాడట.

హెడ్ కానిస్టేబిల్ శ్రీ కాశిరెడ్డి వద్ద ఇనస్పెక్టరు శ్రీ కె.వి. చంద్రరావు పర్యవేక్షణలో ఈ అరెస్టు చేశారు. నిందితుని జుడిషియల్ నిర్బంధంకు పంపారు.(ని)

నెల్లూరు,ప్రకాశం వార్తా వాహిని



సత్యనారాయణ జన్మదినోత్సవం

మధిర, సెప్టెంబరు 30 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ పత్రికా విలేకరి, సర్వోదయ నాయకుడు శ్రీ మైలవరపు సత్యనారాయణ 77 వ జన్మదినోత్సవం యిటీవల జిలుగుమాడు గ్రామంలో ఘనంగా జరిగింది. నాటి సమావేశానికి ప్రముఖ స్వాతంత్ర్యసమర యోధుడు, కాంగ్రెసు నాయకుడు శ్రీ వానిరెడ్డి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ మైలవరపు సత్యనారాయణ జన్మదిన శుభాకాంక్షలందిస్తూ, ఆయన సేవలను కొనియాడుతూ శ్రీ బుద్ధిరాజు వెంకటేశ్వరరావు, శ్రీ మన్నెం రాజయ్య, శ్రీ కోటా నాగభూషణం తదితరులు ప్రసంగించారు. (క)

నాయీ బ్రాహ్మణులను షెడ్యూలు కులాల్లో చేర్చాలి

బుచ్చిరెడ్డిపాలెం, సెప్టెంబర్ 30 : రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులు చాలా వెనుకబడిఉన్నారు. వీరు ఇంకా వెట్టి చాకిరీ చేస్తున్నారు. కావున రాష్ట్రప్రభుత్వం ఈ కులస్థులను వెనుకబడిన తరగతుల నుండి తొలగించి షెడ్యూలు కులాల్లో చేర్చుకోమని కేంద్రప్రభుత్వానికి చెప్పవలసిందిగా నెల్లూరుజిల్లా నాయీ బ్రాహ్మణ సేవాసంఘం సహాయ కార్యదర్శి శ్రీ గోనుగుంట రమణ ముఖ్యమంత్రికి ఒకటెలిగ్రాం పంపినట్లు తెలిపారు.

ఇప్పటికే కేంద్రప్రభుత్వం కొన్ని కులాలను షెడ్యూలు కులములో చేర్చుకొనుటకు రాజ్యాంగసవరణ చేస్తున్నట్లు గతంలో కేంద్రమంత్రి ప్రకటించారు. కావున వెంటనే నాయీ బ్రాహ్మణులను షెడ్యూలు కులాల్లో చేర్చుకోమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిందిగా ముఖ్యమంత్రికి పంపిన టెలిగ్రాంలో ఆయన కోరారు.

రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణుల స్థితిగతులు మెరుగుపరిచేందుకు కృషి చేయవలసిందిగా అయనకోరారు. (క)

ప్రతిజిల్లాకి మహిళా ప్రగతి ప్రాంగణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 30 : రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ "బాల, మహిళా ప్రగతిప్రాంగణం" కాలు ఏర్పాటుచేస్తారు. ప్రతి జిల్లా కాలకు రూ. 50 లక్షలు వ్యయం అవుతుంది. అప్పుడే రాష్ట్రంలో 13 జిల్లాలలో ఈ బాల, మహిళా. ప్రగతి ప్రాంగణాలు నెలకొల్పుడు. మిగతా నది జిల్లాంలోనూ త్వరలో పూర్తిచేస్తాడు అని శ్రీ శశి సంజేమ కాలమంత్రి శ్రీమతి ప్రతిభా భారతి తెలిపారు. రాష్ట్రంలోని శ్రీ శశి సంజేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్ని విధాలుగా .ఈ ప్రాంగణంలోనే వుండేపనిచేస్తాయి అని ఆమె తెలిపారు.

ఇక్కడి మర్రిపాలెం ప్రాంతంలో నెలకొల్పిన శ్రీ సంజేమ పథకాల ప్రదర్శనశాలకి ఆమె ప్రారంభోత్సవంచేశారు. ఒక ఎకరం జాగాలో నిర్మించిన ఈ కేంద్రానికి రు. 3 లక్షలు వ్యయంఅయింది. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ రామారావు నాయకత్వాన శ్రీ శశి సంజేమానికి ఎన్నో పథకాలు అమలు పరుస్తున్నారని ఆమె తెలిపారు.

ఈ ప్రదర్శన శాలకి బడ్జెట్ అయిన రూ. 3 లక్షలు శ్రీల ఆర్థిక సహాయక సహకార సంస్థ (హైదరాబాద్) సహాయం చేశారు. నగరాభివృద్ధిసంస్థ(వుడా) ఇంజనీరింగు విభాగం దీన్ని నిర్మించారు. దీనికి ప్రహరీగోడ నిర్మించడానికి నగర పాలకసంస్థ అంగీకరించింది. ప్రస్తుతం ఇక్కడ మహిళలకి బుక్ బైండింగు, సుద్దముక్కల తయారీలో శిక్షణ ఇస్తారు.

శాసనసభ్యురాలు శ్రీమతి అల్లు భానుమతి ప్రసంగిస్తూ మూగ, చెవిటి వారికి శిక్షణఇచ్చే ఒకపాఠశాల విశాఖపట్నంలో ప్రభుత్వం నెలకొల్పాలని సూచించారు. అంతకుముందు మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి ఇందిరకాస్‌నగర్, శాస్త్రినగర్, ఇందిరానగర్‌లలో తెరచిన "అంగన్‌వాడి భవన్"లకి ప్రారంభోత్సవముగావించారు. వీటినివిశాఖనగరపాలక సంఘం(కమ్యూనిటీ డెవలప్‌మెంట్)విభాగం వారునిర్మించారు.

బొంగోటా, సెప్టెంబరు 30: కొందరి యాలోని మెడెలిన్ నగర శివాదిల్లో భారీ వర్షాలకు కొండ చరియకూలి ఇళ్ళమీద పడిపోయిన సంఘటనలో అనేకమంది మరణించారు. ఇంతవరకు 254 మంది మృతదేహాలను వెలికి తీశారు.

కనీసం 500మంది మరణించివుండవచ్చునని అధికారులు భావిస్తున్నారు.

కనిగిరి మండలంకు రు. 25 లక్షలు కావాలి

కనిగిరి, సెప్టెంబరు 30 : అనావృష్టి వల్ల ఏర్పడిన పరిస్థితిని తట్టుకోవడానికి కనిగిరి మండలానికి సహాయ కార్యక్రమాలకు రు. 25లక్షలు కావాలని కనిగిరి మండల ప్రజాపరిషత్‌వారు కోరారు.

సమావేశానికి అధ్యక్షులు శ్రీ పోతు కొండారెడ్డి అధ్యక్షత వహించారు.

గుంటూరుజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి దొడ్డపనేని ఇందిరమృతికి పర్చూరు సంతాపం వ్యక్తం చేశారు.

అయిదువందల ఎకరాలలో వేసిన జొన్న, కంది, ఆముదాల పైరులు వర్షాలు లేక ఎండి దెబ్బతిన్నాయి. వీటికి పెట్టుబడి పెట్టిన రు. 1.5 లక్షలు వ్యర్థం అయాయి.

షెడ్యూల్డ్ కులాల వారికి ఉచితంగా విత్తనాలు ఎడువులు సరఫరా చేస్తారని వ్యవసాయ అధికారి శ్రీ ఎం. రామకృష్ణయ్య చెప్పారు.

మేదరం పరిధిలో మంజూరయిన 26 పామాజిక దావులలో ఏరు పూర్తి అయినాయని, అయిదు పూర్తికావస్తున్నాయని తక్కినవి వివిధ దశలలో ఉన్నాయని అసిస్టెంటు యింజనీరు శ్రీ జి.విశ్వనాథం చెప్పారు.

మండలంలో మంచి నీటి బోరులు 287 ఉన్నప్పటికి అవసరాలు తీర్చలేక పోతున్నాయని మరొక 45 బోర్లు అవసరమని పంచాయతీరాజ్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎస్. సీతారామయ్య చెప్పారు.

ఎన్.ఆర్.ఇ పథకం క్రింద రు 44 లక్షల వ్యయంతో నాలుగు రహదారులు, నాలుగు పాఠశాలలకు కాళ్ళర భవనాలు, మూడు పాఠశాలలకు ఆదనంగా వరండాలు ఇస్తున్నారన్నారు.

పంచాయితీల విద్యుత్ బిల్లులను ప్రభుత్వం భరించాలని సర్పంచ్ శ్రీ యం.కొండారెడ్డికోరారు.

ఫారెస్ట్ సీజన్ పంటలు బాగా దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారి శ్రీ ఎస్. లక్ష్మిరెడ్డి చెప్పారు. (క)

పర్చూరు సోడా వర్కర్ల విజ్ఞప్తి

పర్చూరు, సెప్టెంబరు 30: పర్చూరు మండలంలోని తీవ్ర పరిస్థితుల వలన సోడా వ్యాపారం పూర్తిగా పడిపోయిందని. సోడా వ్యాపారంచేసుకొని జీవించే సోదరులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆ సంఘ కార్యదర్శి శ్రీ బగ్గిశెట్టి భాస్కరరావు తెల్పారు.

కనీసం ఉండేందుకు నివాస స్థలాలైనా కేటాయించవలసిందిగా పండలాధికారులకు విజ్ఞప్తి పత్రాలు సమర్పించినట్లు ఆయన తెలియజేశారు.

సరపయ్య మృతికి సంతాపం

కొల్లూవారిపాలెం గ్రామంలోని ఉపాధ్యాయుడు శ్రీ కొప్పోలు సరపయ్య అకస్మిక మరణం పట్ల పరుచూడు కేంద్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ వెలగా నరసింహారావు సంతాపం వెలిబుచ్చారు. (క)

అద్దంకిలో చోరీ

అద్దంకి,సెప్టెంబరు 30 : అద్దంకి గ్రామంలో సాయంత్రం చిన్న శంకరరావు ఇంట్లో దొంగలుపడి సుమారు రు 45వేల విలువైన నగలు, నగదు దొంగిలించినట్లు తెలిసింది. శంకరరావు భార్య బైటవైపు తాళంవేసి, దగ్గర వున్నవారు బడుగు ప్రదేశానికి వెళ్ళింది, శంకరరావు కూడా బయటకు వెళ్ళాడు. అరగంట తరువాత ఇంటి తలుపు తాళం తీయగా విడువా తెరచివుంది. దానిపై పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిసింది. పోలీసులు అనుమానంకింద ఒక వ్యక్తిని కుమారుడిని ప్రశ్నించారు. (క)

కోడిగ్రుడ్ల ధరలు

విజయవాడ, సెప్టెంబరు 30 :

విజయవాడ	52-00
నెల్లూరు	52-00
మద్రాసు	57-00
హైదరాబాద్	51-00
కాకినాడ	52-00
విశాఖపట్నం	53-00

స్థితిగతులు మారని బలహీన వర్గాలు

వెంకటగిరి, సెప్టెంబరు 30 : శనివారం నెల్లూరులో జిల్లా వెనుకబడిన తరగతుల సామాన్య సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ బి. ముక్కంటిరాజు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణగౌడు స్వాగతం పలికారు.

సంఘ గౌరవాధ్యక్షులు శ్రీ పి. వీరయ్య నెల్లూరు జిల్లాలో వెనుకబడిన జాతులకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడినతరగతుల సమాన్య అధ్యక్షులు, మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యులు శ్రీ టి. జాంగౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన కులాలలో 90 శాతం నిరుపేదలు, మొత్తం జనాభాలో 75 శాతం దోపిడి చేయగా, ప్రతి ఒక్కరూ వీళ్ళను దోపిడికి గురిచేస్తున్నారన్నారు.

బలహీనవర్గాలస్థితి గడులలో మార్పు మాత్రం రాలేదని, వారు నిత్యం పీడింపబడుతున్నారనియు, సమాజంలో వారికి సముచితస్థానంలేక త్రొక్కబడుతున్నారని అన్నారు,

మాజీమంత్రి శ్రీ గౌరుంధన్న తన తన ఉపన్యాసంలో ప్రస్తుతం బలహీన వర్గాల వారికి రక్షణ లేక పోయిందనియు యిటీవల కాలంలో చాలా గ్రామాలలో బలహీన వర్గాలపై దాడులు పెరగడం ప్రకారం తీవ్ర మవుతున్నాయని అన్నారు. నెల్లూరుజిల్లా లోని దొంతాలి, వీరంపల్లి-తెగచెర్ల, మనవాలి గ్రామాలలో యీవాడు వెనుకబడిన వర్గాలకు దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

బలహీన వర్గాల వారిని అగ్ర వర్గాల వారు చేపించ కుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనియు-బలహీన వర్గాల వారికి న్యాయం జరగక పోతే దేశంలో దుర్మార్గం యింకా పెరిగిపోతుందని ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రామమూర్తి వెనుకబడిన తరగతులకు కేటాయించిన రిజర్వేషన్ సక్రమంగా సమగ్రంగా అమలు చేయబడటం లేదనియు, ప్రభుత్వం యీ విషయంలో పట్టీపట్టని వైఖరితో వున్నారని విమర్శించారు. (ప)

వ్యాను బోల్తా : వ్యక్తి మృతి

పొదిలి, సెప్టెంబరు 30: దొనకొండ నుండి పొదిలి ప్రయాణీకులతో వస్తున్న ఒక వ్యాను సరికనూరు, మాదాలవారి పాలెం మధ్యలో బోల్తాపడి వ్యాను భాగస్వామి సోమిశెట్టి మల్లికార్జునరావు (22) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ వ్యానులో సుమారు 25 మంది ప్రయాణిస్తున్నారు. ప్రయాణీకుల కందరికీ తీవ్రంగా దెబ్బలు తగిలినట్లు పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వంకా వెంకటేశ్వరరావు తెలియజేశారు.

మరుగు ప్రయాణీకులలో వెళ్తున్న వ్యానును అధిగమించాలనివ్యానుడ్రైవర్ ప్రయత్నించగా ఈ ప్రమాదం జరిగినట్లు క్షతగాత్రులైన ప్రయాణీకులు తెలిపారు. ప్రయాణీకులను పొదిలి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చి చికిత్సచేస్తున్నారు. వ్యాను డ్రైవరు అందుకూరి తిడపకయ్యను అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. (క)

విలేఖరికి సన్మానం

మధిర, సెప్టెంబరు 30 : ఉత్తమ ఉపాధ్యాయునిగా మధిర జిల్లా ప్రజాపరిషత్ వారిచే సత్కారపాత్రులైన ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె. సుధాదేవిని, ఉత్తమ పత్రికా విలేకరిగా శ్రీ పబ్బతి శ్రీనివాసరావును యిటీవల స్థానిక లయన్స్‌క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. లయన్ శ్రీ బి. నారాయణరావు స్వాగతం పలికారు. లయన్ శ్రీ కోనాగోపాలకృష్ణయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. సుశీలాదేవి, శ్రీ పబ్బతి శ్రీనివాసరావుల సేవలను కొనియాడుతూ డిగ్రీకళాశాల కామర్స్ లెక్చరర్ శ్రీ కోనా జగదీశ్వరరావు, శ్రీ అల్లూరి మాధవరావు తదితరులు ప్రసంగించారు. సన్మానితులను పలువురు ఉపాధ్యాయులు పుష్పాలతో అభినందించారు. శ్రీ బి. నారాయణరావు వందనసమర్పణచేశారు. (క)

రాయచూర్ బస్సును తిరిగి నడపాలి

పర్చూరు, సెప్టెంబరు 30 : చీరాల నుండి రాయచూరుకు ప్రతిరోజు పర్చూరు మీదుగా వెళ్ళే ఎక్స్‌ప్రెస్‌బస్‌ను అకస్మికంగా, రద్దు చేయటం వల్ల ఈ ప్రాంతంనుండి కర్నాటకకు వ్యవసాయ నిమిత్తం వెళ్ళే పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతం నుండి కర్నాటకకు, కర్నూలుకు వెళ్ళేవారికి శబస్ ఎంతో సౌకర్యంగాఉండేది.రైతులకోరికపై ఈ బస్‌ను నిందరూడు వరకు పొడిగించి నడిపే ఆదేశం వున్నట్లు ఇటీవల కొద్ది కాలం క్రితం చీరాల డిపో మేనేజరు తెలియజేశారు.

ఇంత అకస్మికంగా బస్సును రద్దు చేయటం వలన పలువురు రైతులు ప్రయాణీకులు నిరుత్సాహం చెందారు. రద్దుచేసిన రాయచూర్ సర్వీసును పున దుద్ధరించి వెదుచూడు ప్రాంత ప్రజలకు సౌకర్యం కల్పించవలసిందిగా పలువురు వ్యాపారస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.(క)

పర్చూరు ఐ.ఎల్.టి.డి.లో చోరీ సొత్తు స్వాధీనం

చీరాల,సెప్టెంబరు 30 : ఇటీవల పర్చూరు ఐ.ఎల్.టి.డి. కంపెనీలో దొంగిలించబడిన అస్తులలో ఎక్కువ భాగాన్ని స్వాధీన పరచుకున్నట్లు చీరాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. శివరామకృష్ణారావు తెలియజేశారు. దొంగతనానికి పాల్పడిన నల్గురిలో ఇప్పటికి మాజీ సైనిక కానిస్టేబుల్ ఐ.ఎల్.టి.డి. పర్చూరు గార్డు అయిన కనపర్తి రామనరావును, పర్చూరుకుచెందిన దండా రామాంజనేయులు అను ఇద్దరిని అరెస్టు చేశారు. వారివద్దనుంచి రు. 10వే 34 వేల విలువయిన రంగూన్ చేకులో చేయబడిన దర్వాజాలు, తలుపులు, అలమరాలు ఇంకా నామరాయిబండలు, పైప్లు జంకులేకులు మొదలైనవి స్వాధీన పరచుకున్నారు. ఇంకా రు. 16వేల విలువయిన పామాగ్రి,దొంగతనంతోసంబంధంగల మరో ఇద్దరుపు వాచ్‌మన్‌ల కోసం గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీజి. శివరామకృష్ణ ఆధ్వర్యంలో పర్చూరు ఎస్.ఐ. శ్రీ చెడుకూరి వెంకట్రావ్ దర్యాప్తు చేస్తున్నారు.

చేటావారిమేలుపల్లిలోనాగేశ్వరరావుపై జరిగిన హత్యాప్రయత్నానికిసంబంధించి మల్లెల జయరావు, మరో 7మందిని అరెస్టుచేసినట్లు సి.ఐ. శ్రీ శివరామకృష్ణారావు తెలియజేశారు. (ని)

ANDHRA PRADESH HEAVY MACHINERY & ENGINEERING LIMITED
(Subsidiary of A.P.I.D.C.a Govt of Andhra Pradesh Undertaking)
KONDAPALLI 521 228 Mylavaram Taluk Krishna Dt.

ఈ దిగువ ఉద్యోగాలకు ఫలితాలు సాధించగల, చురుకైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించ బడుచున్నవి.

వ. నెం.	ఉద్యోగంపేరు	జీతంస్కేలు	కనీస జీతం	వయో పరిమితి సం.లు	కనీస అర్హతలు	అనుభవం
1	2	3	4	5	6	7
1.	డైరెక్టర్ (ఫైనాన్స్)	రు. 3500-100-400	రు.4475-90*	50	చార్టర్డ్ అకౌంటెంట్ ఎ.ఐ.సి.డబ్ల్యు.ఎ/ఎం.బి.ఎ/ఎ.సి.ఎస్. వంటి అదనపు అర్హతలకు ప్రాధాన్యత.	22 సం. అనుభవం కల్గి, అందులో 10సం. ఏదైనా ప్రముఖ ఇంజనీరింగ్ పరిశ్రమలో సీనియర్ మేనేజర్ హోదాలో అనుభవం కల్గి ఉండాలి.
2.	జనరల్ టెక్నికల్ మేనేజర్/ డెప్యూటీ జనరల్ మేనేజర్ (సర్వీసింగ్)	రు.3000-100-3700/ 2400-100-3000	రు.3975-90* రు.3085-90*	50/ 45	ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్	ఈ రంగంలో 20/16 సం. అనుభవం కల్గి రోడ్ హెడర్స్ వంటి మైనింగ్ మెషినరీ సర్వీసింగ్ చేయడంలో అనుభవం తప్పనిసరి
3.	డెప్యూటీ జనరల్ మేనేజర్ (వైజాగ్ ఆపరేషన్స్)	రు.2400-100-3000	రు.3085-90*	45	మెకానికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్	ఇంజనీరింగ్ పరిశ్రమలో ఈ రంగంలో 16సం. అనుభవం ఉండాలి.
4.	మేనేజర్-మార్కెటింగ్(ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్)	రు. 1600-75-1900-100-2300	రు.2535-90*	40	ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్	ఈ రంగంలో 8సం. అనుభవం కల్గి, మేనేజీరియల్ హోదాలో 3సం. పని చేసి ఉండాలి.
5.	మేనేజర్-మార్కెటింగ్ (కెమికల్ ఎక్విప్‌మెంట్)	రు. 1600-75-1900-100-2300	రు.2535-90*	40	మెకానికల్/కెమికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్	ఈ రంగంలో 8సల. అనుభవం కల్గి, మేనేజీరియల్ హోదాలో 3సం. పనిచేసి ఉండాలి.
6.	మేనేజర్ (ట్రయినింగ్)	రు. 1600-75-1900-100-2300	రు.2535-90*	40	ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్	ఏదైనా ఇంజనీరింగ్ పరిశ్రమలో సిబ్బందికి శిక్షణ ఇవ్వటంలో 8సం. అనుభవం కల్గి, అన్ని తరగతుల ఉద్యోగులకు వివిధ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంలో అన్ని అదనపు అర్హతలు తెలిసి ఉండాలి.
7.	మేనేజర్ (ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్)	రు. 1600-75-1900-100-2300	రు.2535-90*	40	మెకానికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్	ఇంజనీరింగ్ పరిశ్రమలో ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో 8సం. అనుభవం ఉండాలి.
8.	మేనేజర్ (కాస్టింగ్)	రు. 1600-75-1900-100-2300	రు.2535-90*	40	చార్టర్డ్ అకౌంటెంట్/కాస్ట్ అకౌంటెంట్ ఎ.సి.ఎస్.కు ప్రాధాన్యత	ఇంజనీరింగ్ పరిశ్రమలో డిగ్రీ పొందిన అనంతరం 8సం. అనుభవం ఉ

1983 వరల్డుకప్ ఫ్లాష్‌బ్యాక్:

వెస్టిండీస్‌ను చిత్తుచేసిన కపిల్ డెవిల్స్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : రెండు సార్లు ప్రపంచ్‌ఛాంపియన్ కప్ గెలుచుకున్న వెస్టిండీస్ జట్టు 1983లో కూడా సునాయాసంగా భారత్‌ను చిత్తుచేసి హ్యాట్రిక్ కొడుతుందనుకున్నారు. అయితే అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ భారత్ వెస్టిండీస్‌ను ఓడించి విశ్వ విజేత అయింది.

క్రికెట్ మెక్కా అయిన లార్డ్స్ మైదానంలో 1983జూన్ 20వతేదీ భారత్‌కు పర్వదినం. భారత్ క్రికెట్ చరిత్రలో అది ఒక సువర్ణ అధ్యాయం.

ప్రేక్షకులలో భారతీయుల కంటె వెస్టిండియన్లు ఎక్కువగా వున్నారు. తమ జట్టు తప్పకుండా గెలుస్తారన్నది వాళ్ళ ధీమా. భారతీయులు అంత ఉత్సాహంగా లేరు. కాని "కపిల్ డెవిల్స్" ఎవరూ ఊహించని అద్భుతం చేసి చూపించారు.

వెస్టిండీస్ నాయకుడు క్లయివ్‌లాయిడ్ టాస్ గెలిచాడు. కపిల్‌దేవ్‌ను బ్యాట్ చేయమని కోరాడు. ఓపెనర్లు గవాస్కర్ శ్రీకాంత్ బ్యాట్లు పట్టుకొని మైదానంలోకి ప్రవేశించారు. వెస్టిండీస్ బౌలర్లు రాబర్ట్స్ గార్నర్ తారలను ప్రారంభించారు. గార్నర్ బంతిని బౌండరీకి కొట్టాడు. రెండుపరుగులు చేసిన తరువాత గవా అదే ఓవర్‌లో మరో సిక్సర్ కొట్టాడు.

గార్నర్ బంతిని బౌండరీకి కొట్టాడు. రెండుపరుగులు చేసిన తరువాత గవా అదే ఓవర్‌లో మరో సిక్సర్ కొట్టాడు. రాబర్ట్స్ బౌలింగ్‌లో అవుట్ అయ్యారు. శ్రీకాంత్ ఆశ్చర్యపరచలేదు. 38 పరుగులు చేశారు. ఇందులో ఒక సిక్సర్, 7 బౌండరీలువున్నాయి. రాబర్ట్స్ బౌలింగులో శ్రీకాంత్ అవుటయ్యాడు. అప్పటికి భారత్ 2వికెట్లకు 59పరుగులు(19 ఓవర్లు) చేసింది. అమర్‌నాథ్, యశ్‌పాల్ శర్మ జాగ్రత్తగా ఆడుతున్న సమయంలో 30వ ఓవర్లో భారత్‌కు గట్టి దెబ్బతగిలింది. హోల్డింగ్ బౌలింగులో అమరనాథ్ అవుటయ్యాడు. తరువాతఓవర్‌లోనే యశ్‌పాల్‌శర్మ అవుటయ్యాడు. భారత్ 92పరుగులకు 4వికెట్లు కోల్పోయింది. కపిల్‌దేవ్ 3 బౌండరీలు కొట్టి అవుటయ్యాడు. కీర్తిఆజాద్, రోజర్‌బిన్నీ కూడా వెంటనే అవుటయ్యారు. 7 ఓవర్ల వ్యవధిలో (30 నుండి. 36 ఓవర్ల మధ్య) కేవలం 40 పరుగులకే 5వికెట్లు పడిపోయాయి. భారత్ క్లిష్ట పరిస్థితిలో పడింది, తరువాత మరో 23 పరుగులు కలిశాయి. సందీప్ పాటిల్ దూకుడుగా ఆడాడు. గోమ్స్ బంతిని సిక్సర్‌కొట్టాడు. గార్నర్ బంతినికూడా సిక్సర్ కొట్టడానికి ప్రయత్నించి అవుటయ్యాడు. తరువాత మదన్‌లాల్ 17 పరుగులకు మార్షల్ బౌలింగులో అవుటయ్యాడు. అప్పటికి భారత్ 45 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 161 పరుగులు మాత్రమే చేసింది. అతనితంత కిర్మాని సొంటు విజృంభించాడు. భారత్ 54.4 ఓవర్లలో 183 పరుగులు చేసింది. హోల్డింగ బౌలింగులో కిర్మాని అవుటయ్యాడు.

వెస్టిండీస్ విజయం సాధించడానికి ఓవర్‌కు 3 పరుగులుచేస్తే సరిపోతుంది.

బ్యాటింగ్ ప్రారంభించిన వెస్టిండీస్ మొదటనే పరుగుల వేటప్రారంభించింది. వాల్టన ఓవర్‌లో సొంటు బౌలింగులో గ్రీనిడ్జి అవుటయ్యాడు. తరువాత రంగప్రవేశం చేసిన రిచర్డ్స్ వీర విహారం మొదలు పెట్టాడు.

సొంటుబంతిని బౌండరీకి పంపాడు. తరువాత కపిల్ ఓవర్‌లో రెండు బౌండరీలు కొట్టాడు, తరువాత మదన్‌లాల్ ఓవర్‌లో 3బౌండరీలు కొట్టాడు. ఈదశలో మదన్‌లాల్ బౌలింగులో హేన్స్ అవుటయ్యాడు. లాయిడ్ రంగ ప్రవేశం చేశాడు. రెండు వికెట్లకు వెస్టిండీస్ 57 పరుగులు సాధించింది. వెస్టిండీస్ కోటకు మదన్‌లాల్ బీటలు కొట్టాడు. మదన్‌లాల్ బౌలింగులో రిచర్డ్స్ అవుటయ్యాడు. కపిల్ క్యాచ్ పట్టాడు. మదన్‌లాల్ గోమ్స్‌ను అవుటుచేసి మరోదెబ్బ తీసాడు. లాయిడ్ భారతబౌలర్ల దాడిని ఎదుర్కొంటున్న సమయంలోనే రోజర్ బిన్నీ అటను మలుపు తిప్పాడు. లాయిడ్ 19వ ఓవర్‌లో అవుటయ్యాడు. వెస్టిండీస్ 25 ఓవర్లలో 5 వికెట్లకు 76 పరుగులు చేసింది. భారత్ విజయవకాశాలు నిజమవుతున్నాయి, టీనిరామం తరువాత బిచ్చాను సొంటు అవుటు చేశాడు, డూజాన్, మార్షల్‌విజృంభించడంతో భారత్ జట్టు కలవరపడింది. వెస్టిండీస్ తన లక్ష్యానికి నెమ్మదిగాచేరు. కుంటున్నది, ఈదశలో మొహిందర్‌ను బౌలింగుకు దించి కపిల్‌దేవ్ సందలనం సృష్టించాడు. మొహిందర్ మొదటి బంతికే డూజాన్ క్లీన్‌బౌల్డ్ అయ్యారు. వెస్టిండీస్‌కు ఇంకా రెండువికెట్లు మాత్రమే ఉన్నాయి. 18 ఓవర్లలో 65 పరుగులు చేయవలసివుంది అమర్‌నాథ్ మార్షల్‌ను అవుటుచేసి వెస్టిండీస్ ఆఖరి ఆశలను మమ్ము చేశాడు. రాబర్ట్స్ వికెట్‌ను కపిల్‌దేవ్ పడగొట్టాడు. భారతీయులు మైదానంలోకి తోసుకు వచ్చారు. పోలీసులు వారిని వెనక్కు పంపారు. హోల్డింగ్ వికెట్‌ను అమరనాథ్ పడగొట్టడంతో వెస్టిండీస్ ఇన్నింగ్స్ ముగిసింది. భారత్ 43 పరుగుల తేడాతో విజయం సాధించింది. 89 పరుగులు చేసిన మొహిందర్ అమర్‌నాథ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

1983 వరల్డు కప్ ప్రారంభ పోటీలోనే వెస్టిండీస్‌ను భారత్ ఓడించింది. క్రికెట్‌లో అప్పుడప్పుడు జరిగే విచిత్రంగా క్రికెట్ నిపుణులు భారత్ విజయానికి అంత ప్రాముఖ్యం ఇవ్వలేదు, కాని భారత్ జట్టు ఫైనల్‌కు చేరుకోవడంతో కొందరి తమ్ము తెరుచుకున్నాయి. భారత్ గెలిస్తేగెలవ వచ్చునని వారిలో కొందరికి ఏమూలనో సందేహం వుంది. ఆ సందేహం నిజమయ్యేసరికి అందరికీ మతులుపోయాయి. ఇక ప్రళయం వర్షం జోరున కురిసింది.

సూర్యప్రభ

చంద్రప్రభ

1న శ్రీవారికి సూర్యప్రభ వాహనం

తిరుమల, సెప్టెంబరు 30 : శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏడవరోజు (అక్టోబరు 1న) ఉదయం 9నుండి 11 వరకూ సూర్యప్రభ వాహనం. రాత్రి 7 నుండి 8వరకు ఊంజల్‌సేవ. రాత్రి 9 నుండి 11వరకూ చంద్రప్రభవాహనం. పూలంగి సర్వదర్శనం. తెల్లవారుజామున ఉదయం 6నుండి 12, మధ్యాహ్నం 1నుండి సాయంకాలం 5వరకూ సర్వదర్శనం. రాత్రి 7నుండి 11వరకూ 3గంటలకి సుప్రభాతంతో కార్యక్రమాలు మొదలయి రాత్రి 11.30తో ముగుస్తాయి.

విజయవాడలో రైళ్ల వేళలు

విజయవాడకు వచ్చివెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైళ్ళ వేళలు :

హౌరా వైపు :

4	మెయిల్ మద్రాసు-హౌరా	05-55	06-25	
901	తిరువేంద్రం-గౌహతి	14-30	14-50	శుక్ర
939	కొచ్చిన్-గౌహతి	14-30	14-50	బుధ
142	మద్రాసు-హౌరా	15-05	15-25	
38	మద్రాసు-హౌరా	19-00	20-00	
80	తిరుపతి-పూరి	19-00	20-15	
87	తిరుపతి-కాకినాడ	04-05	04-40	
43	మద్రాసు-కాకినాడ	06-05	06-35	
90	మద్రాసు-బొకారో	05-05	05-25	
8	హైదరాబాదు-విశాఖపట్టణం	01-50	02-10	
62	విశాఖపట్టణం-విశాఖపట్టణం	07-20	07-40	బుధ, ఆది
39	గుంటూరు-విశాఖపట్టణం	09-05	10-05	
46	హైదరాబాదు-హౌరా	13-45	14-10	
20	సికింద్రాబాదు-భువనేశ్వర్	18-45	19-05	

ఢిల్లీ వైపు :

131	మంగుళూరు-విశాఖపట్టణం	06-40	07-00	సోమ, మంగళ, గురు, శని, ఆది
911	కొచ్చిన్-గోరఖ్‌పూర్	06-40	07-00	శుక్ర
125	తిరువేంద్రం-న్యూఢిల్లీ	08-00	08-20	ఆది, బుధ
927	బెంగుళూరు-న్యూఢిల్లీ	08-00	08-20	శుక్ర, మంగళ
907	కన్యాకుమారి-జమ్ముతావి	13-40	14-00	గురు
942	మద్రాసు-అహ్మదాబాదు	16-40	17-00	సోమ, బుధ, గురు, శని
17	మద్రాసు-జమ్ముతావి	00-45	01-15	
15	మద్రాసు-న్యూఢిల్లీ	00-05	00-25	
139	మద్రాసు-వారణాసి	00-35	00-55	శుక్ర, ఆది
943	మద్రాసు-పాట్నా	00-35	00-55	మంగళ
121	మద్రాసు-న్యూఢిల్లీ	04-15	04-35	సోమ, బుధ, గురు, శుక్ర, ఆది
61	విశాఖపట్టణం-నిజాముద్దీన్	18-50	19-15	బుధ, శని

సికింద్రాబాదువైపు :

5	తిరుపతి-సికింద్రాబాదు	13-15	13-35	
929	కొచ్చిన్-హైదరాబాదు	20-45	21-15	గురు
53	మద్రాసు-హైదరాబాదు	23-35	23-55	
59	మద్రాసు-హైదరాబాదు	02-25	02-45	సోమ, బుధ, శుక్ర, శని
19	భువనేశ్వర్-సికింద్రాబాదు	08-25	08-45	
45	హౌరా-హైదరాబాదు	11-20	11-45	
7	విశాఖపట్టణం-హైదరాబాదు	22-50	23-10	
1	గుంటూరు-సికింద్రాబాదు	06-20	06-35	
55	నర్సాపురం-సికింద్రాబాదు	21-05	21-35	
56	సికింద్రాబాదు-నర్సాపురం	04-05	04-30	

గుంటూరు వైపు :

40	విశాఖపట్టణం-గుంటూరు	16-05	16-20
2	సికింద్రాబాదు-గుంటూరు	21-10	21-20

గూడూరు వైపు :

141	హౌరా-మద్రాసు	10-40	11-00	
44	కాకినాడ-మద్రాసు	19-10	19-30	
3	హౌరా-మద్రాసు	19-40	20-10	
902	గౌహతి-తిరువేంద్రం	20-30	20-50	మంగళ
940	గౌహతి-కొచ్చిన్	20-30	20-50	ఆది
88	కాకినాడ-తిరుపతి	21-45	22-35	
89	బొకారో-మద్రాసు	23-35	23-55	
79	పూరి-తిరుపతి	06-40	07-35	
37	హౌరా-మద్రాసు	06-20	07-35	
122	న్యూఢిల్లీ-మద్రాసు	00-40	01-00	ఆది, సోమ, బుధ, గురు, శని
60	హైదరాబాదు-మద్రాసు	01-30	01-50	శని, ఆది, మంగళ, గురు
140	వారణాసి-మద్రాసు	02-50	03-10	సోమ, బుధ
944	పాట్నా-మద్రాసు	02-50	03-10	శుక్ర
930	హైదరాబాదు-కొచ్చిన్	05-40	06-05	మంగళ
912	గోరఖ్‌పూర్-కొచ్చిన్	17-00	17-20	సోమ
132	నిజాముద్దీన్-మంగుళూరు	17-10	17-30	మంగళ, బుధ, గురు, శుక్ర
18	జమ్ముతావి-మద్రాసు	09-25	09-55	
16	న్యూఢిల్లీ-మద్రాసు	23-25	23-45	
941	అహ్మదాబాదు-మద్రాసు	10-00	10-20	మంగళ, బుధ, శుక్ర, ఆది
54	హైదరాబాదు-మద్రాసు	22-05	22-25	
6	సికింద్రాబాదు-తిరుపతి	13-10	13-30	
126	న్యూఢిల్లీ-తిరువేంద్రం	14-00	14-20	గురు, ఆది
928	హైదరాబాదు-కొచ్చిన్	14-00	14-20	బుధ, శుక్ర
908	జమ్ముతావి-కన్యాకుమారి	15-25	15-45	సోమ

అనిల్, తులసి ఛాంపియన్లు

విజయవాడ, సెప్టెంబరు 30 : విజయవాడ తూర్పురోటరీ క్లబ్ ఎన్.ఎస్.ఎం. పబ్లిక్‌స్కూల్ ఇంటర్‌యాక్టక్లబ్‌ల ఆధ్వర్యములో పటమట ఎన్. ఎస్. ఎం. పబ్లిక్ స్కూలులో అథ్లెటిక్ పోటీలు, టేబుల్‌టెన్నిస్ పోటీలు జరిగాయి.

బాలుర వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌లో టి.అనిల్‌కుమార్ (నెయింట్ జోన్స్)కు ప్రథమస్థానం, కె. వి. సునీల్‌సుందర్ (ఎన్.ఎస్.ఎం)కు ద్వితీయస్థానం లభించాయి.

బాలికల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లో సి.హెచ్. రామతులసి (ఎన్.ఎస్.ఎం.)కు మొదటిస్థానం పి.హెచ్. దుర్గారాణి(ఎన్.ఎస్.ఎం)కు రెండవ స్థానం లభించాయి.

బాలురటీమ్ ఛాంపియన్ షిప్‌నెయింట్ జోన్స్ (గన్నవరం)కు; బాలికల టీమ్ ఛాంపియన్ షిప్ ఎన్.ఎస్.ఎం.(విజయవాడ)కు లభించాయి.

పరిశాల వివరాలు- టేబుల్‌టెన్నిస్: సీనియర్ బాలుర సింగిల్స్‌లో ప్రథమస్థానం కె. హరి(ఎన్. ఎస్. ఎం.). ద్వితీయ స్థానం ఎం. దేనియల్ నోమెల్ (వి.యస్. నెయింట్‌జోన్స్).

జూనియర్ బాలుర సింగిల్స్‌లో ప్రథమస్థానం ప్లావెన పరీక్ష (నెయింట్ జోన్స్) ద్వితీయస్థానం ఏ. మహేంద్రకుమార్ (ఎన్.ఎస్.ఎం).

సీనియర్ బాలికల సింగిల్స్‌లో ప్రథమస్థానం కె. ఉమాదేవి (ఎన్.ఎస్.ఎం), ద్వితీయస్థానం కె. శ్రీ లేఖ (ఎన్.ఎస్.ఎం).

జూనియర్ బాలికల సింగిల్స్‌లో మొదటిస్థానం కె. శ్రీలేఖ (ఎన్.ఎస్.ఎం), రెండవస్థానం కె. ఉమాదేవి (ఎన్.ఎస్.ఎం).

అథ్లెటిక్ పోటీలు :-

బాలుర 100 మీటర్లు : 1) టి. అనిల్ (నెయింట్‌జోన్స్). 2) ఎ. రంగరమేష్ (జెయింట్‌జోన్స్) 3) వి. అనిల్‌కుమార్ (అర్.ఎం.హెచ్.ఎస్).

200 మీటర్లు : 1) ఎం. రంగారమేష్ (నెయింట్‌జోన్స్), 2) టి. అనిల్‌కుమార్ (నెయింట్‌జోన్స్), 3) డి.వి. రమణరావు (ఎన్.ఎస్.ఎం).

400 మీటర్లు :

1. టి. అనిల్‌కుమార్ (నెయింట్ జోన్స్). 2.విజయభాస్కర రెడ్డి (నెయింట్‌జోన్స్), 3.కె.వి. సునీల్ సుందర్ (ఎన్.ఎస్. యం.వి. ఎస్).

800 మీటర్లు :

1. కె. వి. సునీల్‌సుందర్ (ఎన్. ఎస్. ఎం. వి.ఎస్). 2. వి. మునుస్వామి (అర్.ఎం.హెచ్.ఎస్), 3, జి.వి.సుబ్బారావు (నెయింట్‌జోన్స్).

1500 మీటర్లు :

2. వి. విజయభాస్కరరెడ్డి(నెయింట్ జోన్స్). ఎం.డి.టి. పషా (అర్.ఎం. హెచ్.యస్), 3. వి.ఎ. మునుస్వామి (అర్.ఎం.హెచ్.యస్).

లాంగ్‌జంప్ :

1. టి. అనిల్‌కుమార్ (నెయింట్ జోన్స్), 2.కె. వి. సునీల్‌సుందర్ (ఎన్.ఎస్.యం), 3. కె. శ్రీధర్(ఎన్. ఎస్.యం).

హైజంప్ :

1. కె.వి. సుందర్ (ఎన్.యస్.ఎం. వి.ఎస్), 2. జి. వి. సుబ్బారావు (నెయింట్‌జోన్స్). 3. వి. సురేంద్ర (ఎన్.యస్.ఎం.వి.ఎస్.).

ట్రిపుల్‌జంప్ :

1. అనిల్‌కుమార్(నెయింట్‌జోన్స్), 2. కె.వి. సునీల్‌సుందర్ (ఎన్.ఎస్. ఎం.వి.యస్), 3. కె. బాలాజీరావు (నెయింట్‌జోన్స్).

షాట్‌పుట్ :

1. డి. రాజగోపాల్‌రావు (నెయింట్ జోన్స్), 2.ఎం. రంగారమేష్(నెయింట్ జోన్స్).3. ఎం.వి. ప్రభాకరరావు(అర్. ఎం. హెచ్.ఎస్).

డిస్కస్ : 1. డి. రాజగోపాల్ (నెయింట్ జోన్స్) 2. అర్. మధుసూదన్ (జెయింట్‌జోన్స్) 3. ఎస్.కె. అబ్దుల్‌రషీద్ (అర్. ఎం. హెచ్. ఎస్.)

జావలిన్ : 1. డి. రాజగోపాల్ (నెయింట్‌జోన్స్) . 2. కె. శ్రీనివాస్ (వివేకానంద) 3. ఎం.శ్రీనివాస్ (ఎన్. ఎస్.ఎం.వి.ఎస్)

400 మీటర్ల రిలే : 1. నెయింట్ జోన్స్ పబ్లిక్ పాఠశాల 2. ఎన్.ఎస్.ఎం పబ్లిక్ పాఠశాల 3. రైల్వే మిక్స్‌డ్ ఉన్నత పాఠశాల

బాలికలు

100మీటర్లు : 1. సి. హెచ్. రమతులసి (ఎన్.ఎస్.ఎం). 2. డి. అరుణ (అర్.ఎం. హెచ్. ఎస్) 3. బి. రూప్ కుమార్ (ఎన్.ఎస్. ఎం)

200మీటర్లు : 1. సి.బిందు (అర్. ఎం.హెచ్.ఎస్) 2. బి. రూప్ కుమార్ (ఎన్. ఎస్. ఎం. వి. ఎస్) 3. సి.హెచ్ రమాతులసి (ఎన్.ఎస్.ఎం. వి. ఎస్)

400 మీటర్లు : 1. సి.హెచ్. రమతులసి (ఎన్. ఎస్. ఎం. వి. ఎస్.) 2. ఎ.సుధీర (అర్. ఎం. హెచ్. ఎస్) 3. ఎం. స్వాతి కుమారి (అర్. ఎం. హెచ్. ఎస్)

800 మీటర్లు : 1. సి.హెచ్.రమతులసి (ఎన్. ఎస్. ఎం. వి. ఎస్) 2. వై. శాంతి (ఎన్. ఎస్.సి.ఎస్) 3. బి. నాగమణి (అర్. ఎం. హెచ్ ఎస్.)

లాంగ్‌జంప్ : 1. సి. హెచ్. దుర్గారాణి (ఎన్. ఎస్. ఎం. వి. ఎస్) 2. ఎ. కల్పనాయి (అర్.ఎం.హెచ్.ఎస్) 3. బిందు (అర్.ఎం. హెచ్. ఎస్)

షాట్‌పుట్ : 1. వి. పద్మావతి(ఎన్. ఎస్. ఎం. వి. ఎస్) 2. సి. హెచ్. దుర్గారాణి (ఎన్. ఎస్. ఎం. డి. ఎస్) 3. వై. వి. సుధాషిణి (నెయింట్‌జోన్స్)

జావలిన్ : వై.వి.సుధాషిణి(నెయింట్ జోన్స్) సి. హెచ్. దుర్గారాణి (ఎన్. ఎస్. ఎం) 3. ఎం. భాను (నెయింట్ జోన్స్)

400 మీటర్ల రిలే : 1. ఎన్. ఎస్. ఎం. పబ్లిక్ పాఠశాల 2. రైల్వేమిక్స్‌డ్ ఉన్నతపాఠశాల (ఇ. ఎం) 3. రైల్వే మిక్స్‌డ్ ఉన్నతపాఠశాల (టి. ఎం)

స్కూలుబస్సుతో లారీఢీ; నలుగురు విద్యార్థుల మృతి

బొందాయి, సెప్టెంబరు 30 : ఒక రోడ్డు ప్రమాదములో నలుగురు పాఠశాల పిల్లలు దుర్మరణంపాలైన సమాచారం పోలీసులు తెలిపారు.

నగరశివార్లలో వున్న తుర్లాలోని ఒక పాఠశాల బస్సును బుధవారం ఉదయం లారీ ఢీ కొన్న దుర్ఘటనలో నలుగురు పాఠశాల పిల్లలు మృతిచెందగా, 14 మంది గాయపడ్డారని పోలీసులు పేర్కొన్నారు.

బడుగు దేశాలకు ఆర్థిక సహాయం: రీగన్ హామీ

వాషింగ్టన్ సెప్టెంబరు 30 : బడుగు దేశాలకు సహాయం చేయాలన్న విధానానికి అమెరికా కట్టుబడి వున్నదని అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ చెప్పాడు.

బడుగు దేశాలు తమ ప్రజల సంక్షేమానికి పాటుపడుచున్నవని, తమదేశం సహాయపడటానికి ఎప్పుడూ వెనకాడలేదని కూడా ఆయన అన్నాడు.

నిన్న ఇక్కడ జరిగిన ప్రపంచ దాంతు. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థల సంయుక్త సమావేశంలో రీగన్ మాట్లాడుతూ, స్వీయ మార్కెట్ల రక్షణను బడుగు దేశాల సరకులను నిరాకరించే బిల్లు ఏదీ వచ్చినా తాను తిరస్కరిస్తారని హామీ యిచ్చాడు.

అన్ని దేశాలవారికి అంతర్జాతీయ వాణిజ్యంలో సమబిత స్థానంవుండాలని, మానవాళి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు రూపొందించబడాలని ఆయన నొక్కి చెప్పాడు.

మానవాళిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించవలసిన బాధ్యత అందరిపైనా కలదని ఏదేశాన్నివెనుకకు నెట్టివేయరాదని ఆయన అన్నాడు.

ఈ సమావేశానికి151 దేశాలఆర్థిక మంత్రులు హాజరయ్యారు.

స్వాతంత్ర్యయోధుడు ఖుషీరాంశర్మ మృతి

మీరట్, సెప్టెంబరు 30 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, లోక్‌సభ మాజీ సభ్యుడు శ్రీ ఖుషీరాం శర్మ దీర్ఘకాల అస్వస్థత అనంతరం బుధవారం నాడిక్కడ మరణించారు.

ఆయన వయసు 80 సంవత్సరాలు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003.
Vijayawada Acting Editor : S. Venkateswara Rao,
Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667

ప్రజల నుండి పిక్పడ్ డిపాజిట్ల సేకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30 : పెరుగుతున్న అదనపు నిర్వహణ ఆవశ్యకతా దృష్ట్యా ఆర్థిక వనరులను సేకరించడానికి ప్రజలనుండి పిక్పడ్ డిపాజిట్లను సేకరించాలని కంపెనీ డైరక్టర్ల బోర్డు నిర్వహించిందని మోడరన్ మాటింగ్ లిమిటెడ్‌సంస్థ చైర్మన్ శ్రీ హెచ్.ఎస్. రాంకా ఒక ప్రకటనలో తెలిపారు.

15వ తేదీ లోపల కాల్‌మని చెల్లించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30 : కన్వర్‌టెడ్‌డిబెంచర్లకు చెల్లింపుదారులు చెల్లించ వలసిన కాల్‌మని చెల్లింపులేనట్లయితే బొంబాయిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, సిటీ బ్యాంకులలో 18 శాతం వడ్డీతో చెల్లించవలసి వుంటుందని ఇండియన్ రామోన్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒకప్రకటనలో తెలిపింది.